శాక్రైన్ బిళ్లలు

మేలురకము ఏరియేటెడ్ వాటర్సుకు "సూగ్రింబ్రాండ్ కాంపౌండెడ్ శాక్రైన్" బిళ్లలు వాడండి. అది బాగా కలిసిపోవును. వెగటు వుండదు. 2 బిళ్లలు 10 ఔన్సుల సీటికి సరిపోవును. ఒకబిళ్ల యేపాటియైనను ఒక కప్పుకు సరిపోవును.

5000 బిళ్లల టిన్ను రు 15/-లు.

వి. పి. పి ఉచితము.

D. DARASHAW & Co.,
24, Jambulwadi, Bombay. 2.

ఆంధ్రపత్రిక

దినంగా

వసంతకుసుమాకరం

మధుమేహము, రాచపుండు, జీర్ణ... సుఖవ్యాధులకు అమృతము.

విదేశములయందు మా ఔషధము వాడబడి ప్రఖ్యాతి గాంచినది. 1 తులము రు 25/-

పూర్ణ చంద్రోదయము

క్షయ, నరముల బలహీనత, ... బంగారము కలసియున్నది. 1 తు॥ రు 20/-

శ్రీ కృష్ణ ఆయుర్వేద ఫార్మసీ, ఏలూరు.

The Andhra Patrika, Madras. } Regd. No M 1118 Vol. 35 No. 41 THURSDAY 13th MAY 1948 వెల ఒక అణా { **Founder: K Nageswara Rao**

అమెరికా విధానంలో మార్పేమీ లేదని ట్రూమన్ స్పష్టీకరణ

స్మిత్-మాలటాప్‌ల ఉత్తరప్రత్యుత్తరములపై అమెరికా అధ్యక్షుని వ్యాఖ్య

వాషింగ్టన్, మే 11 "ఉభయదేశముల మధ్య సముచితమైన, సహేతుకమైన సంబంధముల నెలకొల్పుకొను నిమిత్తం సంప్రదింపులను అంగీకరించవలసినదిగా సోవియటు విదేశాంగమంత్రియైన మాలటాఫ్‌ను అమెరికా ఆహ్వానించినందువల్ల, అమెరికా విధానములో యేదో మార్పు సంభవించినదని అనుకోరాదు" అని అధ్యక్షుడు ట్రూమన్, మాలటాఫ్ స్మిత్‌ల ఉత్తరప్రత్యుత్తరాల పురస్కరించుకొని అనెను.

"తన విదేశాంగ విధానమును సుస్పష్టముగ వ్యక్తము చేయుచూ ఐరోపా పునర్నిర్మాణ కార్యక్రమమును ఆమోదించి ఉండుటచేతను, సైన్యమును పెంపొందించవలసినదిగా అధ్యక్షుడు కాంగ్రెసుకు యిటీవల సిఫార్సుచేసి ఉండుటచేతను, అమెరికా వైఖరినిగురించి సోవియటు రష్యాకు యెటువంటి అపోహలు అనుమానాలు యేర్పడకుండా ఉండుట ముఖ్యమని అమెరికా ప్రభుత్వము అభిప్రాయపడినది. అందువలనే, మాలటాఫ్‌ను సందర్శించి అమెరికా విధానములను వీలైనంత స్పష్టముగ యెరుకపర్చవలెనని అమెరికా ప్రభుత్వము మాస్కోలోని తన రాయబారిని ఆదేశించెను. అమెరికన్ రాయబారి ప్రకటన, అమెరికా విధానంలో యే మార్పును తెలుపదు యథార్థమునకు, యింతవరకు, బహిరంగముగ, రహస్యముగ, పెక్కుసార్లు వ్యక్తీకరింపబడిన వైఖరినే యీనాడు అమెరికన్ రాయబారి పునరుద్ఘాటించెను.

మాలటాఫ్ ఆక్షేపణలకు స్మిత్ సమాధానము

వాషింగ్టన్ మే 11 తన లేఖకు సమా

(2-వ పేజీ చూచుచు)

కాశ్మీర్లో భారత సైన్యాల విజయం

జమ్మూ, మే 11: ఝాంగార్ పరిసరాల్లో భారత సైన్యాలు ఆక్రమించుకుని వున్న స్థావరాలనుండి వారిని తరిమివేయాలని నిన్న తెల్లవారుజామున 4 వేల మంది దుండగీళ్ళు అత్యంతాధునిక ఆయుధాలతో దాడిచేశారు కాని మనసైనికులు వారి దాడిని భగ్నంచేసివిశేషనష్టాలను కలగచేసి తరిమివేశారు ఈసంఘర్షణలో దాదాపు 800 మంది దుండగీళ్ళు మరణించారనీ, 1000 మంది గాయపడ్డారనీ తెలుస్తున్నది. దుండగీళ్ళు పారిపోతూ అనేక బ్రెన్‌గన్‌లనూ, యితర ఆయుధాలనూ వదిలిపెట్టి పోయినారు

నిన్న తెల్లవారుజాము సమయంలో 6 శత్రుపటాలాలు, మరతుపాకులు, 3 అంగుళాల పెడల్పు గుండ్లను పేల్చే పొట్టిఫిరంగులు మొదలైన ఆధునిక ఆయుధాలతో దాడిని ప్రారంభించినవి 4 దిక్కులనుండీ శత్రువులు దాడిచేశారు కాని బాహాబాహీగా జరిగిన సంకులసమరంలో ఉదయం 10 గం లయేసరికి, మనసైనికులు వారిని తరిమివేశారు

ఖ్వాజాసాహెబ్ వార్షికోత్సవం

ముస్లింలకు నెహ్రూ సౌమనస్య సందేశం

న్యూఢిల్లీ, మే 11: అజ్మీర్‌లో ఖ్వాజాసాహెబ్ దర్గావద్ద నిన్న వార్షికోత్సవము ప్రారంభమైనది. వార్షిక సమ్మేళనమునకు వచ్చిన ముస్లిం యాత్రీకుల నుద్దేశించి భారత ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ ఈ క్రింది సౌమనస్యసందేశమంపెను: అజ్మీరులో ఈ సంవత్సరము ఖ్వాజాసాహెబ్ వార్షికోత్సవమును యథాప్రకారముగా జరుపుకొనుటకు మీకు అవకాశము లభించినందుకు నేనును భారత ప్రభుత్వమువారును సంతోషించుచున్నాము.

కార్యభారముల వలన నేను ఈ ఉత్సవమునకు స్వయముగా వచ్చుటకు వీలులేకపోయినది. ఉత్సవసందర్భమున సమాగమమైన యాత్రీకులందరకూ నా శుభాకాంక్షలు, అభినందనలు తెలుపగోరుచున్నాను. ఉత్సవములు జయప్రదముగా నిర్విఘ్నముగా ముగియగలవని ఆశించుచున్నాను. ఖ్వాజాసాహెబ్ దర్గాను సర్వవిధములా సంరక్షించి దాని సంప్రదాయములను ఆచారములను పోషించవలెనని భారత ప్రభుత్వము వాంఛించుచున్నది." నిన్నటినుంచి ఉత్సవమునకు వేలకొలదిగా యాత్రికులు వచ్చుచున్నారు. యాత్రికుల ప్రవాహము ఇంకనూ తరుగలేదు; ప్రధాన మంత్రి సందేశము దర్గావద్ద చదువబడెను.

సైనిక సమీకరణ

"ఎట్టి విభేదాలనూ పాటించము"

అధినివేశ ప్రభుత్వ ప్రకటన

న్యూఢిల్లీ, మే 11: సాయుధ సైన్యములలో తమ ప్రాతినిధ్యమును పెంచవలసినదని ఆయా కులమత వర్గములనుండి రక్షణశాఖకు తరుచుగా వినతిపత్రములు వచ్చుచున్నవి; కులముల వారీగాగాని, రాష్ట్రములవారీగాగాని సైనికులు సమీకరించబడుట లేదనియూ, తగిన అర్హతలు యోగ్యతలు కలవారిని, వారు ఏరాష్ట్రమునకు, ఏ మతవర్గములకు చెందిన వారైనప్పటికీ, అవకాశము ననుసరించి నిర్విచక్షణగా చేర్చుకొనగలమనియూ భారత ప్రభుత్వము విస్పష్టముచేయుచున్నది.

ఇండోచైనాలో నూత్నకేంద్రప్రభుత్వం

బావోదాయ్, ఎమిలీ బోలార్డుల మధ్య తిరిగి శాంతి సంభాషణలు

సైగాన్, మే 11: మాజీ చక్రవర్తి బావోదాయ్, ఫ్రెంచి హైకమీషనర్ ఎమిలీ బోలార్డులమధ్య తిరిగి ఇండోచైనా శాంతి సంప్రదింపులు పారిస్‌లో ప్రారంభమగునని ఫ్రెంచి ఉన్నత సివిల్ ఉద్యోగి కోస్యూ నేడు ప్రకటించెను. వియట్నామ్‌కు తాత్కాలిక కేంద్రప్రభుత్వము ప్పుడే ఏర్పడినదనీ మంత్రులపేర్లు నేడో రేపో తెలియజేయబడుననీ అతడు చెప్పినాడు. తాను ఈ నెలాఖరులోనూ, ఎమిలీ బోలార్డు జూన్ ప్రారంభంలోనూ పారిస్ వెళ్ళేదమనీ, కోస్యూ అన్నాడు.

"హైదరాబాదు స్వతంత్రంగా ఉండటానికే నిశ్చయించుకున్నది"

నిజాం జన్మదిన సభలో కాశిం రజ్వీ ప్రసంగం

హైదరాబాద్, మే 11: ద త్తబెదిరింపులకు హైదరాబాద్ లొంగిపోతుందని మన శత్రువులు ఆశించారు. కాని తాము పొరబడ్డామని ఇప్పుడు వారు తెలుసుకున్నారు. స్వతంత్రంగా వుండటానికే హైదరాబాద్ నిశ్చయించుకున్నది. నిద్రపోతూవున్నప్పటికీ సింహంసింహమే. ఇప్పుడు సింహము నిద్రనుండి మేలుకున్నది. ఎటువంటి అవాంతరం జరిగినప్పటికీ అది విజృంభిస్తుంది. ఒట్టి బెదిరింపులకు లొంగిపోయిన ఇతరసంస్థానాలవంటిది కాదు హైదరాబాదు. తమ మహారాజత్వాలను వదులుకుని రాజప్రముఖులు కావటానికి సమ్మతించిన సంస్థానాధీశ్వరులవంటి పాలకుడు కాదు నిజాం నవాబు." అని ఇత్తేహాదుల్ ముస్లిమీన్ అధ్యక్షుడు కాశిం రజ్వీ, ఈవేళ నిజాం జన్మదినోత్సవములను జరుపుటకు జమ్‌రూద్‌మహల్ (టాకీస్)లో జరిగిన బహిరంగసభలో ఉద్ఘాటనచేశాడు. నిజాంప్రభుత్వంలో మతవిషయిక మంత్రి మహమ్మద్ ఇక్రముల్లా అధ్యక్షతవహించాడు.

నిజాం ప్రధాని మీర్ లాయక్ ఆలీ అసాఫియా పతాకాన్ని ఎగరవేసి ఈ పతాకం ఈ దేశంలో సర్వకాలాలూ ఎగరవలెనని ప్రార్థనచేశాడు. అధ్యక్షతవహించిన ఇక్రముల్లా ఈక్రింది ప్రసంగం చేసినాడు.

"ఈ శుభసమయంలో హైదరాబాద్ ప్రజలందరూ కుల మత విచక్షతలేకుండా, నిజాం నవాబు చిరకాలం జీవించవలెననీ, హైదరాబాద్ స్వాతంత్ర్యం చిరస్థాయి కావలెననీ ప్రార్థించవలసివున్నది. ఆర్థిక దిగ్బంధనం, సరిహద్దులపై దాడులు మొదలయినవి జరిపి మన సంకల్పాన్ని భగ్నం చేయవలెనని ఇతరులు ప్రయత్నిస్తున్నారు. కాని స్వాతంత్ర్య రక్షణలో సర్వాన్నీ త్యాగంచేయటానికికూడా హైదరాబాద్ సిద్ధంగా ఉన్నది.

ఈవేళ ఉదయం నిజాం 65వ జన్మదినోత్సవమును జరిపేనిమిత్తం దాదాపు లక్షమంది రజాకార్లు మలకపేట మైదానంలో విన్యాసాలను జరిపారు. రజాకార్ నాయకుడు కాశింరజ్వీ అసాఫియా పతాకాన్ని ఎగరవేసినతరువాత, నిజాం గౌరవార్థం తుపాకులు పేల్చబడినవి. ఆ తరువాత రజాకార్లు దళాలుదళాలుగా 'మార్చి పాస్టు' జరిపారు. చాలామంది ప్రభుత్వోద్యోగులు, నిజాం మంత్రివర్గ సభ్యులు, విన్యాసాలను చూశారు.

రజాకార్లు పూర్తి మిలిటరీ దుస్తులతో ఆడంబరంగా వున్నారు. వారిలో 4 సం॥ల పిల్లలు మొదలు 60 సం॥ల వృద్ధులవరకూ ఉన్నారు. విన్యాసాలు జరుపుతున్నప్పుడు ప్రతి దళాధిపతీ విచ్చుకత్తిని పట్టుకుని దళానికిముందు నడిచాడు. ఇంతమంది పాల్గొనటంవల్ల అది ఆడంబరంగా కనిపించినప్పటికి తటస్థ పరిశీలకులుమాత్రం, ఇంకా ఎంతో ఎక్కువ శిక్షణకాంక్షేసే కాని వారు ఒక సైన్యాన్ని ఎదుర్కొనలేరని అభిప్రాయం వెలిబుచ్చారు.

విన్యాసాలను చూచుటకు వచ్చిన ప్రజల్లో ఎక్కువమంది ముస్లిములే. వారిలో చాలామంది కత్తులను పుచ్చుకుని వచ్చారు. (స్వ. వి.)

నైజాంజన్మదినోత్సవ సందర్భమున ఢిల్లీలోవిందు

న్యూఢిల్లీ, మే 11: ఇండియాలో హైదరాబాదు తరపున ఏజెంటు జనరలుగా పనిచేయుచున్న నవాబ్ జైన్‌యార్‌జంగు గారు నేటి సాయంత్రము నైజాం జన్మదినోత్సవ సందర్భమున ఒక విందుచేసిరి. రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్, సంస్థానశాఖా కార్యదర్శి వి. పి. మీనన్, విదేశాంగశాఖా కార్యదర్శి కె. పి. ఎస్. మీనన్, ప్రభృతులు హాజరైనారు.

నిజాం ఆహ్వానాన్ని మన్నించి మౌంట్‌బాటన్ హైద్రాబాదు రాగల అవకాశంలేదని అధికారవర్గాలభావం

హైదరాబాద్, మే 11:— నిజాము ఆహ్వానాన్ని మన్నించి లార్డు మౌంట్‌బాటన్ ప్రస్తుతం హైదరాబాద్‌కు రావటానికి ఎక్కువ అవకాశం కనిపించటం లేదని ఇక్కడ తెలుస్తున్నది. నిజాము ఆహ్వానం అందినతరువాత, మౌంట్‌బాటన్ నిజామునకు వ్రాసిన లేఖలో ఈ విషయాన్నే ప్రస్తావించలేదని ఒకవర్గాన్నిపట్టి తెలుస్తున్నది. తాను రాజకీయ, వ్యక్తిగత కారణాలవలన ఢిల్లీకి రమ్మని పంపిన ఆహ్వానాన్ని నిజాం తిరస్కరించినప్పుడు కేవలం వ్యక్తిగతంగా లాంఛనార్థమై పంపిన ఆహ్వానాన్ని మౌంట్‌బాటన్ త్రోసివేయగలడని తెలుస్తున్నది.

మునగాలవద్ద 151 కమ్యూనిస్టుల అరెస్టు

విజయవాడ, మే 12: మలబార్ స్పెషల్‌పోలీసు జలగము మునగాలవద్ద కమ్యూనిస్టుల శిబిరముపై దాడిచేసి 151 మంది కమ్యూనిస్టులను అరెస్టుచేసిరి. ఈవార్త సైగ్నల్స్ ద్వారా తెలియుటతోడనే జిల్లా మేజస్ట్రేటు, పోలీసు సూపరింటెండెంటుగార్లు మునగాల వెళ్ళిరి. కమ్యూనిస్టుల శిబిరము సరిహద్దున ఉన్న ఒక గ్రామములోగల ఒక గుట్టమీద ఉన్నది. ఇచ్చటనుండి వారు తమ కార్యకలాపములను సాగించుచుండి. అరెస్టయిన కమ్యూనిస్టులను మునగాల తీసుకువచ్చి సబ్‌జైలులో నుంచిరి. (స్వ. వి.)

ఇటలీ అధ్యక్షుడు

రోమ్, మే 11: ఇటాలియన్ రిపబ్లిక్ ప్రప్రథమ అధ్యక్షుడుగా బడ్జెట్ డైరెక్టర్ సీనార్ ల్యూగీ ఐనాడీ నేటి రాత్రి ఎన్నుకొనబడెను. ఆయన వయస్సు 75 ఏండ్లు. గొప్ప ఆర్థిక శాస్త్రవేత్త. ఆయనకు 518 ఓట్లు వచ్చినవి.

కాశ్మీర్ ప్లెబిసైట్‌లో అబ్దుల్లా పక్షానికే విజయం

నూటికి 60 వంతులు కాశ్మీరు ప్రజలు ఇండియాకే ఓటు చేస్తారు

శ్రీనగర్, మే 11: ఐక్యరాజ్యసమితి ఉపసంఘాల యాజమాన్యమున కాశ్మీర్‌లో జరుగనున్న ప్లెబిసైట్‌లో, షేక్ అబ్దుల్లా పక్షమే విజయంపొందగలదని, నూటికి 60 వంతులు కాశ్మీర్ ప్రజలు భారత యూనియన్‌లో చేరుటకే ఓటు చేయు సూచనలు కన్పించుచున్నవని టైమ్సు ఆఫ్ ఇండియా విలేఖరి వ్రాయుచున్నారు.

కాశ్మీర్ ప్రజలు షేక్ అబ్దుల్లా అండను ఉన్నారా? జమ్మూ కాశ్మీర్‌లో నిష్పాక్షికముగా ప్లెబిసైట్ జరిగిన ఫలితమెట్లుండును? ఈ ప్రశ్నలే యీనాడు భారత దేశములో ఎక్కడ చూచినా వినవచ్చుచున్నవి.

కాశ్మీర్ ప్రజాబాహుళ్యంలో అన్నిరకములైన ప్రజలను కలుసుకొని, సంభాషించితిని. నాయీ సంభాషణల ఫలితముగా, కాశ్మీర్ ప్రజాబాహుళ్యం అత్యధికభాగం అబ్దుల్లా పక్షముననే ఉన్నట్లు, ముఖ్యముకాశ్మీర్‌లోయ శ్రీనగర్‌లలో యావన్మంది ప్రజలు అబ్దుల్లా, ఆయన జాతీయ ముస్లిం మహాసభల అండనే ఉండిరని నేను రూఢిగా తెలుసుకోగలిగితిని. పట్టణములలో జాతీయ ముస్లింమహాసభ ప్రాబల్యం అకుంఠితము. పోతే జమ్మూ రాష్ట్రములోని ముస్లింలు - నూటికి 63 మంది పాకిస్థాన్‌కు అనుకూలముగా ఉన్నారు. మొత్తం కాశ్మీరును దృష్టిలోపెట్టుకొని చూచేయెడల నూటికి 60 వంతులు ఓట్లు భారతయూనియన్‌కే లభించగలవని, రూఢిగా చెప్పవచ్చు" అని యీవిలేఖరి తెలుపుచున్నారు.

ఒరిస్సా గవర్నరుగా వి. పి. మీనన్ నియామకం?

న్యూఢిల్లీ, మే 12: ప్రస్తుతము ఒరిస్సా గవర్నరుగా వ్యవహరిస్తున్న డా॥ కైలాసనాథకట్జూ పశ్చిమ బెంగాల్‌కు, గవర్నరు కాగానే, కట్జూస్థానే భారత ప్రభుత్వ సంస్థానశాఖ కార్యదర్శియైన వి. పి. మీనన్ ఒరిస్సా గవర్నరుగా నియోగింపబడునని తెలియుచున్నది.

పటేల్‌తో బరోడామహారాజా సంప్రదింపులు

ముస్సోరీ, మే 11: నిన్న ఇక్కడకు వచ్చిన బరోడా మహారాజాగారు తాము ఇటీవల తమ సంస్థానములో ప్రవేశపెట్టిన రాజ్యాంగ పరిణామములగురించి సర్దార్ పటేలుగారితో చర్చలు జరిపిరి. ప్రధానామాత్యుని నియామకము విషయములోను, మరికొన్ని ఇతర విషయములలోనూవచ్చిన అభిప్రాయభేదములు వివాదలు సంతృప్తికరముగా పరిష్కరింపబడినవని తెలియుచున్నది.

రాజమహేంద్రవరం పోలీసు స్టేషనుపై ప్రజలదాడి

జనసమూహమును చెదరకొట్టడానికి రిజర్వు పోలీసుల లాఠీచార్జి

('ఆంధ్ర పత్రిక') విలేఖరి

రాజమండ్రి, మే 11: రాజమండ్రి పెద్ద బజారులో నేటి రాత్రి 8 గంటలకు పోలీసులు చేసిన లాఠీచార్జివలన పట్టణమంతయు గగ్గోలెత్తిపోయినది.

పోలీసుస్టేషనులో దర్యాప్తుచేయగా ఈక్రింది వివరములను వారు తెల్పినారు:— "కుందూరి వీరభద్రస్వామి అను మునిసిపల్ కౌన్సిలులోని కమ్యూనిస్టు సభ్యుడు, మ్యూజియమ్‌హాలులో జరిగిన కౌన్సిలు సమావేశమునకు హాజరై తిరిగి వచ్చుచుండగా పోలీసు లాతనిని అరెస్టుచేసి పట్టణ పోలీసుస్టేషనుకు తీసుకొనిపోయిరి. అప్పుడచ్చట ఒకపెద్ద జనసమూహము గుమిగూడి పోలీసులపై రాళ్లు రువ్వనారంభించెను. ఆ సమయమున స్టేషనులో 8 మంది పోలీసులుమాత్రమే యుండిరి. రాళ్ళదెబ్బలకు వారిలో 7 గురు గాయపడిరి. అంతట వారు గత్యంతరము లేక తుపాకులు కాల్చవలసివచ్చినది. కాని ఎవ్వరికిని హాని జరుగలేదు. ఇంతలోకే రిజర్వు కానిస్టేబిలులు చాలమందివచ్చి ప్రజలను చెదరగొట్టు నుద్దేశ్యముతో నెమ్మదిగా లాఠీచార్జీ చేయ మొదలిడిరి."

కాని ఈ గలభాను చూచినవారందరును, లాఠీచార్జి చాల తీవ్రముగా జరిగినదనియును, త్రోవను పోవు ప్రజలనుకూడ కొట్టినారనియు, పోలీసులు ప్రజలను తరిమి తరిమికొట్టిరనియు, వక్కాణించుచున్నారు.

బుధవారం పరిస్థితి

మే 12: గతరాత్రి సంఘటనవల్ల ప్రజలలో కలిగిన భయాందోళనలు ఇంకను తగ్గలేదు. పెద్ద బజారులో ఎవ్వరూ దుకాణములు తెరువలేదు. సుమారు 2 వేల మంది కార్మికులు మెయిన్‌రోడ్డునుండా నినాదములు చేయుచు ఊరేగింపు జరిపిరి. అసంభావ్యమయిన సంఘటన ఏమియు ఇంతవరకు జరుగలేదు. సాయుధపోలీసులు పోలీసు స్టేషనులలో ముఖ్యమైన మార్గాలలో గస్తీ తిరుగుచున్నారు. (స్వ. వి.)

రెండువారాల్లో హైదరాబాద్ సమస్య పరిష్కారం కాగలదు

—గాడ్గిల్

హుబ్లీ, మే 11: భారత అధినివేశ ప్రభుత్వ వర్క్సు శాఖామంత్రి శ్రీ యన్. వి. గాడ్గిల్ గారు హైదరాబాదు సమస్య రెండు వారాల్లో పరిష్కారమై పోగలదని స్పష్టంగా ప్రకటించిరి.

దక్షిణ కొరియాలో ఎన్నికల సంరంభం సమాప్తి: కమ్యూనిస్టులవిచ్ఛిన్న ప్రయత్నములు విఫలమైనవి

సియోల్ (కొరియా) మే 11: దక్షిణ కొరియాలోని ప్రప్రథమ ప్రజాస్వామిక ఎన్నికలఫలితంగా దేశంలో కలిగిన అలజడి తగ్గిపోయినది. కమ్యూనిస్టు ప్రేరేపితమైన అల్లరు లెక్కడా జరుగనట్లే తెలియుచున్నది. పౌరులు స్వేచ్ఛగా తిరుగుచు ఎన్నికల ప్రాథమిక ఫలితములను వీధులలోని బోర్డులపై చూచుచు పోవుచున్నారు.

సియోల్‌లో హాన్ కూక్ ప్రజాస్వామికపార్టీ గెల్చినది. కొరియా స్వాతంత్ర్య సంఘనాయకుడు డా॥ సింగ్మన్‌రీ పోటీలేకుండా గెలిచెను. కాని అతని పక్షమువారెవరూ సియోల్‌లో గెలువలేదు. కాని ఇతరచోట్ల వారే జయించిరి. పూర్తిఫలితము లింకను కొన్ని రోజులవరకూ తెలియరాకట.

కొరియా ఎన్నిక ఫలితములను నివేదికగా వ్రాయుటకు జపానులో ప్రవేశింపదలచిన ఐక్యరాజ్య ప్రతినిధి సంఘమును మిత్రరాజ్య సర్వసేనాని జనరల్ మెక్ఆర్థర్ అనుగ్రహించినందున ఆ ప్రతినిధులు సమితి కార్యదర్శి ట్రిగ్వీలీకి నేడు ఫిర్యాదు చేసిరి. ట్రిగ్వీలీ అధికారపూర్వకముగా అసమ్మతి తెలియజేయవచ్చునని తెలియుచున్నది.

టైమ్సు హితవు

లండన్, మే 11: అమెరికా కొరియాను విడిచిపెట్టరాదని లండన్ టైమ్సు నేడు వ్రాసినది. ఉత్తర కొరియాలోని కమ్యూనిస్టులు ప్రజాబాహుళ్యమును పీడించుచున్నారనీ, దక్షిణకొరియా ఎన్నికలను భగ్నంచేయ యత్నించి విఫలమైన రష్యా ఇప్పుడు కొరియానుండి విదేశ సైన్యములన్నింటిని ఉపసంహరింపవలెనని ఒక క్రొత్త పన్నాగము పన్నినదనీ, ఈ పన్నాగమునకు లోబడి అమెరికనులు కొరియాను విడిచినచో, రష్యా ప్రాబల్యముక్రింద కొరియా నలిగిపోగలదనీ కూడా ఆ పత్రిక వ్రాసినది.



సామానుల అంగీకరింపబడును

ఇండియన్ ఓవర్సీస్ ఎయిర్‌లైన్స్ లిమిటెడ్

సామానుల ఛార్జీలతో ... అంగీకరింపబడును.

పురుషోత్తం బిల్డింగ్సు

మౌంట్ రోడ్, మదరాసు. ఫోన్ నెం. 84400.

బెంగుళూరు ఆఫీసు: ... హోటల్, ఫోన్: 2817.

సికింద్రాబాద్ (ఏజంట్) ఆఫీసు: మాంట్‌గమరీ హోటల్, ఫోన్: 7323

STAR LINE

ఆంధ్రాబ్యాంకు లిమిటెడ్

స్థాపితము: 1923.

హెడ్డాఫీసు: మచిలీపట్టణము — మదరాసు బ్రాంచి 378, ఎస్ప్లనేడ్.

చెల్లింపబడిన మూలధనము అండ్ రిజర్వులు	రు. 33,65,230
అసులులోనున్న మొత్తం వ్యాపారపు నిధులు	రు. 5 కోట్లు పైగా

ప్రకటన

మదరాసు నగరములో త్యాగరాయనగర్, మైలాపూర్ నందు బ్యాంకు యొక్క బ్రాంచీలు త్వరలో తెరువబడును.

కె. వారణాశి, ఎం. ఎ., బి. కాం., ఎల్ ఎల్. బి., సి. ఎ. ఐ. ఐ. బి., జనరల్ మేనేజరు.

ప్రాస్పెక్టస్

ఈ మూలధనం జారీచేయుటకు కేంద్రప్రభుత్వమువారి అంగీకారం పొందబడినది. సదరు అక్టు ప్రకారముకంపెనీ హెడ్డాఫీసులో ప్రజలు చూచుకొనుటకుగాను ప్రాస్పెక్టస్ కాపీయొకటి వుంచబడినది. ఈ మూలధనం, కాట్ని (సి. పి.) వద్ద, అల్యూమినా, అల్యూమినియంలోహం, కాంపౌండ్లు తయారుచేయుటకు సంబంధించిన పనులకుతప్ప ఇతరత్రా ఉపయోగించరాదను షరతులకు లోబడి, దిగుమతిచేయబడు మెషినరీకి ధనంచెల్లింపవలసిన సమయంవచ్చువరకుగాని దరిమిలా తేదీవరకుగాని మూలధనమునుండి ఖర్చుపెట్టుటకు అవసరంలేని మొత్తమును నిర్ణయింపబడినవిధముగా పెట్టుబడిపెట్టియుంచవలెనను షరతులను లోబడి ప్రభుత్వం వారి అంగీకారము పొందబడినది. ఈ అంగీకారమొసగుటలో, ఏస్కీముయొక్క ఆర్థికసౌష్టవగురించిగాని, దానివిషయమై చేసిన స్టేటుమెంటులయొక్కయు, వెల్లడించిన అభిప్రాయములయొక్కయు యదార్థతనుగురించిగాని, ఇండియాగవర్నమెంటువారు ఎట్టిబాధ్యతయు వహించుటలేదని స్పష్టముగా తెలిసికొనవలసియున్నది.

ఈ ప్రాస్పెక్టస్, 1913 సం॥పు అక్టు VII సెక్షన్ 92 (2) క్రింద నాగపూరులోని కంపెనీల రిజిస్ట్రారు గారివద్ద దాఖలు చేయడమైనది.

చందాల జాబితా 1948 మే 15 వ తేదీ తెరవబడి, 1948 జూన్ 7 వ తేదీ గాని, డైరెక్టర్లు నిర్ణయించినప్రకారము అంతకుముందుగాని ముగింపబడును.

నేషనల్ అల్యూమినియం కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్.

(1913 ఇండియన్ కంపెనీస్ అక్టు క్రింద, 1948 ఫిబ్రవరి నాల్గవ తేదీన, పబ్లిక్ కంపెనీగా స్థాపింపబడినది)

అనుమతిపొందిన మూలధనము - - రు. 5,00,00,000

జారీచేసిన మూలధనము - రు. 3,75,00,000

విభజింపబడినది : ఒక్కొకటి రు 100/-ల చొప్పున 5½% రిడీమబుల్ క్యుములేటివ్ ప్రిఫరెన్సు షేర్లు 1,25,000

ఒక్కొకటి రు 100/-ల చొప్పున ఆర్డినరీ షేర్లు 2,50,000

చెల్లింపవలసినపద్ధతి : దరఖాస్తుతో షేరు 1 కి రు 25/-లు. అలాటుమెంటుమీద షేరు 1 కి రు 25/-లు.

మిగతా సొమ్ము రెండుకాల్సులో తడవకు షేరు 1 కి రు 25/-ల వంతున ఒక్కొకకాలుకు రెండు నెలలకు తక్కువకాని వ్యవధితో చెల్లింపవలెను.

మధ్యపరగణాలు బేరార్ గవర్నమెంటువారు రు. 1,50,00,000 లు విలువగల షేరు 1 కి రు 100/-ల చొప్పున 1,50,000 ఆర్డినరీషేర్లు రొక్కమునకు చందావేసియున్నారు. ఇవి పూర్తిగా అలాటుచేయబడును. మధ్యపరగణాలు, బేరార్ గవర్నమెంటువారు ఈ కంపెనీకి మంజూరుచేసిన సదుపాయములకు ప్రతిఫలముగా ఇందులో నుదహరించిన అగ్రిమెంటులో ఏర్పాటుచేసిన ప్రకారము, వారికి రు 5,00,000 (అయిదులక్షలు) విలువగల ఆర్డినరీ షేర్లు, పూర్తిగా చెల్లింపబడినవిగా జారీచేయబడును.

మెమొరాండములో సంతకము చేసినవారు, డైరెక్టర్లు, మేనేజింగు ఏజంట్లు, వారి స్నేహితులు రు 25,00,000 లు విలువగల 25,000 ఆర్డినరీ షేర్లకు, రొక్కమునకు చందావేసియున్నారు. ఇవి పూర్తిగా అలాటుచేయబడును.

మిగతా షేరు 1 కి రు 100/-ల చొప్పున 1,25,000 5½% రిడీమబుల్ క్యుములేటివ్ ప్రిఫరెన్సుషేర్లున్ను, షేరు 1 కి రు 100/-ల చొప్పున 70,000 ఆర్డినరీ షేర్లున్ను ఇపుడు ప్రజల చందాలకై ఇవ్వబడుచున్నవి. ప్రజలకు ఇవ్వబడుచున్న షేర్లలో మధ్యపరగణాలు, బేరారు నివాసస్థలమునుండి వచ్చు దరఖాస్తులకు 40% వరకు ప్రాధాన్యత మొసంగబడును.

కంపెనీలో రిడీమబుల్ ప్రిఫరెన్సు షేర్లు కలిగియున్నవారికి, అప్పటివరకు చెల్లింపబడుచున్న మూలధనముమీద సాలుకు నూటికి అయిదున్నర స్థిరమైన క్యుములేటివ్ ప్రిఫరెన్షియల్ డివిడెండు (టాక్సు విధింపబడును.) పొందు హక్కున్ను, కంపెనీ ఎత్తివేయు సందర్భములో ఆర్డినరీ షేరుహోల్డర్లకంటె ప్రధానముగా కంపెనీ ఎత్తివేయ ప్రారంభించిన కాలమువరకు, ఆర్జించినట్టిగాని, డిక్లేరు చేసినట్టిగాని, చేయనట్టిగాని, బాకీయున్న డివిడెండు యావత్తున్ను, వారి పేరనున్న ప్రిఫరెన్సు షేర్లమీద చెల్లించిన లేదా చెల్లించినట్లు జమకట్టబడిన మూలధనమును తిరిగి పొందు హక్కున్ను ఏర్పడియుండును. అంతకుమించి కంపెనీ లాభములలో గాని, ఆస్తులలోగాని పాల్గొను హక్కు వారికి లేదు. ప్రిఫరెన్సుషేర్లు 1963 జనవరి 1 వ తేదీ తరువాత ఎప్పుడైనను కంపెనీ యిష్టప్రకారము, ముందుగా ఆరునెలలు నోటీసుయిచ్చి, సరికి సరి వాటికి సొమ్ము వాపసుచేసి, అవి రిడీంచేయబడవచ్చును. వ్యాపారము ప్రారంభించుటకు సర్టిఫికెటు చేసిన తేదీ తరువాత, అప్పటివరకు చెల్లింపబడిన మూలధనముమీద సదరు ప్రిఫరెన్సుషేర్లు డివిడెండు కలిగియుండును.

పై షరతులకు లోబడియున్ను, ఆర్డినరీ షేర్లకంటె ముందు ప్రాధాన్యముగ యిన్స్యూషరతుల ప్రకారము సొమ్ము పొందుటకు హక్కుకలిగియున్న ఏ యితర షేరుహోల్డర్ల హక్కులకు లోబడియున్ను, కంపెనీ ఎత్తివేయవలసివచ్చినప్పుడు ఆర్డినరీ షేరుహోల్డర్లు వారి ఆర్డినరీ షేర్లమీద చెల్లింపబడిన లేదా చెల్లించినట్లు జమకట్టబడిన మూలధనమున్ను, దరిమిలా అదనపు ఆస్తులున్ను, కంపెనీ ఎత్తివేయ ప్రారంభించు నాటివరకు పొందుటకు హక్కు కలిగియుండును.

డైరెక్టర్లు

1. సర్ ఎం. బి. దాదాభాయ్, K C S I, K.C.I.E., Kt., LL.D., చేర్మన్ చేర్మన్, & మేనేజింగ్ డైరెక్టరు మాడల్‌మిల్సులిమిటెడ్., బేరార్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ లిమిటెడ్., నాగపూర్ ఎలెక్ట్రిక్‌లైట్ & పవర్ కంపెనీ లిమిటెడ్., మేనేజింగ్ ప్రొప్రైటరు బల్లార్పూర్ కొలియరీస్., ప్రొప్రైటరు న్యూ చిరిమిరి పోనారి హిల్ కొలియరి, వగైరా, హేస్టింగ్సురోడ్డు, నాగపూరు.
2. సర్ జ్ఞాన చంద్ర ఘోష్, D Sc, F. N. I., డైరెక్టర్ జనరల్, ఇండస్ట్రీస్ & సప్లయి, ఇండియా గవర్నమెంటు, న్యూఢిల్లీ.
3. రాజాబహాదూర్ వీరేంద్ర బహాదూర్ సింగు, ఖైరాగఢ్ సంస్థానాధిపతి. డైరెక్టర్ : నేషనల్ న్యూస్ ప్రింట్ & పేపర్‌మిల్సు లిమిటెడ్., జబల్‌పూర్ మైన్సు లిమిటెడ్, వగైరా. వీరేంద్రభవన్, ఖైరాగఢ్, సి. పి.
4. శ్రీ వి. శేషశాయి, మేనేజింగ్ డైరెక్టర్ మెట్టూరు కెమికల్సు అండ్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ లిమిటెడ్, శేషశాయి బ్రదర్సు లిమిటెడ్., ఫర్టిలైజర్సు అండ్ కెమికల్సు, ట్రావెన్కూర్ లిమిటెడ్., తిరుచినాపల్లి.
5. శ్రీ ఎస్. బి. దత్, M. A., Ph. D (Econ) (Lond.) బారిస్టరు, మేనేజింగ్ డైరెక్టర్ : కొమిల్లా యూనియన్ బ్యాంకు లిమిటెడ్., డైరెక్టర్ : హిందూస్థాన్ జనరల్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్., ఈస్టుఇండియా ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్, వగైరా, 12, ఎల్గిన్‌రోడ్, కలకత్తా.
6. ప్రొఫెసర్ ఎస్. కే. రాయ్, M.E.E (హార్వర్డు) M.A.I.E.E., M I E. (ఇండియా) డైరెక్టరు : బెంగాల్ ఎలెక్ట్రిక్ లాంపువర్క్సు లిమిటెడ్, బెంగాల్ బెల్టింగ్ వర్క్సు లిమిటెడ్ వగైరా, జాదవ్‌పూర్ కాలేజి, పోస్టాఫీసు, 24 పరగణాలు.
7. శ్రీ కే. ఏ. నారాయణరావు, D Sc, (Lond) F.R.I.C. డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్, సి. పి. & బేరార్‌గవర్నమెంటు సెక్రటరి, సివిల్‌స్టేషన్, నాగపూర్.
8. Lt Co. ఇ. జి. మాక్, M. A. I. E E, M. I. M. E., A. I. E. E. చీఫ్ ఎలెక్ట్రికల్ ఇంజనీరు, జనరల్ మేనేజరు, ఎలెక్ట్రిసిటీ డిపార్టుమెంటు, సి. పి. అండ్ బేరార్ గవర్నమెంటు, 14 తెలెంఖేరిరోడ్డు, నాగపూర్, సి. పి.
9. సేఠ్ మథురదాస్ మోహతా మేనేజింగ్ డైరెక్టరు, ఆర్. ఎస్. రేఖ్‌చంద్ మోహతా స్పిన్నింగ్ అండ్ వీవింగ్ మిల్సు, హింగన్‌ఘాట్, సి. పి.
10. శ్రీ రాంరావు మాధవరావు దేశ్‌ముఖ్, ప్రధానమంత్రి, రేవా సంస్థానము, రేవా, సి. ఐ.
11. శ్రీ వాల్టర్ దత్, బారిష్టర్-ఎట్-లా, 6, మేయోరోడ్డు, అలహాబాద్.

మేనేజింగ్ ఏజంట్లు

హింద్-అల్కో లిమిటెడ్.
84-ఎ, నర్మదారోడ్డు, జబల్‌పూర్.

బ్యాంకర్లు

ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హెడ్డాఫీసు, బొంబాయి.
సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లి. మహాత్మాగాంధిరోడ్డు, బొంబాయి.
కొమిల్లా యూనియన్ బ్యాంక్ లి. 4 సెనాలి సుభాస్‌రోడ్డు, కలకత్తా.

సొలిసిటర్లు

మెసర్సు ముల్లా అండ్ ముల్లా, సొలిసిటర్సు, అండ్ నోటరి పబ్లిక్, 51, మహాత్మాగాంధిరోడ్డు, బొంబాయి.

బ్రోకర్లు

కే. యు. అద్వానీ, అగాఖాన్ బిల్డింగు, దలాల్‌స్ట్రీట్, బొంబాయి.
స్వామినాథన్ అండ్ కో, మద్రాసు.
కిసన్ చంద్ జుంజున్‌వాలా, 7, లాయన్సురేంజి, కలకత్తా.

ఆడిటర్లు

ఎస్. బి. బిల్లిమోరియా & కో., 113, ఎస్ప్లనేడ్‌రోడ్డు, బొంబాయి.
బాట్లిభాయ్ అండ్ పురోహిత్, 204, హార్న్‌బీరోడ్డు, బొంబాయి.

రిజిస్టర్డు ఆఫీసు

84-ఎ, నర్మదారోడ్డు, జబల్‌పూర్.

ప్రాస్పెక్టస్

ఉద్దేశ్యములు

ఈ కంపెనీ మెమొరాండములో తెల్పిన ఉద్దేశములతోను, ముఖ్యముగా అల్యూమినా, అల్యూమినియం లోహము, అల్యూమినియం కాంపౌండ్సు మధ్యరాష్ట్రమునందలి కాట్ని వద్ద తయారుచేయుటకును ఏర్పరుపబడినది.

అల్యూమినియంవలని ఉపయోగం

అల్యూమినియం ఆధునిక యుగమున 'అద్భుత' లోహము అని పేరు పొందినది. ఇది నిజము. అది ఆశ్చర్యము గొలుపునంత తేలికైనది, సాగదీయుటకు, సాగగొట్టుటకును అనువుగ మెత్తనైనది, చులుకు పట్టనిది, దృఢమైనది. విద్యుచ్ఛక్తిని, వేడిని అతి సులభముగ ప్రవహింపజేయునది, ఇతర లోహములతో చేరి బలిష్ఠమైన మిశ్రమలోహముల నివ్వగలిగినది. కనుకనే యుద్ధపుదినములందును శాంతిదినములందునుగూడ ఇది వివిధ పారిశ్రామికకార్యములకు, నాగరికుల నిత్యజీవితమునకు మిక్కిలి అవసరమగుచున్నది.

యుద్ధానంతరపు లోహముల పరిశ్రమలమీద ఇండస్ట్రియల్ పానెల్‌వారి నివేదికను భారత ప్రభుత్వపు ప్లానింగు అండ్ డెవలప్‌మెంట్ శాఖవారు ప్రచురించినది :—

"భారతదేశమున అల్యూమినియం ఉత్పత్తి ఉపయోగము ఎక్కువచేయుట అతి ముఖ్యమని మేము ఎంతయు విశేషముగ ఉద్ఘాటించవలసియున్నది. దీని ఉత్పత్తికి ముడిపదార్థములు పుష్కలముగా ఉన్నవి. ఇక భారతదేశములో రాగి, తుత్తునాగము, సీసము, తగరము మొదలగు ఇతర పారిశ్రామిక లోహముల ముడిపదార్థములు (Ores) తక్కువగా వున్నవి. కనుక భారతదేశపు పారిశ్రామిక భవిష్యము అల్యూమినియం పరిశ్రమను పెంపొందించుటపైన ఆధారపడియున్నదనుట స్పష్టము. ఉక్కు పట్టునట్టియు, పట్టనట్టియు ఇతరలోహములలో అభివృద్ధిసంబంధించునట్టి ఐదుగురు అల్యూమినియమును, అల్యూమినియం మిశ్రమములను సంబంధముగను విశేష ప్రయోజనకరముగను ఉపయోగింపవచ్చును." (25 వ పుట)

మొదటి 5 సంవత్సరములకును సగటున సాలుకు కనీసప్రమాణమున 15,000 ల టన్నుల ఉత్పత్తి జరుగవలెనని మేము నిర్ణయించియున్నాము. కొత్త పారిశ్రామిక కారాగారమును స్థాపించుటవలన ఈ ఉత్పత్తి సులభముగ సాధించవచ్చునని మేము తలంచుచున్నాము." (26-వ పుట చూడుము)

భారత ప్రభుత్వము చే ప్రచురింపబడిన హెవీ కెమికల్సు అండ్ ఎలెక్ట్రో-కెమికల్ ఇండస్ట్రీస్ పానెల్‌వారి నివేదికలో తెల్పినది.

"(29-వ పేరా) పారిశ్రామిక భారతదేశమున కలుగగల గిరాకి (డిమాండు)ను ముందుగా నిర్ణయించుట కష్టము. ఇంజనీరింగు పరిశ్రమలు అభివృద్ధిచేయుటలో 20,000 ల టన్నుల అంచనా ఉన్నది. ఎలెక్ట్రికల్, కెమికల్, రైల్వే, ఇతర ఇంజనీరింగుల వారి ఎప్పటి ప్లానుచేయుటవల్ల యున్న అభివృద్ధును గమనించినచో ఇంత హెచ్చు అంచనా ప్రాయికమే యగును. హస్తసామగ్రి విషయమున, భారత దేశమున నగరములనుమనిషికి ఒక ప్లేటు, ఒక టంబ్లరు అన్న పద్ధతిని ప్లానుచేసినను అల్యూమినియం అతి విస్తారముగ కావలసివచ్చును. భారతదేశమున స. 6. ఉత్పత్తికి అత్యధికం అవసరం. గృహ పారిశ్రామిక సామగ్రి విషయమున అల్యూమినియము విశేషము. ఉపయోగింపవలెను. ఈ అధి ప్రాయము. లగింతట పరిమితమైన లోహము నుపయోగించినచో, పాత్రలు హెచ్చుగా నుపయోగించుటవల్ల సగటున అధికముగా ఉండవలసి కూడా తెలియున్నది. రవాణా సాధనములు ఈ లోహముసు అధిక మొత్తముగ ఉపయోగించగలవు. వీటన్నిటిని గమనించి ఉత్పత్తి తక్షణము సాలుకు 15,000 టన్నులకు పెంచవలెననియు, ముందు ముందు సాలుకు 20,000 ల టన్నులుండునట్లు ఏర్పరచుకొనవలెననియు మేము సిఫారసు చేయుచున్నాము. కాబట్టి భారత ప్రభుత్వమును తక్షణము 5,000 ల టన్నుల శక్తి కలిగి, ఉత్తరోత్తర 8000 ల నుండి 10,000 టన్నులవరకు ఉత్పత్తిచేయుటకు అవకాశము కలిగిన మరొక అల్యూమినియం ఉత్పత్తియం త్రమును విద్యుచ్ఛక్తిని సప్లయిచేయ గోటుకు దగ్గరగ నెలకొల్పుటకు కోరుచున్నాము."

భారతదేశమున కొత్త ఫ్యాక్టరీలు స్థాపించి ప్రస్తుతము జరుగుచున్న అల్యూమినియం ఉత్పత్తిని చాల హెచ్చించుట అత్యవసరమని ఈ నిపుణ సంఘముల సిఫారసులను బట్టి నిస్సంశయముగ తెలియగలదు.

ముడిపదార్థములు

జబల్‌పూర్ జిల్లాలో అనుకూలమైన బాక్సైట్ నిలువలు విస్తారముగ ఉన్నవి. వీటిని గురించి పూర్వము భారతదేశపు జియొలాజికల్ సర్వేడైరెక్టరుగా నుండిన సర్ సైరిల్ ఫాక్సు, D. Sc. F. G. S. M. I. Min. E. తమ నివేదికలో ఇట్లు తెల్పియున్నారు :

"ఈ సరుకు, ప్రావిన్సులందలి ప్రశస్తమైన రకపు ప్రదేశములవలెనే కంపెనీకి ఎక్కువ సులభముగ కాస్టిక్ సోడాలో కరిగిపోగలదు. కనుక బేయర్ విధానము ననుసరించి అల్యూమినా తయారుచేయుటకు అనుకూలమైనది. అల్యూమినియము తయారగుటకు అనుకూలమైన అల్యూమినా ఒకటన్ను దిగుటకు ఇంచుమించు రెండుటన్నుల బాక్సైట్ కావలసియుండును. ఒక టన్ను అల్యూమినియంవచ్చుటకు రెండు టన్నుల అల్యూమినా కావలసియుండును. కాబట్టి 4 టన్నులముడిబాక్సైటు 1 టన్ను అల్యూమినియం ఇచ్చును. కనుక 10,000 ల టన్నుల అల్యూమినియం లోహము తయారగుటకు 20,000 ల టన్నుల అల్యూమినా తయారు కావలెను. 40,000 ల టన్నుల బాక్సైటు సప్లయి కావలెను. ఈ రేటును 50 లక్షల టన్నుల బాక్సైటు నిలువలు 125 సంవత్సరములకువచ్చును. కాట్నికి దక్షిణమునను, సైజుతీరకు ఉన్న ప్రదేశమున ఈ డిపాజిట్లన్నియు మస్తు కంట్రోలుక్రింద ఉన్నదో పైనతెల్పిన (అనగా సాలీనా 40,000 ల టన్నుల చొప్పున) ఉత్పత్తిని 125 సంవత్సరములవరకును, బహుశః ఇంకను ఎక్కువకాలమువరకును ఇవ్వగలవని నేను నిస్సంశయముగ తెలుపగలను" (ఈ నివేదిక మూలము పూర్తిగాకి కంపెనీ ఆఫీసులవద్ద చూడవచ్చును.)

రాతినేలగ్గు విస్తారముగ లభింపగలదు అల్యూమినా యొక్కయు, రసాయనిక ఉపద్రవ్యములయొక్కయు యంత్రములకుసాలుకు 20,000ల టన్నుల రాతినేలగ్గు కావలసియుండును. ప్రస్తుతము డెక్కన్ పవర్‌ప్లాంటు నుండి విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేయవలసినదిగ తలపెట్టబడియున్నది. దాని రాన్ని సంవత్సరములువమ్మట హైడ్రో ఎలెక్ట్రిక్ ప్రాజెక్టుల నుండి చాల చౌకయైన కంపెనీకి విద్యుచ్ఛక్తి సప్లయి చేయుట సాధ్యమని ప్రభుత్వము ఊహించుచున్నది. అది ఉపయోగపడునంతవరకు కంపెనీయొక్క థర్మల్ పవర్ ప్లాంటును సాయం నకు ఫ్యూయల్ ఉపయోగించుకొనుటకు ప్రభుత్వము అంగీకరించియున్నది.

క్రైయొలైటును, ఫ్లోరియం కోకును పిచ్చియు లభింపగలవు. కమరు కావలసిన కార్బన్ ఎలెక్ట్రోడులు కంపెనీవారే తయారుచేసెదరు. కాస్టిక్‌సోడా యంత్రము ఒకటి ప్లానుచేయబడినది. బేరము ఒరిగినది.

మెషినరి

అల్యూమినియం లోహము తయారుచేయుటకు ప్రత్యేకముగ డిజైనుచేయబడిన సంపూర్ణమైన ఒక పవర్‌ప్లాంటును కంపెనీవారు స్విట్జర్లాండునుండి సంపాదించియున్నారు. దీని వెలలో 2/3 వంతు మాన్యుఫాక్చరర్లకు ప్రభుత్వమువారు చెల్లించియున్నారు. ఈ మెషినరి 1948 సంవత్సరాంతమునకు భారతదేశం చేరునని అంచనా. అల్యూమినా ప్లాంటు, రిఫ్రాక్టరీలు, రోలింగు మిల్సులను మెషినరీకి ఏర్పాటుచేయుచున్నారు. కొద్ది వ్యవధిలో డెలివరికివ్వబడునటుల ఆర్డరులివ్వబడినవి.

నిపుణుల సహాయము

స్విట్జర్లాండులో లాసానంపలి అల్యూమినియం ఇండస్ట్రీ ఏ. జీ. అల్యూమినియంవారు తమ నిపుణుల సహాయము పూర్తిగా ఇచ్చునట్లు ఈ కంపెనీ మేనేజింగ్ ఏజంట్లు అగ్రిమెంటు పొందియున్నారు. వీరు యూరపులో అల్యూమినా, అల్యూమినియం లను తయారుచేయువారిలో అగ్రగణ్యులు. ఈ స్విస్‌కంపెనీ తమ నిపుణులను ఈ కంపెనీ ప్లాంటుపని చేయించుటకు భారతదేశమునకు పంపెదరు. ఈ కంపెనీ పనివారికి యూరపులో శిక్షణముకూడ ఇచ్చెదరు.

బేయర్ విధానపు అల్యూమినా ప్లాంటును డిజైనుచేయుటకును నెలకొల్పుటకును మేనేజింగ్ ఏజెంటు అమెరికాలో న్యూయార్కునందలి హార్ ఇంజనీర్సు ఇన్కార్పొరేటెడ్‌వారితో అగ్రిమెంటు చేసుకొనియున్నారు.

ఇవిగాక, మేనేజింగ్ ఏజంట్లు రసాయనిక సలహాదారగు శ్రీ యల్. గుప్త, యం. యస్‌సి., యఫ్. ఐ. సి. యస్. గారినుండి, వారి సహకారము పూర్తిగా లభించునట్లును, కంపెనీ స్థాపింపనున్న రసాయనిక యంత్రములనునడిపించుటకును అగ్రిమెంటుపొందిరి.

రాష్ట్రప్రభుత్వపు సహాయము

సి. పి. అండ్ బేరార్ ప్రభుత్వమువారు మేనేజింగ్ ఏజన్సీలో 51% షేరు కలిగియున్నారు. అదిగాక ఈ విధముగ అంగీకరించిరి.

(i) కంపెనీయొక్క సాధారణ వాటాల మూలధనములో కోటి, ఏబదిలక్షల రూపాయలు పెట్టుబడిచేయుట.

(ii) కంపెనీ డైరెక్టర్లుగ వ్యవహరించుటకు ముగ్గురిని నామినేటుచేయుట.

(iii) కంపెనీకి తలపెట్టబడియున్న స్థలమును అప్పగించుట.

(iv) అవసరమగు రోడ్లు నిర్మించుట.

(v) కంపెనీచే ఉపయోగింపబడు నీటికి ఎట్టి పన్నుగాని, శిస్తుగాని విధింపకుండుట.

(vi) తలపెట్టబడిన స్థలమువద్ద రైల్వే సైడింగు ఏర్పరచుట.

భారతప్రభుత్వపు తోడ్పాటు

భారతప్రభుత్వము ఈ స్కీమును శ్రద్ధగ పరిశీలించి ఈ యత్నము విజయవంతముచేయుటకు తమ సహకారమును, సహాయమును పూర్తిగ ఇవ్వగలమట్లు రాష్ట్రప్రభుత్వమునకు భరోసా ఇచ్చియున్నారు. అదిగాక కంపెనీ బోర్డు ఆఫ్ డైరెక్టర్లలో ఒక డైరెక్టరుగ వ్యవహరించుటకుగాను ఇండస్ట్రీ అండ్ సప్లయి డైరెక్టర్-జనరల్‌ను నామినేటు చేసిరి.

పరిశ్రమ స్థాపింపదలచిన స్థలము

ఈ తలపెట్టిన పరిశ్రమను స్థాపించుటకు కాట్నికి పడమటి దిక్కున మైలుదూరములో 90 ఎకరాల రైలుమార్గము నానుకొనియున్న బయిటికాలమైన స్థలమును ఎన్నుకొనడమైనది. ఈ స్థలము కట్టడములకు చాల అనుకూలమైయున్నది. ఉత్తమమైన రోడ్లు, రైలు సంబంధము కలిగియున్నది. చేరువనున్న నది నుండి అన్ని ఋతువులలోను నీరు లభించును.

పై అంశముల నన్నిటిని గమనించి మేము హోల్డర్లకు కంపెనీ తగుమైన డివిడెండు పంచి పెట్టగలదని డైరెక్టర్లు విశ్వసించుచున్నారు.

ప్రమోటర్లు

సి. పి. అండ్ బేరార్ గవర్నమెంటును, వాల్టర్ దత్తగారును కంపెనీ ప్రమోటర్లు అయియున్నారు. కంపెనీ నిర్మాణము, రిజిస్ట్రేషను గురించిన సమస్త విషయములు ప్రమోటర్లు వ్యవహరించియున్నారు. ప్రమోటర్లుగ చేసిన సేవకు వీరు ఎట్టి పారితోషికమును పొందరు.

ప్రారంభ వ్యయములు

మేనేజింగ్ ఏజంట్లు, తాము పెట్టించిన మొత్తము అన్నియు తిరిగి చెల్లింపబడుటకును, తమకు కలిగిన బజావాడిఅన్నిటికిని రక్షణ పొందుటకున్ను హక్కు కలిగియున్నారు. అండర్‌రైటింగు కమీషను, బ్రోకరేజీ కాక ప్రారంభ వ్యయములు, రెండు లక్షల రూపాయలు ఉండునని అంచనా వేయబడినది.

కనీసపు చందా

డైరెక్టర్లు అలాటుమెంటు ఉపక్రమించదగునట్టియు వర్తింపగ కాపిటల్‌లో సహా 1913 వ సం. పు ఇండియన్ కంపెనీస్ ఆక్టు VII సెక్షన్ 101 (2) లో వివరించిన విషయమునుగాను, డైరెక్టర్ల అభిప్రాయమున వ్యాపార మూలధనములో సహా ఈ ఇష్యూ మూల్యమునుండి పొందవలసిన యున్నట్టియు కనీసపు చందా పెండుకోట్ల రూపాయిలు.

అగ్రిమెంట్లు

కంపెనీవారు దిగువఅగ్రిమెంట్లు చేసికొనిరి.

(i) హింద్-అల్కో లిమిటెడ్‌వారితోను కంపెనీ మధ్య మేనేజింగ్ ఏజన్సీ అగ్రిమెంటు.

(ii) నిర్ణీతమైన కొన్ని ఏరియాలలో ఖని జముల హక్కులను (Mining rights) కొనవలదిసచో అట్లుచేయు అధికారముతో, బాక్సైట్ విషయములో కంపెనీకిన్ని, వాల్టర్ దత్ గారికిన్ని మధ్యజరిగిన సేల్‌కంట్రాక్టు.

(iii) గవర్నమెంటువారు కంపెనీకి కొన్ని సదుపాయములు మంజూరు చేయుటకు, కంపెనీ మూలధనమునందు ఒక కోటి యాభై లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టుటకు మధ్యపరగణాలు, బేరారు గవర్నమెంటువారికిన్ని కంపెనీకిన్ని మధ్య జరిగిన అగ్రిమెంటు.

అగ్రిమెంట్లలో డైరెక్టర్ల ఇంటరెస్టు

కంట్రాక్టులలో దిగువ డైరెక్టర్లు ఇంటరెస్టు కలిగియున్నారు:—

(i) సేల్‌కంట్రాక్టులో తెలిపిన ఆస్తులయొక్కయు, ముడిబాక్సైటు యొక్కయు వెండారుగను, మేనేజింగు ఏజన్సీ అగ్రిమెంటులో మేనేజింగ్ ఏజంట్ల వరకు యొక్క షేరుహోల్డరుగను, డైరెక్టరుగను, వాల్టర్‌దత్‌గారు ఇంటరెస్టు కలిగియున్నారు.

(ii) హింద్-అల్కో లిమిటెడ్ నందు షేరుహోల్డరుగను, డైరెక్టరుగను, ప్రొఫెసర్ ఎస్. కే. రాయ్‌గారు మేనేజింగ్ ఏజన్సీ అగ్రిమెంటులో ఇంటరెస్టు కలిగియున్నారు.

డైరెక్టర్ల అర్హత, పారితోషికము

ఆర్టికల్సు ఆఫ్ అసోసియేషనులో దిగువ విధముగా ఏర్పాటుచేయబడియున్నది.

ఆర్టికల్ 91:—డైరెక్టరుగానుండు అర్హతకు కంపెనీలో కనీసము 250 ఆర్డినరీ షేర్లు కొని కొనియుండవలెను. అయితే గవర్నమెంటువారు నియమించు ఎక్సు-అఫిషియో డైరెక్టరు విషయములో, సదరు నియామకము అతని ఉద్యోగముతో సంబంధించి జరుగును. అతని అర్హతకు అవసరమైన షేర్లు గవర్నమెంటు వారు కలిగియుండవచ్చును.

ఆర్టికల్ 93. కంపెనీ నిధుల నుండి ప్రతి డైరెక్టరుకు తాను హాజరైన ప్రతి బోర్డు మీటింగుకు రు. 100/- ల చొప్పున ఫీజు ఇవ్వబడును. అప్పుడప్పుడు డైరెక్టర్లు నిర్ణయించిన ఆ మొత్తము ఫీజుక్రింద ఇవ్వబడును. డైరెక్టర్లు బోర్డు మీటింగులకు హాజరగుటవలన తమకు న్యాయముగ కలిగియుండు ప్రయాణఖర్చులు, హోటలు, ఇతర ఖర్చులును ఇవ్వబడును.

ఆర్టికల్ 94: ఏ డైరెక్టరైనను ఇష్టపడి, కంపెనీ పనులమీద విదేశములకు పోవుటకు గాని, అచట నివసించుటకు గాని, విశేషశ్రమ కలుగజేసికొనుటకు గాని కోరబడినయెడల, కంపెనీ సదరు డైరెక్టరుకు ఏమొత్తముగ గాని, అన్యథాగాని డైరెక్టర్లు నిర్ణయించినట్లు పారితోషిక మివ్వవచ్చును. అది పైనతెలిపిన ఫీజులకు, పారితోషికమునకు అదనముగ గాని ప్రత్యామ్నాయముగ గాని యుండవచ్చును.

డైరెక్టర్ల అధికారములు

కంపెనీ మేనేజిమెంటు విషయములో డైరెక్టర్ల అధికారములమీద ఆర్టికల్సు ఆఫ్ అసోసియేషనులో ఎట్టి నిర్బంధములు విధింపబడలేదు. కంపెనీ వ్యవహారముల కంట్రోలు డైరెక్టర్ల చేతులలోనున్నవి. అయినను, డైరెక్టర్ల అధికారములు కంపెనీ సర్వసభ్య సమావేశమున చేయబడు ఆర్టికల్సు ఆఫ్ అసోసియేషనును, ఇండియన్ కంపెనీస్ ఆక్టును విధించు గాంరుల ఉండును.

మేనేజింగు ఏజంట్ల నియామకము వారి పారితోషికము

ఆర్టికల్సు ఆఫ్‌అసోసియేషన్‌క్రిందను మేనేజింగుఏజంట్లతో చేసికొన్న అగ్రిమెంటు క్రిందను, కంపెనీ స్థాపించబడినది మొదలు ఇరవై ఏండ్లవరకు హింద్-అల్కో లిమిటెడ్ వారు కంపెనీ మేనేజింగు ఏజంట్లుగా నుండురు.

ఇండియన్ కంపెనీస్ ఆక్టు నిబంధనలకులోబడి, అగ్రిమెంటు షరతుల ప్రకారము, మేనేజింగు ఏజంట్లు వారి సర్వీసుక్రింద, నెలకు రు 3,500 లను ఆఫీసు వ్యయంక్రింద, కంపెనీ సాలుసరి నికరం లాభములో నుండి 10% కమీషను పారితోషికముగా పొందుదురు.

సదరు పారితోషికముగ, కంపెనీ తరఫున కంపెనీ వ్యాపారము నిర్వహించుటకు గాను, మేనేజింగు యేజంట్లు నియమించు బ్రాంచిఆఫీసులు, సొలిసిటర్లకు, కమీషన్ యేజంట్లకు, బీమాకు, ఏజంటులకు, ప్రత్యేక సలహాదార్లకు చేయు ఖర్చులు, ఉద్యోగులకు చెల్లించు జీతములు చేరవు.

అగ్రిమెంటు షరతులప్రకారం, బోర్డు ఆఫ్ డైరెక్టర్లకు నామినేటుచేయుటకు మేనేజింగు ఏజంట్లకు అధికారము కలదు.

వోటింగు హక్కు

ఏ షేర్లమీదనైన వోటింగు విషయములో గల ప్రత్యేక హక్కులు, నిర్బంధములకు లోబడి, ఆర్డినరీషేర్లు కలిగియున్న ఏ మెంబరైనను (లేదా కంపెనీ మెంబరు కాకున్నను, వోటుచేయుటకు అర్హతలేని మెంబరైనను, జనరల్(ప్రాక్సీగా)స్వయముగా హాజరైనప్పుడు చేతులెత్తుట మూలముగా, ఒక వోటును హక్కు కలిగియుండును. పోలు తీసికొనునప్పుడు, ప్రతిమెంబరుస్వయముగా హాజరైగాని, ప్రాక్సీ ద్వారాగాని, కలిగియున్న ప్రతిఒక ఆర్డినరీషేరుకు ఒక్కొక వోటు హక్కుకలిగియుండును. ప్రిఫరెన్సు షేర్లుగల వారికి వోటింగు హక్కులేదు. కాని వారు, కంపెనీ ఏ మీటింగుకైనను హాజరుకావచ్చును.

ట్రాన్సుఫరు, వోటు హక్కుల మీద నిర్బంధములు

కంపెనీకి హక్కుగల ఏ షేర్ల ట్రాన్సుఫరునైనను రిజిస్టరుచేయుటకు డైరెక్టర్లు నిరాకరింపవచ్చును. పూర్తిగా చెల్లింపబడని షేర్ల విషయములో డైరెక్టర్లు వారు ఆమోదించని ఎవరిపేరుననైన ట్రాన్సుఫరు రిజిస్టరు చేయుటకు నిరాకరింపవచ్చును. పూర్తిగా చెల్లింపబడిన షేర్లమీద కంపెనీకి హక్కులేదు.

బ్రోకరేజి

రిజిస్టరు కాబడిన ఏ బ్రోకరు లేదా బ్రోకర్లకైనను, వారి స్టాంపుకలిగి, వారిద్వారావచ్చిన దరఖాస్తులలోనుండి అలాటుచేయబడి, అండర్‌రైట్ చేయబడియుండని షేర్లమీద కంపెనీ, షేర్ల నామినల్ వ్యాల్యూ మీద నూటికి ఒక రూపాయవంతున బ్రోకరేజి చెల్లించెదరు.

కమీషను

కంపెనీలో ఏ షేర్లకైనను ఎవరైనను చందావేసినందుకుగాని, చందావేయుటకు అంగీకరించినందుకుగాని, (బేషరతుగాగాని కొన్ని షరతులమీదగాని) చందాలు సేకరించినందుకు గాని సేకరించుటకు అంగీకరించినందుకుగాని (బేషరతుగాగాని కొన్ని షరతులమీదగాని) వారికి కంపెనీ వారు ప్రతిసందర్భములోను షేర్లమీద 3% రేటుకు మించకుండ, కమీషను ఇవ్వవచ్చును.

డాక్యుమెంట్లు

మెమొరాండం అండ్ ఆర్టికల్సు ఆఫ్ అసోసియేషన్ కాపీలు, పైన తెలిపిన అగ్రిమెంట్లు ఒరిజినల్సు, కంపెనీ రిజిస్టర్డు ఆఫీసునందు తనిఖీ చూచుకొనవచ్చును. అన్ని డాక్యుమెంట్ల కాపీలు కంపెనీ బ్రోకర్ల ఆఫీసులలో పనివేళలందు తనిఖీ చూచుకొనవచ్చును.

షేర్లకు దరఖాస్తు

షేర్లకు దరఖాస్తు సరియైన ఫారంమీద పూర్తిచేసి, దరఖాస్తుతో చెల్లింపవలసిన మొత్తముతో సహా, మేనేజింగు ఏజంట్లకుగాని, కంపెనీ బ్యాంకర్లకుగాని పంపవలెను. అలాటుమెంటుచేయని సందర్భములో, డిపాజిటు మొత్తము పూర్తిగా వాపసుచేయబడును. దరఖాస్తుచేసిన షేర్లసంఖ్యకంటె అలాటుచేసిన షేర్లసంఖ్య తక్కువగా నున్నయెడల, డిపాజిటులో మిగతా మొత్తం అలాటుచేసిన షేర్ల తాలూకు పూర్తిమొత్తము క్రింద జమకట్టిన మీదట నిలవయున్న సొమ్ము వాపసు చేయబడును.

ప్రాస్పెక్టస్ కాపీలు ఆర్డినరీ షేర్లకు, రిడీమబుల్ ప్రిఫరెన్సు షేర్లకు దరఖాస్తు ఫారములు, మేనేజింగు ఏజంట్లనుండిగాని, కంపెనీ బ్యాంకర్లనుండిగాని, వారి బ్రాంచీలనుండి గాని, కంపెనీ బ్రోకర్లనుండిగాని పొందవచ్చును.

డైరెక్టర్లు:
ఎం. బి. దాదాభాయ్,
జే. సి. ఘోష్,
వీరేంద్రబహదూర్ సింగ్,
వి. శేషశాయి,
ఎస్. బి. దత్,
ఎస్. కే. రాయ్,
కే. ఏ. ఎన్. రావు,
ఇ. జి. మాక్,
మధురదాస్ మొహతా,
ఆర్. ఎం. దేశ్‌ముఖ్,
వాల్టర్ దత్.

25 ఏప్రిల్ 1948.

నెం............

షేర్లకు దరఖాస్తు

నేషనల్ అల్యూమినియం కంపెనీ ఆఫ్ ఇండియా లి.

(1913 ఇండియన్ కంపెనీస్ అక్టు క్రింద నాగపూరులో స్థాపింపబడినది)

అనుమతిపొందిన మూలధనము : రు. 5,00,00,000 లు ఒక్కొకటి రు. 100/-ల వంతున 3,50,000 ఆర్డినరీ షేర్లుగాను, ఒక్కొకటి రు. 100/-ల వంతున 1,50,000 రిడీమబుల్ 5½% క్యుములేటివ్ ప్రిఫరెన్సు షేర్లుగాను విభజింపబడినవి.

ప్రస్తుతము జారీచేయునది : ఒక్కొకటి రు. 100/-ల వంతున 2,50,000 ఆర్డినరీ షేర్లు, ఒక్కొకటి రు. 100/-ల వంతున 1,25,000, 5½% రిడీమబుల్ క్యుములేటివ్ ప్రిఫరెన్సు షేర్లు, మొత్తము విలువ రు. 3,75,00,000.

దిగువ విధముగా చెల్లింపవలెను:—

షేరు 1-కి దరఖాస్తుతో రు. 25/-లు అలాటుమెంటుమీద రు. 25/- మిగతాసొమ్ము రెండునెలలకు తక్కువగాని వ్యవధితో రెండు సమానవాయిదాలలో చెల్లింపవలెను.

డైరెక్టర్లకు,
నేషనల్ అల్యూమినియం కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్.
84-A, నర్మదారోడ్డు, జబల్‌పూర్, సి. పి.

అయ్యా,

మీ కంపెనీలో షేరు 1-కి రు. 100/-ల వంతున..............ఆర్డినరీ/ప్రిఫరెన్సు షేర్ల క్రింద షేరు 1-కి రు. 25/-ల వంతున దరఖాస్తు డిపాజిటు క్రింద యిందుతో రు............................లను నగదు/చెక్కు పంపుచున్నాను/ము. మీ కంపెనీ మెమొరాండం, ఆర్టికల్సు ఆఫ్ అసోసియేషన్ నిబంధనలకు లోబడినా/మాకు సదరు షేర్లను గాని అంతకు తక్కువ షేర్లనుగాని అలాటుచేయవలసినదిగా కోరుచున్నాను/ము. అలాటుమెంటుమీద షేరు 1 కి రు. 25/- లున్ను మిగతా సొమ్ము రెండు సమానవాయిదాలమీదను చెల్లించుటకు అంగీకరించుచున్నాను/ము. అలాటుచేసిన షేర్లకు నా/మా పేరును మెంబర్ల రిజిస్టరులో నమోదుచేయుటకు మీకు అధికారమొసంగుచున్నాను/ము.

సాధారణ దస్కతు ....
పేరు ....
వృత్తి..............................
అడ్రసు..............................

విడి అక్షర ములలో

స్థలము..............................
తేది ....

షరా:—సొమ్ముతో సహా ఈఫారము నేరుగా కంపెనీకిగాని, కంపెనీ బ్యాంకర్ల ఏ బ్రాంచికైనగాని పంపవలెను.

నేషనల్ అల్యూమినియం కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్
దరఖాస్తు డిపాజిటుకు రశీదు

నెం...................... తేది...............194

పై కంపెనీలో...ఆర్డినరీ ప్రిఫరెన్సు షేర్లకు షేరు 1 కి రు 25/- లు చొప్పున డిపాజిటుక్రింద రు...................లు చెక్కు/నగదు శ్రీ..................................గారినుండి ముట్టినది.

రు......................

షరా:—షేరు సర్టిఫికెటు తీసికొనునపుడు వాపసుచేయవలసినందున ఈ రశీదును జాగ్రత్త చేసి పెట్టవలెను.

గంటల పంచాంగం

సర్వధారి సం॥ వైశాఖ శు॥ పంచమి 1948 సం॥ మే 13 గురువారం

శు॥ పంచమి రా12-8 ఆరు ఉ 7-19 వర్జ్యం సా 6-48 ల 8-18 కు.

శు॥ షష్ఠి మే 14 శుక్రవారం

శు॥ షష్ఠి రా 9-50 పున ఉ 6.6 పుష్య తె 4-35 వర్జ్యం ప 1-36 ల 3 6 కు.



ఆంధ్రపత్రిక

సర్వధారి సం॥ వైశాఖ శు॥ పంచమి గురువారం

కాశ్మీరు

"నాసంస్థానమునందు ప్రమాద భరితమైన అసాధారణ పరిస్థితులు ఏర్పడినవి. తక్షణము సహాయము చేయవలసినదిగ మీా ప్రభుత్వమును కోరుచున్నాను" అని గత సంవత్సరము అక్టోబరు మాసములో కాశ్మీరు, జమ్మూ సంస్థానాధీశ్వరుడు సర్ హరిసింగ్ భారత అధినివేశ గవర్నరు జనరల్ లార్డు మౌంట్‌బాటన్‌ను కోరియుండెను. సంస్థానమునందు బాధ్యతాయుత ప్రభుత్వమేర్పడి అధికారము ప్రజాప్రతినిధుల పరమైనగాని భారత అధినివేశ ప్రభుత్వము కాశ్మీరు సంరక్షణకు బాధ్యత వహింపజాలదని, సంస్థానము ఏ అధినివేశములో చేరవలెననువిషయమై సంస్థానము శాంతించిన అనంతరము ప్రజాభిప్రాయసేకరణ జరుగవలసి యున్నదని భారత ప్రభుత్వము స్పష్టముచేసెను.

సంస్థాన సర్వనాశనమా లేక ప్రజలకు స్వాతంత్ర్యప్రదానమా అను రెండుప్రశ్నలు మహారాజా సర్ హరిసింగ్‌ను ఎదుర్కొనెను. అప్పటికి దాదాపు రెండుదశాబ్దములుగ కాశ్మీరు ప్రజలు జాతీయ మహాసభ అధ్యక్షుడు షేక్ అబ్దుల్లా నాయకత్వమున బాధ్యతాయుత ప్రభుత్వముకొరకు పోరాటమును సాగించుచుండిరి. సంస్థానమునందలి ప్రతీపశక్తులు మహారాజా అండనుచేరి ప్రజా ఉద్యమమును నిరోధింపజూచిరి. భారతముస్లింలీగ్ వీరి ప్రతీపవిధానమును హర్షించిరి. కాని విధి బలీయమగుటచే గాని ప్రజాశక్తి అప్రతిహతమగుటచే గాని ఇప్పటికి సంస్థానప్రజల వాంఛితము లీడేరినవి. షేక్ అబ్దుల్లా నాయకత్వమున సంపూర్ణ, సర్వాధికార బాధ్యతాయుతప్రభుత్వ మేర్పడినది. ప్రజలు సమధికోత్సాహముతో స్వాతంత్ర్యోత్సవముల జరుపుకొనుచుండిరి.

ఈ స్థితిలో పూర్వము ప్రజాఉద్యమమును ప్రతిఘటించిన ప్రతీపశక్తులు "స్వతంత్ర కాశ్మీరుప్రభుత్వము" నొకదానిని నెలకొల్పి ప్రజాప్రభుత్వమును కూలద్రోసి సంస్థానమును స్వైనశము చేసుకొనుటకు పాకిస్థాన్ ప్రభుత్వప్రోత్సాహమున సంస్థానముపై సైనికచర్యలు సాగించుచు ప్రజలపై దౌర్జన్యములు చేయుచు కాశ్మీర్ స్వాతంత్ర్యమును హరింపజూచుచుండిరి. అధినివేశ ప్రభుత్వము విధించిన షరతులను మహారాజా అంగీకరించుటవలననే గాక, సంస్థానప్రజాప్రతినిధులుకూడ తమ మాతృభూమిపై జరుగుచున్న దురాక్రమణను ప్రతిఘటించుటకు సహాయము చేయవలసినదని అర్థించినందున భారత ప్రభుత్వము తన సేనావాహినుల సంస్థాన సంరక్షణకు పంపెను. ఇప్పటికి ఆరుమాసములుగ సంస్థానమునుండి దుండగుల తరిమివేయుటకు భారీమొత్తున సైనిక చర్యలు జరుగుచున్నవి. భారత సైనికదళములు సంస్థాన ప్రజల సహకారముతో అత్యద్భుత విజయములను సాధింపగల్గిరి. కాని వారి లక్ష్యము సిద్ధింపలేదు. సంస్థానము పూర్తిగ శత్రువిముక్తము కాలేదు. ఆలక్ష్యము పూర్తిగ సిద్ధించువరకును భారత సేనలు సంస్థానమును వీడిరావని భారత అధినివేశ రక్షణ శాఖామంత్రి సర్దారు బల్దేవ్‌సింగు స్పష్టము చేసెను. భారతప్రభుత్వము కాశ్మీరుసంస్థాన ప్రజలకు చేసిన వాగ్దానముల పాలించి తీరునని కాశ్మీరు స్వాతంత్ర్యోత్సవ సమయమున ప్రధానామాత్యుడు పండిట్ జవహర్లాల్ నెహ్రూ హామీనిచ్చెను.

కాని పండిట్ నెహ్రూ వెల్లడించినట్లు నేడు కాశ్మీరు సమస్య ఒక్క కాశ్మీరు ప్రజలకేగాక, అఖిల ప్రపంచమునకు సంబంధించినదిగ పరిణమించినది. పాకిస్థాన్ ప్రభుత్వము దుండగుల ప్రోత్సహించుచు, వారికి అవసరమగు యావత్తు సహాయమును చేయుచు, తమ భూభాగమునందు సైనిక స్థావరముల నిచ్చినందున భారతప్రభుత్వము పాకిస్థాన్ ప్రమేయమునుగురించి భద్రతామండలికి ఫిర్యాదుచేయవలసివచ్చెను. పాకిస్థాన్‌పై సైనిక చర్యలు జరుపుట భారత ప్రభుత్వ అభిమతము కానందున, పాకిస్థాన్ రాజీమార్గమునకు సమ్మతింపనందున ఇది అనివార్యమైనది. భద్రతామండలి నాలుగుమాసములు అసలు విషయములను వదలి ఇతర సమస్యలెన్నింటినో చర్చించి ఒక సౌహార్ద సంఘమును పంపుటకు నిశ్చయించినది. దుండగులను కాశ్మీరునుండి రప్పించి వేయుటకు వెంటనె తగినచర్యలు తీసుకొనవలసినదని పాకిస్థాన్ ప్రభుత్వము నాదేశించెను. భారత ప్రభుత్వము క్రమముగ తన సేనల నుపసంహరించవలెనని సూచించెను. అబ్దుల్లా ప్రభుత్వమును విస్తృతముచేసి సంస్థానము నందలి వివిధ రాజకీయ పక్షములకు ప్రాతినిధ్యమిచ్చి, నిష్పాక్షికముగ జనవాక్య నిర్ధారణ జరుగునట్లు చూడవలెనని హెచ్చరించెను.

పాకిస్థాన్ ప్రభుత్వముగాని, భారత ప్రభుత్వముగాని ఈ భద్రతామండలి సూచనను అంగీకరింపలేదు. సౌహార్దసంఘ సభ్యత్వమును పరిశీలించిన ఈ సంఘము భద్రతామండలి అడుగుజాడల లోనె నడుచునని స్పష్టము కాగలదు. ఇట్టి పరిస్థితులలో ఈ సౌహార్ద సంఘమువలన కలుగగల ప్రయోజనములు శూన్యము.

దుండగులను తరిమివేసిన అనంతరము, సంస్థానమున సంపూర్ణ శాంతి ఏర్పడి, ప్రమాదము పూర్తిగ తొలగిపోయిన పిమ్మట కాశ్మీరు భవిష్యత్తును కాశ్మీరు ప్రజలె నిర్ణయించుకొనవలసియుండును. ప్రజానిర్ణయమును త్రోసిరాజనగల హక్కు ఐక్యరాజ్య సమితికి కూడ లేదు. కాశ్మీరు సంస్థాన ప్రజలు నేడు జరుపుకొనుచున్న స్వాతంత్ర్యోత్సవములకు కాశ్మీర్ ప్రజానాయకుడు షేక్ అబ్దుల్లా జాతీయసభ అధ్వర్యమున సాగించిన పోరాటము, సకాలమున భారత అధినివేశ ప్రభుత్వము చేసిన సైనికసహాయము కారణములు. సంస్థాన భవిష్యత్తును గురించి షేక్ అబ్దుల్లా తన యభిప్రాయము నిదివరకె స్పష్టముచేసి యుండెను. వారి మార్గానుసరణ గుడు ప్రజల విధి. అప్పుడె వారి ఈనాటి స్వాతంత్ర్యము స్థిరముగ నుండి పోగలదు.

భద్రతామండలి నిర్ణయము పక్షపాతమునున్ని ఆమోదించినది

దానిని అంగీకరించలేమని నెహ్రూ ఉద్ఘాటన

శ్రీనగర్, మే 10: "కాశ్మీర్ సమస్యలో ఇండియాకు సంబంధించినవేగాక ప్రపంచానికంతటికీ సంబంధించిన అంశాలున్నవి. ఈ విషయమై ఐక్యరాజ్య సమితి పొరబడితే, ప్రపంచశాంతికే నష్టం వస్తుంది. కాశ్మీర్ సమస్య సౌమ్యంగా, క్రమపద్ధతులలో నిర్ణయం కావాలని ఇండియా కోరగా, ముష్కరులదాడి దానికి జవాబుగా వచ్చినది. ఈ ప్రధానాంశమును తోసివేసి, ఏమీ సంబంధం లేని విషయాలన్నిటినీ భద్రతామండలి చర్చించి, ఈ తప్పు నిర్ణయానికి వచ్చినది. కొండజాతులదాడి సమర్థనీయమైనదని అంటే, బలమున్నవాడి దే రాజ్యం అన్న సూత్రాన్ని అంగీకరించినట్లే. ఎంతో ఆలోచించినమీదటనే, భద్రతా మండలి నిర్ణయాన్ని ఆమోదించకూడదని భారత ప్రభుత్వం నిర్ణయించినది." అని ఇండియా ప్రధాని పండిత నెహ్రూ ఈ వేళరాత్రి ఇక్కడ జరిగిన బహిరంగ సభలో వివరించినాడు.

సమితి నిర్ణయం అంగీకరిస్తే...

అక్టోబర్ నెలలో కాశ్మీర్‌లో భారత సైన్యాలు ప్రవేశించిననాడు భారతదేశపుస్థితి ఎట్లావున్నదో, ఇప్పుడూ అదే విధంగావున్నది. గ్రామాలను పట్టణాలను నాశనం చేసి, ప్రజలను చిత్రవధ చేసి, స్త్రీలను అపహరించి, విచ్చలవిడిగా ఘాతుక చర్యలను జరిపిన దుండగీళ్లను, సాధ్యమైనంత త్వరలో కాశ్మీర్ నుండి తరిమివేయటం అవసరం, బారాముల్లా, రాజౌరీ, మొదలైన ప్రదేశాల్లో దుండగీన్ని ఏమి చేశారో మనకు తెలుసు. శ్రీనగర్ వారి వశమై ఉంటే ఏమి జరిగివుండేదో కూడా మనం ఊహించుకోగలం. భద్రతా మండలి నిర్ణయాన్ననుసరించి మన సైన్యాలను ఉపసంహరించుకుంటే ఎటువంటి పరిస్థితులు ఏర్పడుతవో మనకు తెలిసేవున్నది. అందుచేతనే ఇండియా భద్రతామండలి నిర్ణయాన్ని అంగీకరించలేదు.

పాకిస్థాన్ కాశ్మీర్లో విషప్రచారం చేసినది కాని కాశ్మీర్ ప్రజలందరూ, హిందువులూ, ముస్లిములూ, అంతా కాశ్మీర్ రమ మాతృభూమి అనే భావిస్తున్నారు. కాశ్మీర్లో సంపూర్ణమయిన మతసామరస్యం ఉన్నది. కాశ్మీర్ ప్రజలు ప్రస్తుతం కష్టాలు అనుభవిస్తున్నప్పటికీ అవి క్రమంగా తగ్గిపోగలవు.

భారతదేశంలో మత ప్రాధాన్యత ఉండదు. ఒకదేశానికి పౌరుడుగా వుండాలంటే మతం అడ్డురాదన్న విషయాన్ని అమెరికా, మొదలైన దేశాలు బుజువు చేసినవి. కుల, మత, శరీర వర్ణ, వివక్షత లేకుండా భారతీయులందరకూ సమాన హక్కులను ఇవ్వటమే భారత స్వాతంత్ర్యానికి ప్రధాన సూత్రము. ఇంతకుముందు భారతదేశాన్ని పరిపాలించిన ప్రభుత్వం దేశంలో మత విద్వేషాన్ని రెచ్చగొట్టినది. ఈ విద్వేషాన్ని పోగొట్టి, మత సామరస్యత నెలకొల్పాలనే గాంధీమహాత్ముడు నిరంతరం కృషి చేసినాడు కాని ఫలించలేదు. కాని భారతదేశం (హిందూస్థానభాగం)లో మాత్రం మత వర్గాలకు అతీతమయిన ప్రభుత్వం మాత్రమే వుంటుంది. పాకిస్థాన్ అదే మాట అంటున్నప్పటికీ, అక్కడ జరిగే విషయాలు వేరుగా నున్నవి.

భారతప్రభుత్వం ఢిల్లీలోని ముస్లిం కాందిశీకుల ఇళ్లను వారికొరకే ఉంచినది. అనేకమంది ముస్లిములు తిరిగి రావటంతో పునరావాస ప్రయత్నాలు కష్టతరమయి పోతున్నవి.

కాశ్మీర్ స్వాతంత్ర్యోత్సవాలను గురించి ప్రస్తావిస్తూ "నిజమైన స్వాతంత్ర్యోత్సవాలు కాశ్మీర్లో సంపూర్ణమైన శాంతి నెలకొనినప్పుడే జరుగగలవు. కాశ్మీర్, ఇండియాల ఐక్యత చిరస్థాయి కాగలదని ఆశిస్తున్నాను." అని పండిత నెహ్రూ అన్నాడు.

పండిత నెహ్రూకు ప్రభృతులకు షేక్ అబ్దుల్లా దంపతులు విందు చేశారు.

ఇండియా ప్రభుత్వపు మోహరు

న్యూఢిల్లీ, మే 11: ఇండియా ప్రభుత్వపు మోహరును ప్రభుత్వం అనుమతించిన వ్యాపారములుమాత్రమే వినియోగించవలెననీ, మోహరుమీద చెక్కిన అశోకుని ధర్మచక్రము సింహములు బొమ్మను ఇతరులెవ్వరూ తమ మోహరులలో ఉపయోగించకూడదనీ, ఈ నియమమును ఉల్లంఘించువారిని 1940 (ట్రేడ్ మార్క్సు) చట్టము ననుసరించి శిక్షించబడుదురనియు ప్రభుత్వము నేడొక ప్రకటన చేసెను.

జెరూసలెమ్ భవిష్యత్తు

నిరపాయ నగరముగ ప్రకటించుటకు ప్రయత్నాలు

లండన్, మే 11: సైనం అన్యథా తలపకుండినచో జెరూసలెమ్ రేపుగాని, గురువారం గాని నిరపాయకర నగరముగా ప్రకటింపబడగలదని జనీవాలోని అంతర్జాతీయ రెడ్‌క్రాసు సంఘం నేటిరాత్రి ప్రకటించినది. అరబ్ యూదు యుద్ధములో పాల్గొనని ఏజాతి పౌరునికైనను స్వేచ్ఛగా ఈ నగరములో రక్షణ దొరకును.

ఉభయవర్గములు ఈ పథకమున కంగీకరించినారని రెడ్‌క్రాస్ ప్రకటన తెలుపుచున్నది. పథకములోని షరతు లేమనగా, (1) నగరమునందలి సైన్యములన్నియు వెంటనే ఖాళీచేయవలెను. (2) నగర పౌరులకు వలసిన ఆహార సామగ్రిని యుద్ధభూములలో నుండి నిరపాయముగా రానీయవలెను. (3) నగర రక్షణ్ణ భారమంతయు రెడ్‌క్రాసు సంఘమువారికి అరబ్ యూదు వర్గములు విడిచిపెట్టవలెను.

టెల్ అవీవ్-జెరూసలెం బాటను తమకివ్వకున్నచో ఈ పథకమున కంగీకరింపమని యూదులు ఈవరలో పట్టుబట్టినను, ఏలనో మరి జనీవాలోని రెడ్‌క్రాసు సంఘము ఉభయులుఒప్పుకొన్నట్లే ప్రకటించుచున్నది. బ్రిటిషువారు ఈ వారము ఓడ లెక్కిపోగానే జాఫా రేవు పట్టణము నూ (అరబ్) యూదు లాక్రమించుకొందురను భయముతో బ్రిటను అమెరికాలు ఏదోవిధముగా రక్షణ ఏర్పాట్లు చేయవలెనని ఆరబ్‌లు వేడుకొన్నారట. కాని ఇంతవరకూ అట్టి ఏర్పాట్లు ఏమీ జరుగలేదు.

డెమాస్కస్ వార్తలు

టెల్ అవీవ్-జెరూసలెమ్ మార్గములోని బాబెల్‌వాడ్ సమీపంలో జరగిన యుద్ధంలో 4000 మంది యూదులు పాల్గొన్నారనీ వారిలో 1000 మందిని తాము చెల్లాచెదరుగా వేరుచేసితిమనీ డెమాస్కస్‌లోని అరబ్ విమోచనసైన్యము నేటిరాత్రి ప్రకటించినది. మధ్యపాలస్తీనాలో గూడ పెద్ద జననష్టముతో యూదులు లెకిమివేయబడిరట. తుల్కారమ్‌కు పడమటగా క్వీర్, కుఫాకర్ గ్రామముల పైనా, కుర్ఫ్‌సాసా ప్రాంతములోనూ ముట్టడిచేసిన యూదులు కూడ నెట్టివేయబడిరట.

ఐక్యరాజ్య శాంతిసంఘపు విజ్ఞప్తి

ప్రపంచమంతటికీ ప్రియమైన జెరూసలెమ్‌ను రక్షించవలసినదని నగర పౌరులకు ఐక్యరాజ్య శాంతిసంఘం నేటిరాత్రి విజ్ఞప్తి చేసినది.

అరబ్ సేనల విజృంభణ

టెల్ అవీవ్, మే 12: జెరూసలెంకు 14 మైళ్ళు పశ్చిమంగావున్న బాబెల్‌వాడ్ వద్ద టెల్ అవీవ్-జెరూసలెం రోడ్డుకొరకు యుద్ధం విజృంభించినట్లు నేటిరాత్రి తెలిసినది. యూదుసేనలు బాబెల్‌వాడ్ నుండి జెరూసలెం శివార్లను అరబ్ అగ్నివర్షం మధ్యగానడచి చేరుకొన్నారు.

బాబెల్‌వాడ్ యుద్ధ ప్రారంభంలోనే యూదులు చుట్టుప్రక్కలనున్న అరబ్ కొండస్థావరము లన్నిటినీ మూడుగ్రామములు ఘనహాగా వశపరచుకొన్నారు. ఈ మూడు పల్లెలనుకూడా చుట్టుకొంచుచున్న యూదులు దాదాపు ఒకపల్లెను జయించినట్లేనట. సాఫద్ పట్టణము వద్దనున్న కెనాన్ కొండశిఖరంపైగల పోలీసు స్టేషనును హగానా నేడు పట్టుకొన్నట్లు ప్రకటించబడినది.

అరబ్ అధిష్ఠానవర్గంపై అబ్దుల్లారాజు ఆరోపణ

జెరూసలెమ్, మే 11: అరబ్ హైయర్ కమిటీ పాలస్తీనాను అథోగతిపాలు చేయుచున్నదని ట్రాన్స్‌జోర్డన్ రాజు అబ్దుల్లా నేడు నిందించెను. పాలస్తీనా అరబ్‌లకు ఆకమిటీ చేసిడిపనులు ఏమాత్రమూ తృప్తినిచ్చుటలేదని, ఐక్యరాజ్యసమితిలోని అరబ్ హైయర్‌కమిటీ ప్రతినిధులు సత్వరమే రాజీనామా నివ్వవలెనని, పాలస్తీనా సమస్యలలో వారేమాత్రమూ జోక్యము కలుగజేసికొనరాదనీ అబ్దుల్లా హెచ్చరించెను. పైగా సిరియన్ ప్రధాని జమీల్ మర్దామ్‌బే హైయర్‌కమిటీకి పాలస్తీనా అరబ్‌లు లొంగునట్లుచేయుచున్నాడని, ఆగ్రహించెను. కమిటీని నిందించుచు జెరూసలెమ్ ముఫ్తీహాజీ అమీన్ ఎల్ హుస్సేనినిగూడ అబ్దుల్లా హెచ్చరించెను.

విద్యార్థి ఆత్మహత్య

మదరాసు, మే 12: బాలసుబ్రహ్మణ్యం అనే 18 సం॥ల వయస్సుగల విద్యార్థి పరీక్ష తప్పిపోయినందు కారణంగా జార్జి టవునులో నిన్న రాత్రి ఉరివేసికొని ఆత్మహత్య గావించుకొనెను.

బొంబాయి సరిహద్దులలో నిజాం ఉద్యోగుల దౌర్జన్యం

బొంబాయి, మే 11: కృష్ణాజిల్లాకు చెందిన మునగాల పరగణావలె, బొంబాయి రాజధాని షోలాపూర్ జిల్లాకు చెందిన బర్శీతాలూకా, నిజాంరాజ్యంలోని ఉస్మానాబాద్ జిల్లాలో, యూనియన్ ప్రాంతంతో సంబంధం లేకుండావున్నది. ఇక్కడ నిజాం ఉద్యోగులు జరుపుతున్న దౌర్జన్యాలను గురించి, బొంబాయి ప్రచారశాఖ డైరెక్టర్, నేటి రాత్రి ఈ క్రింది ప్రకటన చేశారు.

"మన ఉద్యోగులు, పోలీసులు, ఎంతో అనుకూలంగా ప్రవర్తిస్తున్నప్పటికీ, ఉస్మానాబాద్ పోలీసులు, ఉద్యోగులు, మన ఉద్యోగులకు ఆటంకం కలిగించటం, యూనియన్ పౌరులపై దౌర్జన్యాలను జరపటం నానాటికీ ఎక్కువయి పోతున్నది. ఈ నెల మొదట్లో షోలాపూర్ నుండి (నిజాంప్రాంతంద్వారా) బర్శీకి వెళ్లే బస్సు సర్వీసును నిజాం ఉద్యోగులు బందు చేశారు. షోలాపూర్ డి. ఎస్. పి. 6 వ తేదీన ఉస్మానాబాద్ అధికారులను కలుసుకుని తిరిగి సర్వీసు సాగే ఏర్పాట్లు చేసివచ్చినాడు. కాని తరువాత బర్శీకి వెళ్లిన బస్సు తిరిగి రాలేదు. దానిమీదట మే 9 వ తేదీన యూనియన్ పోలీసుదళం మరొక బస్సును పంపించి బర్శీకి బయలుదేరింది. కాని బస్సునకే (గ్రామం) ప్రాంతందగ్గరికి వచ్చేటప్పటికీ, తుపాకులు పేల్చటానికి సిద్ధంగా ఉన్న నిజాంపోలీసులు కనిపించారు. అప్పుడు యూనియన్ పోలీసులు అధికారిని సమీపించి, జరిగిన ఏర్పాట్లను వివరించినప్పటికీ, నిజాంపోలీసులు బస్సును ముందుకు సాగనీయలేదు. ప్రతి ప్రయాణికుడినీ సోదా చేయమని యూనియన్ పోలీసులు అడిగినప్పటికీ నిజాంపోలీసులు అంగీకరించలేదు.

ఈ సంఘటనకు కొంతముందు 6 ఎద్దుల బళ్లు వేరుశనగబస్తాలను వేసుకుని బర్శీకి పోతుండగా నిజాంపోలీసులు అటకాయించి, బళ్లవారిని చావకొట్టి, బళ్లను ఉస్మానాబాద్‌కు తోలించుకొని వెళ్లారు. బళ్లవాళ్లు 12 మందిలో ఒకడు చనిపోయినాడనీ, మిగిలినవాళ్లు ఉస్మానాబాద్ జైల్లో ఉన్నారనీ తెలుస్తున్నది.

నిజాంప్రాంతంచేత ఆవరించబడిన మాంగ్రుల్ అనేగ్రామం (యూనియన్‌కు చెందినది) నుండి 22 బళ్లలో 37 మంది పురుషులు, ముగ్గురు స్త్రీలు, షోలాపూర్‌కు వస్తుండగా, దారిలో నిజాంసైనికులు వారిని అటకాయించి తామల్‌వాడీకి తీసుకుని పోయినారు. పురుషులను చావగొట్టి, నానాబాధలు, అవమానాలు కలిగిస్తున్నారని తెలుస్తున్నది. ఆ ప్రాంత ప్రజలు కొందరు ఈ చర్యలలో పాల్గొన్నట్లు తెలుస్తున్నది.

స్త్రీల అపహరణ

ఇదేకాక, నిజాంపోలీసులు, ఉద్యోగులు, రజాకార్లు, ధార్వాడ్‌జిల్లా (యూనియన్) కు చెందిన సరిహద్దు గ్రామ ప్రజలనుకూడా హింసిస్తున్నారు. ఏప్రిల్ 15 తేదీ బాలడిగి (ధార్వాడ్‌జిల్లా) గ్రామంనుండి నిజాంప్రాంతంలోని కుష్టగి గ్రామానికి పోతున్న స్త్రీలను కొందరు రజాకార్లు అటకాయించి నలుగురిని ఎత్తుకుని పోయినారు.

ఏప్రిల్ 2 తేదీ యూనియన్‌కు చెందిన కొర్లహళ్ళినుండి అల్వండీ (నిజాం) గ్రామానికి పొంతకనిమిన వెళ్లిన యూనియన్ పౌరుడిని నిజాంపోలీసులు అరెస్టుచేసి కట్టివేట్టారు. ఏప్రిల్ 10 తేదీ హిమ్మత్‌హళ్లి గ్రామవాసులు నలుగురు షికారుకువెళ్లి నిజాంప్రాంతంలోకి ఒక్కగా, పోలీసులు అరెస్టుచేసి కుష్టగి జైల్లో నిర్బంధించారు. 11 తేదీన గజేంద్రగడ్ ... యెలబరగా ఒక్కగా నిజాం పోలీసులు అరెస్టుచేసి, సంస్థాన కాంగ్రెసు నాయకుల ఆచూకీ, ఆప్రాంతంలోవున్న యూనియన్ పోలీసులబలాన్ని, తెలియజేయమని హింసించినారు. రెండ్రోజులు విడిచి పెట్టారు. ఏప్రిల్ 23 తేదీ ఒక యూనియన్ పౌరుని నక్కలబండప్లాలు బంధించేరు ... సాగర్‌కు ఒక్కగా 40 లేక 50 మంది ఆకిచే నిమిడ ... ."

హైదరాబాద్ పోస్టు

అలస్యాలు లేకుండా ప్రయాణం

బొంబాయి, మే 11: హైదరాబాద్ పోస్టు పూర్వాసంస్థ కిందటవేశ బొంబాయిలో దిగిన 150 మంది అధ్యాపులు బొంబాయి సి. ఐ. డి. వారు భారత ప్రభుత్వాధిశాసనంప్రకారం ఇంటిరవి నిర్బంధంలోకి తీసుకొన్నారు. ఎర్రిపొయిన బయలు దేరిన కళ్ళకు పంపించారు. ఇటువంటి అబ్బులనే మరి 30 మందిని మే 20 వతేదీని హైదరాబాద్‌కి పంపివేశారు.

సరిహద్దు సంఘటనలపై మద్రాసు ప్రభుత్వ ప్రకటన

చెన్నపురి, మే 12: హైదరాబాద్-మద్రాసు సరిహద్దుల్లో సంఘటనల గురించి అధికార నివేదికల ఆధారంపై ఈ క్రింది వివరాలను తెలుపుతూ మద్రాసు ప్రభుత్వం నిన్న నొక ప్రకటన చేసింది.

తిరువూరు తాలూకా తునికిపాడు శివారు భగవాన్లుపురానికి ఏప్రిల్ 13 వ తేదీ రాత్రి 8 గంటలకు ఎనిమిదిమంది స్టేట్‌కాంగ్రెస్ వారలు ఒక జీప్‌కారులో వచ్చి వాళ్ళరెడ్డి వీరభద్రయ్య అనువానిని కలుసుకొనిరి. కూడాదీసుకువచ్చిన మూడు కర్రపెట్టెలను దింపిరి. తరువాత జీప్‌కారు తునికిపాడు వెళ్లింది. ఇద్దరు పోలీసులు వీరిని గురించి వాకబుచేయగా వారు సంస్థాన కాంగ్రెస్‌వారలని, హాజిజవాడ పైపుల్లి నారని తెలిపినారు.

తరువాత కొంత సేపటికి గ్రామానికి దక్షిణ దిక్కున ఒక తోటలో రెండు బాంబులు తీగలు మొదలైనవి పోలీసులకు కనుపించినవి. రాత్రివేళ 20 మంది సంస్థాన కాంగ్రెస్‌వారలు అహోబిలేచేయున్నారు.

14 వ తేదీ ఉదయం 3 గంటలకు మాలపల్లి సమీపంలో కాంగ్రెస్ వాలంటీర్లు తోటలలో తుపాకులుపట్టి సిద్ధంగా ఉండడం, తుపాకీకాల్పులు పోలీసులకు వినిపించినవి. హైదరాబాదు సంస్థాన మిలిటరీదళం వలంటీర్లపై తుపాకులు కాల్చినారు. వాలంటీర్లు తిరిగి కాల్చినారు. (గ్రామమునందుకొనిరెయూని సేయున్నారు. అప్పటినుంచి ఒక వలంటీరు కనిపించుటలేదు.

అదేరోజున సాయంకాలం 6-30 గంటలకు రెండు లారీలనిండా 50 లేక 60 మంది నైజాం సిపాయీలు, భగవాన్లుపురం సమీపంలోనివంతెనదగ్గరకువచ్చి చేరినారు. గ్రామానికి వంతెనా మధ్య దూరం ఒకటిన్నర ఫర్లాంగులు సిపాయిలురాగానే గ్రామంపై కొన్నిసార్లు తుపాకులు కాల్చినారు. వెంటనే కాంగ్రెస్ వలంటీర్లు తిరిగి తుపాకులు కాల్చిరి. సిపాయిలు గ్రామాన్ని మూడువైపుల చుట్టుముట్టినారు. కాని యూనియన్ సరిహద్దులో ప్రవేశించలేదు.

భగవాన్లపురంలో రెండవసారి కాల్పులసమాచారం తెలియగానే తునికిపాడులోని మలబార్ స్పెషల్ పోలీసులు భగవాన్లపురంపల్లి గ్రామందగ్గ క్యాంపువేసినారు. స్పెషల్ పోలీసులను చూడగానే కాంగ్రెస్ వలంటీర్లు గ్రామంలోకి వెళ్ళిపోయినారు.

ఏప్రిల్ 21 తేదీ మధ్యాహ్నం ఒంటిగంటకు పాయసుర్లైన నగరు రజాకార్లు హుజూర్నగరం (హైదరాబాద్) నుంచి లింగగిరిలోని (యూనియన్) లక్ష్మవరం పరగణా ప్రవేశించి రూ 2000 విలువగల పశువులను తోలుకొనిపోయిరి. లక్ష్మవరంలోని రిజర్వుపోలీసులు, గ్రామస్థులు రజాకార్లను తరిమినారు. వారు చెరి పోతూ 3 సార్లు తుపాకులు కాల్చిరి.

ఏప్రిల్ 30 వ తేదీ ఉదయం హైద్రాబాదు పోలీసులు నరసింహులుగూడెం (కృష్ణాజిల్లా) వచ్చి (దాదాపు 3 ఫర్లాంగులు) ఒకగుడిసెను తగులబెట్టిరి. సంస్థాన కాంగ్రెస్ వాలంటీర్లు అక్కడికిప్పి రెండుసార్లు తుపాకులుకాల్చిరి. వెంటనే నూర్యా పేటనుంచి (హైద్రాబాదు) నైజాం సిపాయిలువచ్చి వాలంటీర్లను చుట్టుముట్టినారు. తరువాత రెండువైపుల నుంచి తుపాకులు కాల్చబడినవి. తరువాతి వలంటీర్లు యూనియన్ సరిహద్దులోకి వెళ్లిపోయిరి. సిపాయిలు నూర్యాపేటవారిని యూనియన్‌లోనికి వెళ్ళను తరిమివారిపై తుపాకులు కాల్చిరి. అయితే ఎవరు హతులైనట్లు సమాచారంలేదు. కృష్ణాజిల్లా కలెక్టరు ఇందు గురించి విచారణ చేయుచున్నారు.

అసోసియేటెడ్ ప్రెస్ ప్రతినిధికి శిక్ష

ఔరంగాబాదు, మే 10: అసోసియేటెడ్ ప్రెస్ స్థానిక ప్రతినిధి నాగరాజారావుగారికి హైదరాబాద్ రక్షణ నిబంధనల ననుసరించి 4 సంవత్సరములు కఠినశిక్ష, 2 వేల రూపాయల జరిమానా, అది చెల్లించకపోయిన మరొక సంవత్సరము శైలు విధించును, నిజాం ప్రభుత్వ ప్రత్యేక మేజిస్ట్రేటు నేడు తీర్పు చెప్పెను.

నాగరాజారావుగారు మార్చి మాసములో ఔరంగాబాదు నుండి పంపిన వార్తలలో 3 అభ్యంతరకరమైనవని ప్రాసిక్యూషన్ వాదించెను. ఆ యార్టికల్లో రెండు ఔరంగాబాద్ ప్రక్క గ్రామములపై గూండా దాడులు జరిగినట్లు దూరాంతానికి సంబంధించినవి. మూడవది ఔరంగాబాద్ శివార్లలో దిగుబడి శిబిరాలకేంద్రాలు ఏర్పడుచున్నవని. ఈ వార్తలవలన నిజాం ప్రజలలో ఒక వర్గములోని భయాందోళనలు కలిగించనవిగా నున్నవి. కనుక అర్హమైన పూర్వక ... నాగరాజారావుగారి ... ఆ పత్రికలు పంపిన తేదీలు, వివరములు తెలియవచ్చినను, వినాయకరావుగారు,

అమెరికా విధానంలో మార్పేమీ లేదు

(1-వ పేజీ తరువాయి)

ధానమిచ్చుచూ మాలటాఫ్ పేర్కొనిన ఆక్షేపణలన్నింటికీ, అమెరికన్ రాయబారి బెడెల్‌స్మిత్ ప్రత్యుత్తరమిచ్చెను. అమెరికా ప్రతిఘటించుచున్నది కమ్యూనిజమును కాదని, ఆయా దేశములలో అల్పసంఖ్యాక కమ్యూనిస్టువర్గాలు అధికారము కైవశము చేసుకొనుటకు అక్రమంగా అనుసరించు పద్ధతులనే అమెరికా ప్రతిఘటించుచున్నదని, పాశ్చాత్య ఐరోపా రాజ్యములు యీనాడు సమైక్యమగుటకు ప్రయత్నించుటకు, యీ ప్రయత్నమునకు అమెరికా చేయూతనిచ్చుటకు, సోవియట్ యూనియన్ దురాక్రమణ విధానముచూచి భయపడుటే ముఖ్యకారణమని బెడెల్‌స్మిత్ తన ప్రత్యుత్తరములో తెలిపెను.

మాలటాఫ్ లేఖకు బెడెల్‌స్మిత్ సమాధానమును అమెరికా ప్రభుత్వశాఖ వెలువరించెను. ధ్వంసంరచ అంటే ధ్వంసంరచ అను ధోరణిలో వ్యర్థ వాదోపవాదాలు సాగించవలెనని అమెరికా అభిలషించుటలేదని యీ సమాధానము తెలుపబడెను.

ఉభయదేశముల మధ్య సంప్రదింపులు ప్రారంభించుటకు సోవియట్‌రష్యా చేసిన ప్రతిపాదనపై, అమెరికా ప్రభుత్వశాఖ యెట్టి వ్యాఖ్యానమును చేయలేదు. మాలటోవ్, అమెరికా రాయబారి లేఖకొసగిన సమాధానము యింకను ప్రభుత్వశాఖకు అధికార పూర్వకముగా అందలేదని, యిది అందిన తరువాత ప్రభుత్వశాఖ, జార్జి మార్షల్ ట్రూమన్ అధ్యక్షుడు, తదితర మంత్రులు బహుజాగ్రత్తగా పరిశీలించినచే గాని యెట్టి వ్యాఖ్యానము చేయుట జరుగదని అనుకొనుచున్నారు.

ప్రపంచమున వివిధ దేశములలో సోవియట్ రష్యాను అంటియున్న ప్రాంతములలో గూడా, అమెరికా సైనిక నౌకా వైమానిక స్థావరముల నెలకొల్పుచున్నదని, యుద్ధధోరణిని అనుసరించుచూ, సోవియట్ రష్యాను బెదరించుచున్నదనీ మాలటావ్ చేసిన ఆరోపణలకు సమాధానమిచ్చుచూ, "దురాక్రమణ విధానమును అమెరికా అనుసరించుచున్నట్లు యేఅపోహలు గాని అనుమానాలు గాని యేర్పడు వాటిని ఖండించుటే మేము చేయుచున్నదని మాచరిత్ర బుజువుపర్చుచున్నది. ఈనాడు పాశ్చాత్యరాజ్యములన్నీ సమైక్యమగుటకు ప్రయత్నించుట, యీప్రయత్నమునకు అమెరికా తోడ్పడుట దీనికంతటికూ రష్యా సామ్రాజ్య విస్తరణ విధముకల్ల యేర్పడిన భయమే కారణమని స్మిత్ తెలిసెను.

మాలటాఫ్‌తో తన సంభాషణల వైనమును గురించి తెలుపుచూ స్మిత్ యిట్లనెను.

"ఐరోపా పునరుద్ధరణ కార్యక్రమ నిర్వహణమొద అమెరికా చిత్తశుద్ధితో వ్యవహరించుచున్నది. ఈ పునరుద్ధరణ కార్యక్రమంపట్ల సోవియట్ రష్యా ఆక్షేపణ తెలుపుట అమెరికన్ ప్రజలకు అవగతంకాకున్నది. పొరుగురాజ్యములతో సోవియట్ రష్యా సన్నిహితమైత్రిసంబంధముల నేర్పరచుకొనుట ఆవశ్యకమేనని అమెరికా భావించుచున్నది. కాని యథార్థసంఘటనలు వాటంతటవే నిజస్థితిని తెలుపును. ఇందుకు జకోస్లవేకియా వ్యవహారమే నిదర్శనము.

కమ్యూనిజమును అమెరికా ప్రతిఘటించుటలేదు. కాని ఆయా దేశములలో అల్పసంఖ్యాక కమ్యూనిస్టువర్గములు, అధిక సంఖ్యాకుల అభీష్టమునకు విరుద్ధముగ అధికారమును కైవశంచేసుకొనుటకు అనుసరించు అక్రమపద్ధతులను మాత్రమే అమెరికా చాల తీవ్రముగా ప్రతిఘటించుచున్నది.

సోవియట్ రష్యా తోడ్పాటు లేనియెడల, అల్పసంఖ్యాక కమ్యూనిస్టు ముఠాలు తిరుగుబాటుచేసి ఆయా దేశములలో ప్రభుత్వాధికారమును వశపరచుకొనుట అసంభవమని అమెరికా గాఢముగా నమ్ముచున్నది.

రష్యా-అమెరికాల వాణిజ్య సంబంధముల విషయమై మాలటోవ్ చేసిన ఫిర్యాదుకు జవాబిచ్చుచూ, ఉభయ దేశముల మధ్య వాణిజ్యాభివృద్ధిని, యుద్ధములో దెబ్బతినిన సోవియట్ రాజ్యముల పునరుద్ధరణను అమెరికా ఆకాంక్షించుచున్నదని స్మిత్ అనెను. అగుపు కప్పులు సప్లైకైన ... పారిశ్రామిక యంత్రసామగ్రిని అమెరికా రష్యాకు పంపుటే ఇందుకు నిదర్శనమని ఉభయదేశముల మధ్య వాణిజ్యసంబంధములలో యిప్పుడే మైనా నష్టము వచ్చినట్లయిన, దానికి గూడా, రష్యా సామ్రాజ్య విస్తరణ విధానమే కారణమని స్మిత్ వెల్లడించెను.

దక్షిణ భారతరాజప్రముఖుల మహాసభ జూన్ మొదటివారంలో ఢిల్లీ పట్టణంలో జరుగును.

... తుపాకులను పంపించిరని తెలిసిను జాలినామపై విడుదల చేసినచో సాక్షులను ఏర్పరుచుకొందురని తెల్పిరి. కోర్టువారు జామీను ఇవ్వలేదు. నాగరాజారావుగారి తరఫున అప్పీలు చేయబడునని సోలీసు ఇవ్వబడెను. (అ. ప్రె.)

పండిట్ నెహ్రూ, షేక్ అబ్దుల్లా.

కాశ్మీర్ జాతీయసభ కేంద్ర కార్యాలయం.

నవకాశ్మీర్: షేక్ అబ్దుల్లా వివరణ

"పురోభివృద్ధి శరవేగం గలది. వేగపరీక్ష సులభమైనది కాదు. చరిత్రలో విధ్వంసకాంల దండయాత్రలు, స్వార్థికాంధమైన ధర్మవిచారణ మొదలైనవి సుప్రసిద్ధమే. కాని, ప్రతి నూత్న తరానికి విజ్ఞాన వికాసవంతులైన సమహోన్నతుల రక్తపాతము నుండి జ్ఞాన ప్రకాశం లభిస్తున్నది. ఈ నాదీజ్యోతి మనహస్తాలకు దక్కి ప్రకాశిస్తున్నది."

స్వాతంత్ర్య ప్రియజాతుల సమరంలో తన పాత్రనుకూడా నిర్వహిస్తున్న ఒక ప్రపంచ విఖ్యాత రచయిత వ్రాసిన ఈ వాక్యాలను నేను ఇటీవలనే చదివాను. చదువుతోనే, కాశ్మీర జాతీయ సభా సభ్యులుకూడా ఇట్టి సంగ్రామంలోనే నిమగ్నులై యున్నారని నా తలపుకు వచ్చింది. ఈ పోరాటం మాకు క్రొత్తగాదు. దీనికి పూర్వ వృత్తాంతం, వారసత్వం ఉన్నవి. దీని కొక భవిష్యదాశయ స్వప్న మున్నది. అయితే, సంగ్రామానికి మూలసూత్రా లన్నీ సర్వత్రా ఒకటే. పరపీడనాపరులకు విరుద్ధంగా దరిద్రుల సముద్ధరణ నిమిత్తం, సంఘంలో ఉచ్చస్థానం వహించి నిర్దాక్షిణ్య హృదయులైనవారి బారినుండి జన్మభూమిని రక్షించు నిమిత్తం ఈ సంగ్రామం జరుగుతున్నది.

ఇంతవరకూ మా మార్గం అతి దుర్గమమై కంటకశిలా భూయిష్టమై ఉన్నది. ప్రాణత్యాగంచేసిన వందలాదివీరుల స్మృతి మా హృదయాలలో ఇంకా స్పందిస్తూనే ఉన్నది. ప్రతిసంవత్సరం వారి సమాధులకు పుష్పాంజలులు సమర్పించబడుతున్నవి. వారే ఆశయంకోసం ప్రాణత్యాగం చేశారో అట్టి స్వాతంత్ర్యాన్ని సాధించడానికి పునః ప్రతిజ్ఞ చేస్తున్నాము.

మే మెదుర్కొన్నవీ, ఇంకనూ పరిష్కరించవలసినవీ అనేక జటిల సమస్యలున్నవి. పర్వతాలు, లోయలు, సరస్సులు, నదులతో నిండి, 84471 చదరపుమైళ్ళ వైశాల్యంగల మా జమ్మూ- కాశ్మీర సంస్థానం భారతదేశంలో కెల్ల పెద్దది. కేవల స్థానిక ప్రాధాన్యం లేని సరిహద్దు సంస్థానం ఇది. దాని సరిహద్దులు బ్రిటిష్ ఇండియా, చీనా రిపబ్లిక్, బౌద్ధ టిబెట్ సోవియట్ రష్యాల నంటుతున్నవి.

మంచు శిఖరాల హిమాలయశ్రేణి మొదలు సూర్యాతపానికి గురైన పంజాబు మైదానాలవరకూ గల జమ్మూ, కాశ్మీర, లడాఖ్, పూంఛ, చినానీప్రాంతాలలో 40 లక్షలమంది మా ప్రజలు నివసిస్తున్నారు. మహమ్మదీయులు, హిందువులు, సిక్కులు, బౌద్ధులు, క్రైస్తవులు, కాశ్మీర పండితులు, జైనులు, హరిజనులు ప్రధాన నగరాలైన కాశ్మీర్, జమ్మూ నగరాలలోనూ, 39పట్టణాలలోనూ, దాదాపు 9000 గ్రామాల్లోనూ వాసం చేస్తున్నారు.

ప్రతి నూరుమందిలోనూ 96 మంది భూమిపై ఉపాధిగలిగి అక్కడక్కడ చెదరి ఉన్న గ్రామాల్లో క్షామపీడనకు, అనారోగ్య శోభకు లోనై ఉంటున్నారు. ఒక్కొక్కరి దామాషా సంవత్సరాదాయం రు. 11 అయినా ఉండదు.

అందువల్ల ఈ చిరదారిద్ర్యంనుంచీ, నిస్సహాయతనుంచీ కర్షక కార్మికులకు ముక్తినివ్వడమే జాతీయమహాసభ లక్ష్యంగా పెట్టుకున్నది. 1932 లో జన్మించిన మహమ్మదీయ మహాసభ మహమ్మదీయ జనాధిక్యతగల కాశ్మీరంలో త్వరలోనే ప్రజోద్యమంలో అగ్రగామియైనది. ఇదే సమయంలో, భారతదేశంలో 1931 శాసనోల్లంఘనోద్యమంతో నూత్న చైతన్యం కలిగి గొప్ప సంచలనం వచ్చింది. ఆ సంచలన ప్రభావం మాపైకూడా ప్రసరించింది. పేరుకు మహమ్మదీయుల సభ అయినప్పటికీ, ప్రజల్లో గాఢంగా ముద్రితమైన పీడన ఫలితంగా స్వచ్ఛందంగా వ్యాపించినందువల్ల, ఈ సభ నైతికంగా జాతీయమైనదే కాగలిగింది. సర్వమతాల వారి [illegible]యమునే ఈసభ కోరింది. ఈ భావమే సర్వమతాలవారికీ నేను 1935 లో చేసిన విజ్ఞప్తిలో ద్యోతకమయింది.

"నా పోరాటం నాదేశ సముద్ధరణ కోసమే. నీచమత వివక్షతల నతిక్రమించి ప్రజాసామాన్యం క్షేమానికి సహకారంతో మనం పనిచేయ్యాలి. ఎట్టి భ్రాంతిసందేహాలకూ భయానికీ తావివ్వరాదని హిందూ సోదరులకు నా మనవి. మహమ్మదీయులతో చేయిచేయి కలిపి సహకరించినచో వారి హక్కులకెట్టి భంగం కలగదని మనం హామీ యివ్వాలి" అని అప్పుడు చెప్పాను.

మా ఉద్యమం ప్రతిభావంతమైనది. సంవత్సరాలు గడిచిపోతుండగా దేశంలో నిబిడంగా వ్యాపించింది. 1938 లో ఈ సంస్థను సర్వ జమ్మూ కాశ్మీర్ జాతీయ సభగా మార్చడం హేతుయుక్తమైనదే.

అప్పటినుంచి అనేక ఝంఝామారుతాలను నిలిచి, అనేక పోరాటాలనుగడిచి, మా సంస్థ దినదిన ప్రవర్ధమానమై సర్వ ప్రజాభ్యుదయ సంస్థగా సార్థకమౌతున్నది.

ఈ కాలంలో బాధ్యతాయుత ప్రభుత్వం కావాలనీ, ప్రజల ఆర్థికస్థితి సముద్ధరింపబడవలెననీ ఒత్తిడిచేస్తూ వచ్చాము. 1932 లో మొదటి ఘట్టం చేరాము. 75 మంది సభ్యులుగల శాసనసభ నిర్మింపబడింది. అయితే వీరిలో 42 మంది నియమితులు, 33 మంది ఎన్నికోనబడువారు. అధ్యక్షుడు కూడ ప్రభుత్వోద్యోగి. మహాసభ ప్రతినిధులు శాసన సభకు యెన్నికై పెద్దకూటం యేర్పడింది. ఈకూటంతో మాసంగ్రామం శాసన సభలోనికి ప్రవేశించింది. మహాసంగ్రామం ప్రపంచాన్ని పీడించి భారతదేశపు సరిహద్దుల్లో దురాక్రమణదారులు సిద్ధమై నిలిచిన గతకొద్దిసంవత్సరాల్లో జాతీయసభ సంస్థాన రక్షణావసరాలను గ్రహించింది. భారత సమస్య, ప్రపంచసమస్యల విషమచక్రంలో కాశ్మీరంకూడా చిక్కుకొని ఉన్నదనీ, ఫాసిస్టువ్యతిరేకశక్తుల నిరోధించుట, ప్రజల క్షామబాధ నివారించుట దేశభక్తుల తక్షణ కర్తవ్యమనీ జాతీయ సభ గ్రహించింది.

ఆలక్ష్యంతో మా బలాలన్నిటినీ కూర్చి ప్రజల ఆహారసంఘాలకు తోడ్పడినాము. అసమర్థ ప్రభుత్వం యెంత నిరోధించినా క్షామం అంటకుండా అండయై మహాసభ నిలిచి ప్రజలను రక్షించింది.

1944 లో నూతన ఘట్టం వచ్చింది. రాజకీయార్థిక విధానాలన్నిటికీ పరీక్షసమయం వచ్చి, నూతన ప్రపంచవ్యవస్థభావాల గురించి వాగ్వివాదాలు జరుగుతున్న యీ కాలంలో, ప్రజల మనోగతిని గ్రహించి నవకాశ్మీర నిర్మాణానికి రూపనిర్ణయం చేయవలసిన అవసరం ఉందని జాతీయసభ కార్యవర్గం తలచింది.

మధ్య యుగాలనుంచి ఆధునిక యుగం వరకూగల స్వాతంత్ర్యసంగ్రామాల చరిత్ర నుండి ఒక్కటే గుణపాఠం ముఖ్యంగా నేర్వవలసిఉంది. సర్వవిషములైన ఆర్థిక పరపీడన విధానాలూ నశించినగాని రాజకీయ ప్రజాస్వామ్యం ఏర్పడదనీ, నశించనిచో రాజకీయ స్వాతంత్ర్యం ఆడంబర ప్రాయమేననీ తెలుస్తున్నది. స్వేచ్ఛాసమత్వ సౌభ్రాతృత్వాలనే ఉత్కృష్ట ఆదర్శాలుకూడా సర్వజనామోదం పొందినప్పటికీ, ఫ్రెంచివిప్లవంలో వానిఫలితం ప్రజల రక్తపాతంగా పరిణమించింది. పరపీడన, ప్రత్యేకాధికారాలు పూర్వ హస్తాలలోనే ఉండడంవల్ల ఆ ఆదర్శం నెపోలియన్ నిరంకుశపాలన ముందు పతనమైపోయింది. స్వాతంత్ర్యం, ప్రత్యేకాధికారం అనేవి తులాబద్ధమైనవి. ప్రత్యేకాధికారాలు పెరుగుతున్న కొద్దీ స్వాతంత్ర్యం క్షీణిస్తుంది.

మనకాలంలో సోవియట్ రష్యా ఈ సత్యాన్ని వాచాకాక ఆచరణలో దైనందిన జీవితంలో నిరూపించింది. ఆర్థిక సముద్ధరణలోనే స్వాతంత్ర్యం ఉద్భవిస్తుంది.

సోవియట్ రిపబ్లిక్కులలోని వివిధ జాతుల పునరుజ్జీవనం. వానిసామరస్యసహకారాలవల్లవచ్చిన బలవత్తర సోవియట్ రాజ్యం: అమానుష దురాక్రమణ పరులను అమరవీరత్వంతో నిరోధించిన కార్యాలు: ప్రజాస్వామ్యాన్ని ఆర్థిక సమత్వ సిద్ధాంతాలతో మేళవించాలని చెప్పడానికి ఇవి నిరుత్తరవాదాలు.

ఈ రీతిగా జాతీయ మహాసభ రాజకీయ ఆర్థిక విషయాలలో నవకాశ్మీర భవిష్యత్తును రూపిస్తున్నది. ఇదేలక్ష్యంతో ఒక ప్రణాళికను రచించాము. ఇది రాజకీయంగా ప్రజాస్వామ్య సిద్ధాంతాలపై బాధ్యతాయుత ప్రభుత్వ నిర్మాణాన్ని కోరుతుంది. స్థానిక పంచాయతీ మొదలు జాతీయ శాసనసభ వరకూ ఎన్నికల పద్ధతి కావాలి. దీనికి తోడుగా న్యాయశాఖ సర్వస్వతంత్రం, పాలనలో కార్యవర్గానికి ప్రజలపట్ల బాధ్యత కోరుతున్నది.

ఆర్థిక రంగంలో ప్రజా సామాన్య సముద్ధరణ నిమిత్తం కార్యక్రమం రచించబడింది.

చరిత్రలో శతాబ్దాలుగా పీడితులై దరిద్రులైన జమ్మూ కాశ్మీరదేశ పుత్రులు హిందూరాజులు, బాదషాలకులు, మొగల్ సార్వభౌముల పల్లకీల భారం మూపులపై మోశారు. కర్షకులు లోయల్లోనూ, పర్వతాలలోనూ నేలను తొమ్మి దంగుళాల లోతు మాత్రం దున్ని పొట్ట గడవని బ్రతుకు బ్రతికారు. ఇంక భూగర్భాన్ని లోతుగా త్రవ్వి, ఆధునిక విజ్ఞాన శాస్త్రాన్ని నాగలికట్టి మహా వ్యవసాయం చేసి సంపద్వృద్ధి చేసుకోవాలి.

శతాబ్దాలుగా బానిసత్వంలో క్రుంగిపోయిన మా స్త్రీ పురుషులను నవ కాశ్మీరంలో సంస్కరించి, మా తృభూమి సౌభాగ్యానికి తగు జాతిని నిర్మించగలం.

కాశ్మీరు ప్రధాని షేక్ అబ్దుల్లా హోముశాఖామంత్రితో యుద్ధగతినిగురించి చర్చలు జరుపుతున్నదృశ్యం.




సైనిక వ్యూహమును పరిశీలించుచున్న కాశ్మీర్ నాయకులు, భారత ప్రభుత్వ సైనిక ఉద్యోగులు.

కాశ్మీరు ప్రజలపై దుండగుల కిరాతకచర్యలు

1947 సం॥ అక్టోబర్ 3 వ వారంలో కాశ్మీర్‌పై పఠానులదాడి ప్రారంభమయినది. శ్రీనగర్ మీదకు కొండజాతులను నడిపిననాయకుడు మేజర్ ఖుర్షీద్ అన్వార్, ఈదండయాత్రపథకాన్ని గురించి 'డాన్' (కరాచీ) పత్రిక విలేఖరికి చాలవివరాలను తెలియజేసినాడు. డిశంబర్ 7 వ తేదీ 'డాన్' పత్రికలో ప్రకటించబడిన ఆవివరాలు ఈ క్రింద పొందుపరచబడినవి.

కాశ్మీర్ మీదకు రెండుమార్గాలనీద దండయాత్రను ప్రారంభించాలని మొదటలో ఉద్దేశించబడినది. పడమర కాశ్మీర్ కొండజాతి ప్రాంతంకలిసివున్న దిక్కునుంచీ, దక్షిణాన పాకిస్థాన్‌కు సరిహద్దులోఉన్న జిల్లాలలోనుండీ, ఈ దండయాత్రనుచేయ ఉద్దేశించారు. అసలు దండయాత్ర 21 వ తేదినే ప్రారంభం అయివుండవలసినదిగాని అనుకునటిరోజు మాత్రమే అది జరిగినది. కొండజాతుల ప్రధానదళం కోహాలా-బారాముల్లా రోడ్డువెంబడి చాలావరకు పురోగమించినది. కొండజాతులు రోడ్డువెంబడి ముందుకువస్తున్న కొద్దీ విసనకర్రవలె విస్తరించుకుని, రోడ్డుకు రెండు ప్రక్కలావున్న గ్రామాలను, పట్టణాలను ధ్వంసం చేశారు.

ఊరీ వారివశమైనది. అక్టోబర్ 27 వ తేదినో, 28 వ తేదినో, బారాముల్లాను కూడ స్వాధీనంచేసుకొని, స్త్రీలను చెరచటం, గృహదహనం, దోపిడీ మొదలైన దారుణ కృత్యాలనుజరిపి ఎంతో భీభత్సం చేశారు.

స్త్రీలపై అత్యాచారం

వారు అనేకమంది స్త్రీలను ఎత్తుకొనిపోయి, ఆలీబేగ్‌లో నిర్బంధ శిబిరంలో ఉంచారు. ఆలీబేగ్ కాశ్మీర్ సంస్థానంలోని పట్టణం, దానిని కొండజాతులు ఆక్రమించుకొని 'అజాద్ కాశ్మీర్' పాలనను అక్కడ నెలకొల్పారు. ఈ ఆలీబేగ్ నిర్బంధశిబిరంలో అన్నిమతాలకు చెందిన కాశ్మీర్ స్త్రీలు వెయ్యిమందికిపైగా ఉంచబడినారు. కాని వారిలో చివరకు 200 మందిమాత్రమే ప్రాణాలతో మిగిలారు.

ఇండియాలో చేరిక

(ప్రభుత్వ ప్రకటన)

బారాముల్లాను కొండజాతులు ఆక్రమించుకొనటంతో రాజధాని శ్రీనగరానికి తీవ్రప్రమాదం ఏర్పడినది. దానితో మహారాజు భయపడి సహాయం చేయవలసినదని అక్టోబరు 24 వ తేదీన, భారతప్రభుత్వానికి విజ్ఞప్తిని చేసినాడు. 26 వ తేదీన సంస్థానం ఇండియాలో కలిసిపోయింది. 27 వ తేదీన ఉదయం ప్రథమ భారత సైనికదళం విమానాలలో శ్రీనగర్‌లో దిగినది. కాని అదనపుబలాలు, సామగ్రులు వచ్చేవరకూ, ఈ సైన్యాలు రంగంలోకి దిగలేకపోయినందున, కొండజాతులు శ్రీనగర్‌కు 17 మైళ్ళ దూరంలోఉన్న పట్టన్‌వరకూ రాగలిగారు. నవంబర్ 8 వ తేదీన భారత సైనికులు విమానాల, సాయుధశకటాల సహాయంతో బారాముల్లాను వశపరచుకున్నారు.

అనంతరం వారు చాల దుర్గమమైన బారాముల్లా-ఉరీరోడ్డుమీద పురోగమించి నవంబర్ 15 వ తేదీన ఊరీని వశపరుచుకున్నారు. దారిలో మహూరాద గ్రహ సంస్థానానికంతా విద్యుచ్ఛక్తిని సమకూర్చే యంత్రశాలను దుండగీళ్ళు విధ్వంసం చేసినదానిని, భారత సైనికులు చూశారు. ఊరీ ఆక్రమణతో కాశ్మీర్ లోయలో ప్రధాన కార్యం ముగిసిపోయింది. ఇక జమ్మూరాష్ట్రంలో కొండజాతులచే ఆక్రమించబడిన ప్రాంతాలను శత్రువిముక్తం చేయటానికి భారత సైనికులు పూనుకొన్నారు.

కోట్లీ, పూంచ్, మీర్‌పూర్, ఝాంగేర్, నౌషెరా, భింబర్ పట్టణాలను కొండజాతులు చుట్టుముట్టినారు. ఆ పట్టణాల్లో సంస్థాన సైన్యాలు ఇంకా ఎదిరిస్తూనే వున్నవి. చలికాలం రావటంవల్ల, ఇరుకైన కొండమార్గాల్లో భారతసైనికులు బహు నెమ్మదిగామాత్రమే పురోగమించకలిగినారు. నౌషెరా, ఝాంగేర్, కోట్లీలను విడిపించకలిగారు కాని మీర్పూర్‌లోని సంస్థాన సైన్యాలు కొద్దిమంది శత్రువుల ముట్టడిని భేదించుకుని పట్టణాన్ని వదలి వచ్చారు.

డిశంబర్ 3 వ వారంలో 5 వేలమంది శత్రువులు ఝాంగేర్ మీదపడి తిరిగి స్వాధీనం చేసుకున్నారు. అప్పుడక్కడ భారత సైనికులు 200 మందిమాత్రమే వున్నారు. శత్రువులు నౌషెరానుకూడా ఆక్రమించుకుందామని ప్రయత్నించారు కాని వారి ఆటలు సాగలేదు. అప్పటినుండీ భారత సైనికులు నిలవకొక్కకాని క్రమంగా విస్తరిస్తున్నారు.


గ్రామాలదోపిడి, గృహదహనములు, రవాణా సౌకర్యముల విధ్వంసము దుండగుల ప్రధాన కార్యక్రమము. ఈ చిత్రములు సంస్థానమున జరిగిన అపార విధ్వంసమును కొంతవరకు సూచించుచున్నవి. ఒక మిషనరీ శరణాలయమును నాశనముచేసి అందలి విగ్రహాలు బద్దలు చేసిరి.

దుండగీళ్ల వివరాలు

నౌషెరారంగంలో చనిపోయిన శత్రువులను పరిశీలించగా వారిలో 100-కి 70 మంది పఠానులూ, స్వాత్, డీర్ సంస్థానాల ముస్లిములూ, 20 మంది సంస్థాన సైన్యంలోనుండి పారిపోయి వారితో కలిసినవారూ, 5 గురు పూంచ్ ప్రాంతపు ప్రజలు, [illegible] నుండియా వున్నట్లు తెలిసినది. దుండగీళ్ల సైన్యంలో మొత్తం 38 వేలు పఠానులు వున్నారనీ, అందులో 13 వేలు [illegible]న్నారనీ, మిగిలిన 75 వేలూ, [illegible] దుండగీళ్ల స్థావరాల్లో ఉన్నారని ఇండియా ప్రభుత్వానికి తెలియవచ్చినది. కోహాట్, గుజ్రాత్‌లలో పదినివేలూ, [illegible] మందు[illegible] ఏడు, పదివేల చొప్పునా ఉన్నట్లు తెలుస్తున్నది.

భారత సైన్యంలో అన్ని మతాలవారూ [illegible]ఉన్నారు. మన ప్రసిద్ధసేనాధిపతుల్లో బ్రిగేడియర్ ఉస్మాన్ అనే ముస్లిము [illegible]. భారత సైన్యానికవశం సైన్యాలను [illegible] తోడ్పడుతున్నది. భారత సైన్యాలు [illegible] [illegible] కృషిచేస్తున్నవి. [illegible] దుండగీళ్లు [illegible] [illegible] శాంతి ఏర్పడే [illegible] [illegible] ప్రయత్నించవచ్చు.



గృహదహనములు, వంతెనల విధ్వంసనములో సుందరమైన కాశ్మీరులోయ సంక్షుభితమైనది.

కాశ్మీరులో పాకిస్తాన్ ప్రమేయమునుగురించి భద్రతాఘుంకలికి ఫిర్యాదుచేసిన అనంతరం కాశ్మీరు ఉదంతమునకు సంబంధించిన పూర్తి వివరముల "శ్వేతపత్రం" ఒకటి భారత అధినివేశ ప్రభుత్వం ప్రకటించింది. ఇది నాలుగు భాగములు. మొదటి భాగమున సంస్థానము భారతసమితిలో ఎప్పుడు ఎందుకు చేరవలసివచ్చినదో వివరింపబడినది. రెండవ భాగంలో దుండగుల దాడి వివరములు పొందుపరుపబడినవి. 3 వ భాగమున పాకిస్తాన్ ప్రమేయమునకు సంబంధించిన వివరములును, నాల్గవ భాగమున జనవాక్యనిర్ధారణసమస్యకు సంబంధించిన వివరములును కలవు. ఐక్యరాజ్యసమితి ఈ వివరములను గమనింపక, అసలు సమస్యను వదలి, సమస్యను మరింత క్లిష్టమొనర్చు విధముగ భారతప్రభుత్వ ఫిర్యాదుపై తీర్మానము చేసెను. ప్రభుత్వ శ్వేతపత్రమునందలి నాలుగు భాగములు విడివిడిగా నిచట ప్రచురించుచున్నాము. మే 7 నుండి 14వ తేదీవరకు కాశ్మీరుప్రజలు స్వాతంత్ర్యోత్సవములను జరుపుకొనుచున్న సందర్భమున ఈ వివరములను, నవకాశ్మీర్ గురించి షేక్ అబ్దుల్లా వివరణమును ప్రచురించుచున్నాము.

భారత అధినివేశంనుంచే కాశ్మీర్ సంస్థానమునకు ఆయుధములు, మందుగుండు సామగ్రిగాక సైనికులుకూడా విమానాల్లో రవాణా కావలసి వచ్చింది.

కాశ్మీరు సంస్థానముపై దుండగుల దురాక్రమణ

సహాయంకొరకు భారతప్రభుత్వానికి మహారాజాసర్ హరిసింగువిజ్ఞాపన

జమ్మూ, కాశ్మీరు సంస్థానము 1947 సం॥ ఆగస్టు 15 తేదీవరకు స్వతంత్ర సంస్థానముగా నుండెను. ఆంగ్ల రాజుతో కాశ్మీరు సంబంధములు సంధి పత్రములకు లోబడియుండెను. బ్రిటిష్ సార్వభౌమాధికారమునకుగూడ కాశ్మీరు లోబడియుండెను. ఐనప్పటికి యితర భారతసంస్థానములవలె దానికిగూడ అంతర్గతీయ వ్యవహారములలో స్వతంత్ర ప్రతిపత్తియుండెను. ఆగస్టు 15 తేదీన భారత స్వాతంత్ర్య చట్టము అమలులోనికి వచ్చెను. ఇండియా పాకిస్తాను అధినివేశము లేర్పడెను. ఈ అధినివేశములో చేరవలెనా? ఆ యధినివేశములో చేరవలెనా? అను విషయమును నిర్ణయించుకొను స్వాతంత్ర్యము సంస్థానములకు చేకూరెను. అధికార దత్తత జరిగినతరువాత భారత సంస్థానముల స్థితినిగూర్చి 1947 సం॥ జూన్ 3 తేదీన బ్రిటిషు ప్రభుత్వమువారు ఒక ప్రకటనలో స్పష్టముచేసిరి. 1946 సం॥ మే 16 తేదీన బ్రిటిషు అమాత్య రాయబార వర్గమువారు గావించిన ప్రకటన దీనికి అనుబంధముగా నున్నది.

చాలా సంస్థానములు భారత అధినివేశములో చేరెను. అధికార సంబంధములు రెండుయొక్కయు (ఇన్‌స్ట్రుమెంట్ ఆఫ్ యాక్సెషన్) భారతదేశములో నూతనరాజ్యాంగ విధానము అమలులోనికి వచ్చువరకు భారత యూనియను భారత సంస్థానములమధ్య నుండవలసిన పరిపాలనా సంబంధములకు యేర్పాట్లను నిర్వచించు యథాతథపు ఒడంబడిక రెండుయొక్కయు ప్రముఖం చిట్టచివర పొందుపరుప బడినవి.

ఇండియా, పాకిస్తానులు రెంటితోనూ యథాతథపు ఒడంబడికలను గావించుకొను ఉద్దేశ్యమును జమ్మూ, కాశ్మీరు సంస్థానము ప్రకటించెను. ఐనప్పటికి వాస్తవంగా ఆ సంస్థానము ఒక్క పాకిస్తానుతో మాత్రమే యథాతథపు ఒడంబడిక చేసికొనెను. 1947సం॥ అక్టోబరు 26న భారతదేశములో చేరుటకు పూర్వము కాశ్మీరు భారత యూనియనుతో యెట్టి ఒడంబడికయు చేసికొని యుండలేదు.

యథాతథపు ఒడంబడిక

నూతన అధినివేశముల స్థాపనమునకు పూర్వముండిన ఆర్థిక, పరిపాలనా విషయక సంబంధములను మునుపటివలె అమలులో నుంచుట యథాతథపు ఒడంబడిక ఉద్దేశ్యమై యుండెను. ఐనప్పటికి కాశ్మీరు పాకిస్తానులో చేరవలెనని బలవంతపెట్టుటకుగాను కాశ్మీరు అధికారులు ఆహారము, పెట్రోలు మున్నగు అత్యవసరమైన పదార్థములు కాశ్మీరుకు పోకుండాచేసిరి. కాశ్మీరు నుండి పాకిస్తానుకు, పాకిస్తానునుండి కాశ్మీరునకు ప్రజలు ప్రయాణము చేయుటకు ఆటంకములు కల్పించిరి. సరిహద్దున దాడులు గావించి కాశ్మీరును సైనికముగా ఒత్తిడిచేసిరి. దీనితోబాటు ఆర్థికముగాగూడ ఒత్తిడిచేసిరి. విభజనానంతరం ఉభయ పంజాబులలోను చెలరేగిన మతకల్లోలములవల్ల కాశ్మీరు సంస్థానమునందలి పరిస్థితులు మరింత క్లిష్టమయ్యెను. సంస్థానమునందలి దక్షిణ జిల్లాలకు కాందిశీకులు విశేషముగా వచ్చుట ప్రారంభించిరి. తూర్పు పంజాబునుండి పశ్చిమపంజాబుకు వెళ్ళు ముస్లిము కాందిశీకులకును, ప. పంజాబు నుండి తూర్పుపంజాబుకు వెళ్ళు ముస్లిమేతర కాందిశీకులకును కాశ్మీరు మార్గము [illegible]

నూతన [illegible] ప్రయత్నములు

జమ్మూ, కాశ్మీరు సంస్థానమునకు [illegible] క్రమముగను, కాశ్మీరుమహారాజా, కాశ్మీరు ప్రజలు భారతయూనియనులో చేరుటకు

కారణభూతమైన ఉపక్రమణికలు ఆగస్టు 15న విభజనజరుగగానే ప్రారంభమయ్యెను. 1947 సం॥ ఆగస్టు 29వ తేదీన రాజా మూకూబ్ ఖాను అనునతడు హాజారా ప్రజలపక్షమున కాశ్మీరు మహారాజుకు ఒక తంతి వార్తపంపుచు పూంఛ్ లో ముస్లిములపై దాడులు జరుగుచుండెనని, హాజారా ముస్లిములు చాలా ఆందోళన చెందుచుండిరని తెలిపెను." మీ సైనికులతో పోరాడుటకు సమర్థమైన ఆయుధబలముతో మీ సంస్థానములోనికి ప్రవేశింపుటకు మేము సిద్ధముగా నున్నాము. త్వరలో పరిస్థితులను చక్కజేయవలెనని మేము ప్రార్థించుచున్నాము. ఇట్లు చక్కజేయనియెడల ఫలితముల ననుభవించుటకు సిద్ధముగా నుండుడు' అని తంతివార్త తెలిపెను. సెప్టెంబరు ప్రారంభమునుండి అంతమువరకు పాకిస్తాను సరిహద్దు జిల్లాల నుండి కాశ్మీరులోనికి దుండగీండ్రు వచ్చుచున్నట్లు వార్తలు తెలిపెను. ఈ జిల్లాల అధికారులకు కాశ్మీరు ప్రభుత్వము విజ్ఞప్తులు గావించెను. తమ జిల్లాల వారెవ్వరు కాశ్మీరులోనికి ప్రవేశించుట లేదని ఆ జిల్లా అధికారులు చెప్పిరి. సంస్థానమువారి విజ్ఞప్తులపై ఎట్టి చర్య వారు గైకొనకుండిరి.

1947 సం॥ ఆగస్టు 31 తేదీన జమ్మూ, కాశ్మీరు సంస్థాన సైన్యాధిపతి మేజర్ జనరల్ స్కాట్ సంస్థాన పరిస్థితులను గూర్చి ఒకనివేదిక సమర్పించెను. పూంఛ్ విషయమై ఆయన యిట్లుచెప్పెను: "నాకపోకల మార్గములు విచ్ఛిన్నమైనవి. ఛేదింపబడిన టెలిగ్రాఫ్, వైర్‌లెస్ సంబంధములను బాగుచేయుచున్నారు. శత్రునష్టములు 20 నుండి 50 వరకు ఉండును. శాంతిభద్రతలు నెలకొల్పుటకు, దొమ్మి చేసిన లేదా దొమ్మిచేసినట్లు అనుమానింపబడినవారిని, దోపిడ్లు హత్యలు చేసినవారిని, తిరుగబడవలెనని ప్రజలను ప్రేరేపించినవారిని అరెస్టుచేయుటకు మాత్రమే సైనికులు చర్య గైకొనవలసి యుండెను. సైనికులు విచ్ఛిన్నముగా చేసిరని తలచుటకు కారణము లేదు. హజారా, రావల్‌పిండి ప్రాంతములలో పరిస్థితులు చాలాఅసంతృప్తికరముగానున్నవి. బాగ్ తహసీలులో యిటీవల జరిగిన అల్లరులకు కారణభూతులు పాకిస్తానునుండి ఆయుధ సహాయమైవచ్చిన ముఠాలనుటకు కెట్టి సందేహములేదు. పూంఛ్‌లోజరిగిన సంఘటలను ఈపాకిస్తానుజిల్లాలలో గోరంతలు కొండంతలుచేసి వ్యాపింపజేయుచున్నారు. సంస్థాన సైనికులు ముందుకాలు ప్రవ్వీరని చెప్పుచున్నారు. పాకిస్తానుండి యింకా యెక్కువమంది సైనికులువచ్చు అవకాశముకలదు. దీని నెదుర్కొనుటకు తగిన యేర్పాటులు చేయవలెను."

శత్రువులకు కొండజాతులవారు 500 మంది ఆకుపచ్చని యూనిఫారములను, ఖాకీయూనిఫారములను ధరించి వచ్చుట కానవచ్చెనని సెప్టెంబరు నాల్గవ తేదీన మేజర్ జనరల్ స్కాటు తెలియజేసెను. ఇందుకు అసమ్మతి తెలియజేయు ఈక్రింది పత్రము పాకిస్తాను సైనికాధికారులకు పాకిస్తాన్ 7వ ఇన్‌ఫెంట్రీ డివిజను అధిపతికి సరాసరి పంపబడెను. "పాకిస్తానునందలి కహూటా, ముర్రీ తహసీలులనుండి 200 నుండి 300 వరకుగల ఆయుధపాణులగు ముఠాలు దోపిడ్లు హత్యలు చేయుటకుగాను సంస్థానములోనికి వచ్చుచున్నారు. జీలం నదిని దాటుచున్నారు. వారిట్లు చేయకుండా చర్య గైకొనవలసినది. తిరిగి రావలసినదని వారిని కోరవలసినది'.

పూంఛ్ జాగీరులో శాంతి, నెలకొనుచున్నదని, ప్రజలకు విశ్వాసమేర్పడుచున్నదని సెప్టెంబరు 12 తేదీన మేజర్ జనరల్ స్కాట్ తెలిపెను. ఐనప్పటికి అక్టోబరు ప్రారంభములో పూంఛినందలి వివిధ జిల్లాలలో ఆయుధ పాణులగువారు తమ దుర్మార్గములను చురుకుగా సాగించుచున్నట్లు తెలియవచ్చెను. అక్టోబరు 4 తేదీన టూనిసాతుపాకులు ధరించిన దుండగీండ్రు చిరాలా ప్రాంతములో నున్నట్లు తెలుపబడెను. ఇంకా ఎక్కువమందిదుండగీండ్రు జీలమ్ వద్దకు వెళ్ళుచున్నట్లు కానవచ్చెను. సంస్థానసైన్యము లకును దుండగీండ్రకును రావల్‌కోట్ ప్రాంతములో పోరాటము జరుగుచున్నట్లు తెలిసెను. మీర్‌పూరులోగూడ యిట్టులే జరిగెను. దుండగీండ్రు ఓవెన్‌కోటను ముట్టడించిరి. అక్టోబరు 15 తేదీన సంస్థాన సైనికులు ఆ కోటను ఖాళీచేసిరి. అక్టోబరు 18 తేదీ ఆకుపచ్చ యూనిఫారములు ధరించిన దుండగీండ్రు 4 నుండి 5 వేల వరకు కానవచ్చిరి. కోట్లీ పూంఛి రోడ్డు తెగగొట్టబడెను. ఘోరమైన యుద్ధముజరిగెను. పాకిస్తానుసరిహద్దుగూండా గొప్ప దండయాత్ర చేయు సన్నాహములు కానవచ్చెను. లారీల సంచలనముగూడ కానవచ్చెను. చిచియమ్, మాంగ్లయెదురుగా ఆయుధపాణులగువారు సమావేశమగుచున్నారని అక్టోబరు 20 తేదీన మీర్‌పూరు వజీరుసందేశమంపెను. ఓవేన్ పైదాడులుక్రమపద్ధతిపై జరుగుచున్నవని 22 తేదీన ఆయన తెలిపెను. అక్టోబరు 23 తేదీన కోట్లీలో ఘోరయుద్ధము జరుగుచున్నట్లు తెలిసెను. దుండగీండ్రు రోడ్డు కష్టముగా రాళ్లు పెట్టుటచేత అప్పటికే కోట్లీకి పూంఛ్‌కి యెట్టి సంబంధము లేకుండా పోయెను.

సైనిక సహాయమునకై ప్రార్థన

జమ్మూ, కాశ్మీరు ప్రభుత్వమునుండి సైనిక సహాయమునకై మొదటి అభ్యర్థన భారతప్రభుత్వమువారికి 1947 సం॥ అక్టోబరు 24 తేదీన అందెను. ఆ సమయమున ఇండియా ప్రభుత్వమువారికిని కాశ్మీరు సంస్థానమువారికిని మధ్య సైనిక ఒడంబడికగాని రాజకీయసంబంధమైన ఒడంబడికగాని లేకుండెను. అక్టోబరు 24 తేదీన ముజఫర్‌బాద్ పట్టుబడినవార్త భారతదేశమునందలి సర్వసైన్యాధిపతికి అందెనని భారతసైన్యముల బ్రిటిష్ ఛీఫ్ ఆఫ్ స్టాఫ్ సంతకముకల పత్రమొకటి తెలుపుచున్నది. కాశ్మీరునకు సైనికులుపంపుపథకములేవియు అప్పటివరకు భారత సైనికాధికారులచే విచారింపబడి యుండలేదు. కాశ్మీరునకు రోడ్డుమీదను, విమానముల మీదను సైనికులనుపంపు పథకములు సిద్ధము చేయవలసినదనగా అక్టోబరు 25 తేదీన ఇండియా ప్రభుత్వము వారు ఉత్తరువులు గావించిరి. 26 తేదీ రాత్రి కాశ్మీరు మహారాజు భారతదేశములో చేరు పత్రముపై సంతకము చేసిన మీదట 27 తేదీన కాశ్మీరుకు భారతసేనలు పంపబడెను.

కాశ్మీరు మహారాజు న్యాయశాస్త్ర సమ్మతమగు విధమున తన సంస్థానమును భారత యూనియనులో చేర్చెను. సంస్థానమునందలి బహుళ సంఖ్యాకుల ప్రతినిధి సంస్థయగు అఖిల జమ్మూ కాశ్మీరు [illegible] యొక్క నాయకుడగు షేక్ అబ్దుల్లాగారి సలహా ననుసరించియే ఆయన ఈచర్య గైకొనెను. ఐనప్పటికి, భారతదేశములో చేరు కోర్కెను అంగీకరించుటలో, అది కేవలము తాత్కాలికమైనదిగా తాము పరిగణింతురని, అనగా సంస్థాన ప్రజా సంకల్పమును నిర్ధారణచేయు [illegible] మాత్రమే తాము దానిని అంగీకరించుదుమని ఇండియా ప్రభుత్వమువారు స్పష్టముగా తెలిపిరి.



కాశ్మీరులోయలో శత్రువిముక్తమైన గ్రామంలో ప్రజలు భారతీయ సేనలకు స్వాగతమిస్తున్న దృశ్యం.

దుండగులు పారిపోయిన అనంతరం వారి సైనికనిర్మాణాలను పరిశీలిస్తున్న భారత సైనికులు, అధికారులు

కాశ్మీర్ సంస్థాన నైసర్గిక స్వరూపము

జమ్మూ, కాశ్మీరు సంస్థానము భారత ఉపఖండమునొక్క ఉత్తరపు కొనయందున్నది. వైశాల్యము 84,471 చదరపు మైళ్లు. భారత సంస్థానములన్నిటిలోనుఅది పెద్దది. దానిలో మూడు రాష్ట్రములు కలవు. (1) సరిహద్దుజిల్లా (2) కాశ్మీరు రాష్ట్రము (3) జమ్మూ రాష్ట్రము. ఈ జమ్మూరాష్ట్రములో పూంఛి, చెనాయ్ జాగీర్లు చేరియున్నవి. జమ్మూ కాశ్మీరు సంస్థానపు ఎల్లలు: ఈశాన్యమున టిబెటు, ఉత్తరమున చైనీస్ టర్కిస్తాను (సింకియాంగ్) వాయవ్యమున సోవియటు రిపబ్లిక్ అగు టర్కిస్థాన్, ఆఫ్ఘనిస్తానులు పశ్చిమమున పాకిస్తాను. దక్షిణమున పాకిస్తాను భారతదేశములు.

దేశము దాదాపు పూర్తిగా కొండలమయమై యున్నది. నైసర్గికముగా దానిని మూడు ప్రాంతములుగా విభజింపవచ్చును. (1) ఉత్తరమున టిబెటియన్, అర్ధ-టిబెటియన్ ప్రాంతములు. ఈ ప్రాంతము లాడఖ్ గిల్‌జిట్ జిల్లాలతో కూడియున్నది (2) మధ్యప్రాంతము. ఇది సుందరమైన కాశ్మీరులోయ ప్రాంతము (3) దక్షిణమున విశాలమైన జమ్మూ సమభూమి ప్రాంతము. ఈ మూడు ప్రాంతములను నెలుపలి హిమాలయ పర్వత పంక్తులు వేరుచేయుచున్నవి.

ఈ సంస్థానమునకు శ్రీనగరము ఎండాకాలపు రాజధాని. జమ్మూ శీతకాల రాజధాని. జీలమ్‌లోయరోడ్డు శ్రీనగరమును పాకిస్తానుతో కలుపుచున్నది. ఈ రోడ్డు రావల్పిండి, అబోత్తాబాదులమీదుగా పాకిస్తానులోనికి పోవుచున్నది. బన్నిహాల్ రోడ్డు శ్రీనగరమును జమ్మూతో కలుపుచున్నది. ఈరోడ్డు బన్నిహాల్ కనుమగుండా వెళ్లుచున్నది. జమ్మూనుండి ఒక రోడ్డు పాకిస్తానురాష్ట్రమగు పశ్చిమపంజాబులోని సైల్‌కోటకు వెళ్ళుచున్నది. మరియొకటి తూర్పు పంజాబునందలి (భారతదేశము) పఠాన్‌కోటకు వెళ్ళుచున్నది.

1941 సం॥పు జనాభా లెక్కల ననుసరించి సంస్థానముయొక్క మొత్తం జనాభా 40,21,616. దీనిలో ముస్లిములు 100 కి 77.11 వంతులు. హిందువులు నూటికి 20.12 వంతులు సిక్కులు, బౌద్ధులు ఇతరులు నూటికి 2,77 వంతులు, హిందువులలో అధికభాగము జమ్మూజిల్లాలో నున్నారు.

ప్రస్తుత సంస్థానాధీశ్వరుడగు మహారాజా సర్ హరిసింగు పూర్వీకులు రాజా గులాబ్ సింగ్ 1848 సం॥ములో బ్రిటిష్ వారితో గావించుకొన్న అమృతసర్ సంధి ననుసరించి యిప్పుడు దేయేభాగములతో కూడియున్నదో ఆ భాగములతో కూడియున్న కాశ్మీరు సంస్థానమును నూరు సంవత్సరములనుండి పరిపాలించుచున్నారు. ఆసమయమున జమ్మూ, లాడఖ్, బల్టిస్తాను గులాబ్ సింగుక్రింద నుండెను. కాశ్మీరు, గిల్‌జిటు లాహోరు సిక్కు పరిపాలకునిక్రింద నుండెను. పంజాబులో బ్రిటిష్‌సైన్యములు సిక్కుల నోడించిన తరువాత పంజాబు సిక్కురాజుల క్రింద నుండిన కాశ్మీరు, గిల్‌జిట్ ప్రాంతములు ప్రస్తుత మహారాజా వంశీయుల క్రిందికి మార్చబడెను. ఇందు విషయమై ఇంపీరియల్ గజెటీరులో యిట్లుకలదు. "అది వరకే రాజా గులాబ్ సింగు అధికారము క్రిందనున్న భూభాగములు ఆయనక్రిందనే యుండునట్లు నిర్ణయించుటయు, కాశ్మీరు రాష్ట్రమును, దానికి గిల్‌జిటును లోబడిన నూతనాధికారముతో సహా గులాబ్ సింగునకు సంక్రమింపజేయుటయు అమృతసర్ సంధిఫలితమై యున్నది" అని.

భారత సైనికులు ఖైదీలుగా పట్టుకొన్న దుండగులు

కాశ్మీరు దండయాత్రకు పాకిస్తాన్ ప్రభుత్వతోడ్పాటు

భారత ప్రభుత్వం కాశ్మీర్ పరిస్థితులపై ప్రకటించిన శ్వేతపత్రం మూడవ భాగంలో, 'దండయాత్రలో పాకిస్తాన్‌కు హస్తం ఉన్నదని నిరూపించే అనేక నిదర్శనాలను ప్రకటించినది. పాకిస్తాన్ హస్తాన్ని నిరూపిస్తూ ఈ క్రింది 12 ప్రధాన కారణాలను భారత ప్రభుత్వం చూపుతున్నది.

"పాకిస్తాన్ కాశ్మీర్ దండయాత్రకు కొండజాతులను ప్రోత్సహించి సహాయపడినదనటానికి ఎన్నో నిదర్శనాలు వున్నవి. పాకిస్తాన్‌లోని అధికారులు, అనధికారులు, దండయాత్రకు మద్దతు ఇచ్చినట్లు ఎన్నో నిదర్శనాలు వున్నవి. దుండగీళ్లకు పాకిస్తాన్లో సైనిక స్థావరాలు లేవని పాకిస్తాన్ ప్రభుత్వం ప్రకటించినది కాని (దానికి విరుద్ధంగా) పాకిస్తాన్ విదేశాంగమంత్రి భద్రతామండలిలో మాట్లాడుతూ, "ఇండియాకు చెందిన కాశ్మీర్‌పై దుండగీళ్లు దాడి చేయకుండా తమ ప్రభుత్వం నివారించలేక పోతున్నది." అని అన్నాడు.

(2) దుండగీళ్లకు పాకిస్తాన్ ఒక్కొక్కప్పుడు ప్రత్యక్షంగాను, మరొకప్పుడు పరోక్షంగాను తోడ్పడినట్లు నిదర్శనా లున్నవి.

(3) ప్రస్తుతం కాశ్మీర్లో 13 వేలమంది కొండజాతులు పోరాడుతున్నారు. మరి 75 వేల మంది పశ్చిమ పంజాబులో సిద్ధంగా వున్నారు.

(4) కొండజాతులలో అధికసంఖ్యాకులను సరిహద్దురాష్ట్ర ప్రముఖోద్యోగులు ఈ 'పవిత్ర యుద్ధానికి' సమకూర్చారు. పరిహద్దు ప్రధాని, మంకీషరీఫ్, వానాల పీరులు (గురువులు), అనేకమంది కులపెద్దలూ (మాలిక్) కాశ్మీర్ ముస్లిం ప్రజలపై డోగ్రా (హిందువు) అత్యాచారం జరుపుతున్నారని రెచ్చగొట్టారు. వానా [illegible] కొండజాతులను రెచ్చగొట్టి, విందు [illegible] ఇస్మాయిల్ ఖాన్ (సరిహద్దు రాష్ట్రీయజిల్లా) డిప్యూటీ కమిషనర్ తిరిగి ఇంకొకసారి రెచ్చగొట్టినమీదట పోలీసు కమిషనర్ వారి ఆయుధాలనిప్పించి, కాశ్మీరులో దోపిడి సులభంగా దొరుకుతుందని ఆశలుపెట్టి లారీలమీద కాశ్మీర్‌కు పంపిస్తున్నాడు.

(5) బహిరంగా అధికారులు తోడ్పడటమే కాక ముస్లింలీగు నాయకులు బహిరంగంగా దుండగీళ్లకు తోడ్పడవలసినదని ప్రచారం చేస్తున్నారు. ఈ ప్రచారానికి సంబంధించిన వార్తలు పత్రికల్లో కూడా ప్రచురింపబడినవి.

అరబ్ రాజ్యాలకు సరిహద్దు ప్రధాని విజ్ఞప్తి

(6) ఇండియా కాశ్మీర్‌మీద దండెత్తటంవలన ఇస్లాంమతానికి ప్రమాదం ఏర్పడ్డదనీ, ఈ ప్రమాదాన్ని ఎదుర్కొనే నిమిత్తం ప్రపంచ ముస్లిం సమావేశాన్ని యేర్పాటుచేయమనీ, సరిహద్దు ప్రధాని కయూంఖాన్ అరబ్ లీగుకు విజ్ఞప్తిచేస్తూ నవంబర్ 1వ తేదీన పత్రికా విలేఖరుల సమావేశంలో ప్రకటనచేసినాడు.

"ముస్లిములకు పాకిస్తాన్ ముస్లిములనీ, ఆఫ్ఘనిస్తాన్ ముస్లిములనీ, ఈవిధంగా తేడా వుండదు. వారంతా కలిసి పైకి రావటం కానీ, అంతా కలిసి అధోగతికి పోవటం కానీ, జరగవలసివున్నది. సంస్థానాన్ని కాశ్మీర్ మహారాజు ఇండియాతో కలిపినందుకు ముస్లింజాతి అంతా ఆగ్రహపరవశమైనది. పాకిస్తాన్ ప్రభుత్వం 'ఆజాద్ కాశ్మీర్' ప్రభుత్వాన్ని గుర్తించాలి." అని అతడా సమావేశంలో అన్నాడు. ఇంతకు రెండు రోజుల ముందు మరొక ప్రకటనను చేస్తూ ఆవేదనతో ఇలా అన్నాడు.

"ముస్లిములు అధికసంఖ్యాకులు గావున్న కాశ్మీర్ న్యాయంగా పాకిస్తాన్‌కే రావలసివున్నది. పాకిస్తాన్‌లోని ప్రతి ముస్లిము ఈ సమస్యను [illegible] సిద్ధంగావుండాలి. ఇండియా కాశ్మీర్‌పై దండెత్తిగా పఠానులు చూస్తూ పూరుకోరు."

(7) 'ఆజాద్ కాశ్మీర్' ప్రభుత్వ [illegible] ర్తలనన్నిటినీ పాకిస్తాన్ రేడియో ప్రకటిస్తున్నది. భారత ప్రభుత్వం పంపిన [illegible] ర్తలను 'శత్రువుల ప్రకటనలు' అని [illegible] లో పాకిస్తాన్ పత్రికలు ప్రకటిస్తున్నవి.

(8) దుండగీళ్ళలో అధిక సంఖ్యాకులు పాకిస్తాన్‌కు చెందిన సరిహద్దు రాష్ట్రం, కొండ ప్రాంతాల నుంచి వచ్చారు. వీరు కొద్దిమందిగా గాక, పెద్ద పెద్ద గుంపులుగా, పాకిస్తాన్‌లోని ప్రధానమైన రోడ్ల మీదుగా, పాకిస్తాన్ సైనికులు కాపలా కాస్తున్న వంతెనలు మొదలైనవాటిని దాటే, వచ్చారు.

(9) కాశ్మీర్‌పై అనుదినమూ దాడులు జరుపుతున్న దుండగీళ్ల స్థావరాలు పాకిస్తాన్‌లోనే వున్నవి. వారికి అక్కడ వున్న స్థావరాలలో రావల్పిండి ప్రధానమైనది. ఇక్కడ ఆజాద్ కాశ్మీర్ ప్రభుత్వాన్యతుని కార్యాలయం కూడ వున్నది. దాదాపు ఈ స్థావరాలన్నీ పాకిస్తాన్ సైనిక నివేశనాలు (కంటోన్మెంటులు) కావటం గమనించ తగినది. ఇక్కడ దుండగీళ్ళు తగిన శిక్షణ పొందటం, గాయపడినవారు చికిత్స పొందటం, సామగ్రి ఆదనపు బలాలను సమకూర్చుకొనటం జరుగుతున్నది. అంతే కాక వారు తాము ఎత్తుకుని వచ్చిన స్త్రీలను, దోపిడి సామానులను ఇక్కడే అమ్ముతున్నారు.

(10) దుండగీళ్ళు పాకిస్తాన్‌లో నుండి కాశ్మీర్ రావటానికి కావలసిన వాహనాలను, పెట్రోలును పాకిస్తాన్ సరఫరా చేస్తున్నది. సరిహద్దు రాష్ట్రంలో మిలిటరీ తప్ప మరెవ్వరూ కార్లను ఉపయోగించ కూడదని శాసనం వున్నది. కాని కొండజాతులకు కార్లు దొరుకుతూనే వున్నవి. పాకిస్తాన్‌లో పెట్రోలును రేషన్ చేశారు. పాకిస్తాన్ పౌరులకే పెట్రోలు దొరకటంలేదు, జిల్లాఅధికార్ల పర్మిట్లు [illegible] దుండగీళ్లకుమాత్రం కావలసినంత పెట్రోలు దొరుకుతున్నది. పెట్రోలు, మోటార్లు కొండజాతులకు లేవని అందరికీ తెలుసు. అదీకాక దుండగీళ్ల లారీలకు కొన్నిటికి పాకిస్తాన్ నంబరు ప్లేట్లువున్నవి. యుద్ధంలో దెబ్బతిన్న వాటిని రావల్పిండిలో బాగు చేస్తున్నారు.

(11) దుండగీళ్ళు అనేక అధునికయుద్ధాలను ఉపయోగిస్తున్నారు. కొండజాతి దుండగీళ్లు తయారుచేయలేరు. పాకిస్తాన్ మిలిటరీ స్టోర్సునుండి మాత్రమే అవి వారికి లభించగలవు. అదేకాక మోర్టార్లు, మెషిన్‌గన్‌లూ, వైర్‌లెస్ యంత్రాలూ. మొదలైనవి, భారతసైన్యాలు యుద్ధంలో స్వాధీనపరచుకొన్న వానికన్నా ఎంతో ఎక్కువగా దుండగీళ్లకు వున్నవి. కేవలం కొండజాతులైన దుండగీళ్ళు ఈ పరికరాలను ఉపయోగిస్తున్నారనటం అబద్ధం. అంతేకాక దుండగీళ్ళు ఉపయోగిస్తున్న రేడియో సంకేతాలు కూడా పాకిస్తాన్ సైన్యానికి చెందినవే.

(12) దుండగీళ్ళు ఉపయోగిస్తున్న యుద్ధ వ్యూహాలను చూస్తే, వారికి ఆధునిక పద్ధతుల్లో శిక్షణ ఇవ్వబడుతున్నదని స్పష్టమవుతుంది. ప్రస్తుతం పాకిస్తాన్ సైన్యానికి చెందిన అనేకమంది [illegible] (అవిభక్త భారతసైన్యంలో ఉన్న [illegible] పరిచయం) దుండగీళ్లతో కలిసి పోరాడుతుంటే భారతసైనికులు చూశారు. [illegible] నెపంతో అనేకమంది పాకిస్తాన్ సైనికోద్యోగులు, దుండగీళ్లకు [illegible] తున్నారు.

ప్రకటన

మున్సిపల్ [illegible] 20-5-48 [illegible] సీలు చేయబడిన టెండర్లు [illegible]

మునిసిపల్ ఆఫీసు, (సం.) [illegible], కాకినాడ, 1-5-48 కమీషనరు.

"హైదరాబాదు సమస్య పంచకూళ్లకషాయమైనది"

కాశ్మీర్, హైదరాబాద్‌ల గురించి

డా॥ పట్టాభి సీతారామయ్యగారి వివరణ

కాంగ్రెసు కార్యవర్గ సభ్యుడు, అఖిల భారత సంస్థాన ప్రజామండలి అధ్యక్షుడు ఉపాధ్యక్షులుగ ఉండిన డాక్టరు భోగరాజు పట్టాభి సీతారామయ్యగారిని ఆంధ్రపత్రిక విలేఖరి సందర్శించి హైదరాబాదు విషయమై ప్రశ్నించగా, త్వరపడి ఏపనీ చేయరాదనీ, వెనుక ముందులు చూచుకొని మరి ... చేయవలసి ఉంటుందని చెప్పి ఈ సమస్యకు సంబంధించిన పూర్వకథ కాలపు ... విస్తరంగా వివరించారు.

ప్ర: హైదరాబాదును మనము ఇట్లా ఎంతకాలం వదిలెయ్యటం?

స: భారత ప్రధాని ఈ ప్రశ్నకు అనేక మార్లు సమగ్రమైన సమాధాన మిచ్చియున్నారు. ఈ మధ్య ఈ విషయమై చాలా మూనం మాట్లాడారు. హైదరాబాదు సమస్య అయినన్ని యెంతో ఉద్వేగ్న మనస్కులై చేసినది. ఏ రాజకీయ చతురుడూ తేలిక భ్రాంతులకు లోనుగాడు. కొందరపడి ఏ పనీ చెయ్యరు. కతికోక్తులు చెప్పడానికి ప్రేరణ కల్గవచ్చు. కాని పరుషమైన పలుకుల వల్ల ప్రయోజనము ఉండదు. ...

కట్టుకొంది. ఎక్కడ చెయ్యనివాళ్ళకు ... కాని ఈక, పాకిస్తాన్‌లోను, హైదరాబాదులోను మనకు మధ్య తెచ్చినది మన మంచి, వాళ్ల దౌర్జన్యమునూనా. ఎంతెం చాలా అది వాళ్ళకి మేలు. మనకు కీడు. "రక్తం, రక్తం", అని రక్తత్యజను కట్ల ... మన సమాధానం "ఒక్క రక్తంతో దాహం తీరదు" అయినప్పటికీ తగు దానికి నిరీక్షించక తప్పదు.

ఈలోపున ఆర్థికదిగ్బంధనలతో హైదరాబాదును ఊపిరి తిరగకుండా చెయ్యరాదా అని కొందరు అడుగుతున్నారు. దానికి ఆక్షేపణలేదు. శేషంగా చెయ్యవచ్చు. ... యథాతథపు ఒడంబడిక మనకు ... మీద వచ్చి కూర్చుంది. ... ఎక్కడున్నావే కోంగళీ అంటే వేసిన చోటే ఉన్నానంటిట! ...

[illegible]

88 మంది ఉన్న మనవాళ్లే హెచ్చు బాధ పడతారు. 100 కి 12 మంది ఉన్న ముస్లింలకన్నా హిందువులు ఏ మంతలు భాధపడతారు. బెంగాల్‌లో ముస్లింలీగు మంత్రివర్గం ఉన్నప్పుడు వారి చేతులారా తెచ్చి పెట్టిన కరువుసంగతి మనమింకా మరువలేదు. 100-కి 95 మంది ప్రభుత్వ ఉద్యోగులు ముస్లింలుగా ఉన్న హైదరాబాదులో కరువు వాస్తే ఏమి జరుగుతుందో ...

...ప్రభుత్వాలు ... సైన్యాలను ఎక్కడెక్కడ ఉంచాలో ... హైదరాబాదువారు ... ఈ ... మనకు అనుకూలముగా ఉన్న సంగతి ... మంచి స్థైర్యంగా ...

యథాతథపు ఒడంబడిక నిజామును బలపరిచింది

ఢిల్లీ సోషలిస్టునాయకుని విమర్శ

న్యూఢిల్లీ, మే 11: "భారతదేశంలోని సంస్థానాలన్నీ తమ పొరుగు రాష్ట్రాలలో కలిసిపోవటమో, లేక సమూహాలుగా ఏర్పడటమో, లేక అనుబంధరాష్ట్రాలుగా ఉండటమో, జరిగినప్పుడు హైదరాబాద్ దానికి భిన్నంగా ... కలు ... యథాతథపు ఒడంబడికను చేసుకొనటం వల్ల, ఇండియా నిజామునకు ఒక ప్రత్యేకతను ఇచ్చినది. భారత ప్రభుత్వం ఇక ముందు నిజామునకు ఇటువంటి సౌకర్యాలను ఇవ్వకూడదు," అని ఢిల్లీ సోషలిస్టు ప్రముఖుడు మున్షీ అహమదుదీన్, ఢిల్లీ సోషలిస్టు పార్టీ ఏర్పరచిన "హైదరాబాదు వారా"న్ని ప్రారంభిస్తూ విమర్శించాడు.

"హైదరాబాదువంటి పెద్ద సంస్థానంలో ప్రజలకు ప్రాథమిక హక్కులుకూడా లేకుండా ఉన్నప్పుడు భారతసోషలిస్టు పార్టీ, ... కట్టుకొని కూర్చోకూడదు."

...

కాశ్మీర్ భవిష్యత్తును నిర్ణయింపవలసినవారు సంస్థాన ప్రజలే

కాశ్మీరు ఏ అధినివేశంలో చేరవలెను అనే అంశముమీద కాశ్మీరు ప్రజల ఆశయమునే పాటించవలెనని భారత ప్రభుత్వము అభిప్రాయపడుతున్నది. అందుచేతనే, సంస్థానాన్ని ఇండియాలో కలుపుకోవలసినదని మహారాజా చేసిన విజ్ఞప్తికి, ప్రభుత్వము తాత్కాలికంగా అంగీకారమునే చూపినది. సంస్థానములోని ప్రధానరాజకీయ సంస్థ (నేషనల్ కాన్ఫరెన్సు) మహారాజు కోరికను సమర్థించినప్పటికీ, ఈ విషయములో ప్రజాభిప్రాయాన్ని కనుగొనవలెనని భారత ప్రభుత్వం స్పష్టంచేసినది.

ఏ అధినివేశంలో చేరవలెనో, ఆ అంశం జనవాక్యనిర్ధారణవలన నిర్ణయించవలెను. ఈ విషయములో మాకు తగాదా ఏమీ లేదు. కాని విదేశీయులు ... దేశంలో తిరుగుతున్నంతవరకూ, జనవాక్యాన్ని నిర్ధారించటం అసాధ్యం. ...

...యటానికే భారత సైన్యాలు అక్కడికి వెళ్లినవి. కాశ్మీర్ ఇండియాలో చేరినది కనుక, వారు అక్కడ ఉండటం సక్రమమే. శాంతి నెలకొని, ప్రమాదపరిస్థితులు తొలగినప్పుడు వాటిని క్రమంగా ఉపసంహరించి వేస్తాము. కాశ్మీరు ప్రజలందరికీ, ... ఉండగలవని భారతప్రభుత్వం పదేపదే హామీనా ఇస్తున్నది.

ఈ పై ... ఆశయాలను భారత ప్రభుత్వం మొదటినుంచీ స్పష్టంగా ప్రకటిస్తూనే వున్నది. ...

[illegible]

కావలెను

శ్రీ బజరంగ్ జూట్ మిల్సు డిస్పెన్సరీ (గుంటూరు)లో పనిచేయుటకు అనుభవశాలియు, గవర్నమెంటు పరీక్షయందు ఉత్తీర్ణుడైనట్టియు, అల్లోపతిక్ కంపౌండరు కావలయును. దరఖాస్తులు సదరు మిల్లు మేనేజరుగారికి పంపవలెను.

ప్రకటన

విశాఖపట్నం సబ్ కోర్టులో

Chicacole Sub Court File
O. S. 39/40 E. P. 29/47.

వాదులు D. Hs:—శ్రీ వాజీ అంకితం ... వతమ్మ వగైరాలు.

ప్రతివాదులు J. Drs:—శ్రీ వంపులు రామచంద్రరాజు వగైరాలు.

యీ నెంబరు ప్రతివాదుల తాలూకు విశాఖపట్నం ఆంధ్రా యింజనీరింగు కంపెనీలో వున్న 800 Ordinary Shares విలువ రు 8000/-లు సర్కారు పాట విధిస్తూ 25-6-1948 తేదీని పగలు 11 గంటలు మొదలు సాయంత్రం 5 గంటలు వరకు కోర్టులో వేలం కాబడును. వలయువారు ఆ నాటికి వచ్చి పాడుకోవలెనని యిందు మూలంగా తెలియచేయడమైనది.

ఎం. ఆర్. ఆర్. ... రావు, ... కోర్టు ... అమీను

మీబిడ్డ జబ్బుగానుండి అవస్థపడుచున్నయెడల బి. సి. పి. డబ్లియు.

గ్రైప్ మిక్శ్చర్

దివ్యంగా పనిచేయును

అజీర్ణము, పిత్తము, బంక విరేచనములు, పండ్లువచ్చుకాలమున సాధారణముగ కలుగు జబ్బులు వగయిరా లన్నిటిని కుదుర్చును.

BENGAL CHEMICAL
Calcutta :: Bombay
ఏజంట్లు: ఎస్. దేశాయి గొండర్ అండ్ కో., 41, బందరువీధి, మద్రాసు.

ఎరుపు, తెలుపు, పసిమి, మరుగుల ... స్త్రీల రుతుమవ్యాధులను ... అనుపానముతో ... అత్తరు సీసా రు. 1/- పోస్టేజి ప్రత్యేకం. ... కంపెనీ, ఆయుర్వేదసమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా. ... 7 ... మద్రాసు

జేమ్స్ కారల్‌టన్ లిమిటెడ్‌వారు ప్రకటించు.



శ్రేష్ఠమైన 3 సిగరెట్లు

ఇటీవల అన్నిరకాల సిగరెట్లూ వెల యెక్కువైనవే అయినందున, ధూమ్రపానానికి అలవాటుపడ్డ ప్రతియొకడూ తాను కొను సిగరెట్టుకు తగిన ... గుండాన్నే పర్చరచికొనుటకు విశ్వప్రయత్నం చేయవలసియున్నది

చిరకాలంగా ఉత్తమరకపు సిగరెట్లను తయారింపువారని పేరుగాంచిన జేమ్స్ కారల్‌టన్ లిమిటెడ్‌వారు మూడు కొంగ్రొత్త రకపు సిగరెట్లను ... రిందియున్నారని అభిమానపూర్వకంగా ప్రకటిస్తున్నారు వానిలో ప్రతియొక్క రకాన్ని శ్రేష్ఠమైనదిగానే తయారించుటకు అన్నివిధాలా ప్రయత్నించియున్నారు

మీరు సిగరెట్లకు ఎంత వెలయిచ్చి కొనుచున్నప్పటికీ, ఈ మూడు ... ఏదియొక్క రకాన్నైనా సరే ఉపయోగించి చూడండి

జేమ్స్ కారల్‌టన్ లిమిటెడ్‌వారు పూచీపూర్వకంగా భరోసా యిస్తున్నది.





అంటు ... చోట ... అనం



...ప్రతియొక్క రకపు సిగరెట్టుమాత్రా, అయా రకం సిగరెట్లలో ...

పిల్లలకు ఏ వ్యాధులనైనా నివారించి వారికి వ్యాధులనూ రానీయని బలము గలిగించుటకు జె. భల్లా డిపోవారి గ్రైప్‌టానిక్ కొనేయుండు పిల్లల వైద్యమున ప్రత్యేక నిపుణులగు డాక్టరు ISN RIMP. గారి ఫోటో యున్న నెం 2885 ఋస్సూ గమనింపుడు.

ఏజంట్సు వి యస్. నారాయణసన్సు, H.O. కాకినాడ.

దిస్కూల్, బుషివాలి (వ్యవహర్త జి. వి. సుబ్బరావు) 6½ 17 సంవత్సరముల బాలబాలికలకు చక్కని వసతి పాఠశాల. ఆంధ్ర, తమిళముల బోధన జరుగును. బాలికలకు ప్రత్యేక సంగీతము. దాబురకు వర్కింగి మొదలగు చేతిపనులు నేర్పబడును.

16 జూను తెరువబడును.

వివరములకు ప్రవేశ దరఖాస్తులకు వ్రాయుడు. ప్రిన్సిపాలు, బుషివాలి, P. O.

పైటిల్ డీడ్సు పోయినవి

ఇందు మూలమున తెలియపరచున దేమనగా, మదరాసు, జి. టి. మింట్‌స్ట్రీట్ నెం 165 రు. స్థలముల తాలూకు పైటిల్ డీడ్సు వాలకాలము నుండి కనబడుటలేదు. అవి ఎవరివద్దనైన నున్నచో, వారు సదరు స్థలముల యిప్పటి స్వంతదారులగు దిగువ సంతకముదారులకు నేటి నుండి 10 రోజులలో తెలిపి, సదరు పైటిల్ డీడ్సు తమ ఆధీనములోనికి ఎట్లు వచ్చినవో న్యాయసమ్మతమును ఋజువు చేయవలయును. లేనిచో, పైటిల్ డీడ్సు ఉంచుకున్నంతమాత్రాన వారికి సదరు స్థలముపై ఎట్టి క్లెయిము వుండదు.

(సం) సి. శ్రీనివాసులు నాయుడు,
(సం) సి. రాధాకృష్ణ నాయుడు,
నెం. 37 పొన్నప్ప మొదలివీధి.
పరశువాకం, మదరాసు.

అనవసరపు దగ్గాలకు పోకండి

అమూల్య వనమూలికలచేత తయారుచేయబడిన ప్రసిడెంట్ వెజిటబుల్ హెరాయిల్ సుఖమైన సువాసనగలది.

చల్లదనమును సుఖమును

ఇచ్చి మీకు సౌభాగ్యమును పెంపొందించును. నూటికి నూరుపాళ్లు స్వచ్ఛమైనదని గ్యారంటీ. మీ కుటుంబమంతా పొదుపుగా వాడుకొనవచ్చును.

8 ఔన్సుల ప్యాకింగు సీసాలను కొనండి.

RATHOD TRADING COMPANY
Manufacturing Perfumers,
21, Tholasingam St., Sowcarpet,
MADRAS 1.

ఇండియా గవర్నమెంటు డిస్పోజల్సు

టెండరు నోటీసు

విశాఖపట్టణము పోర్టువద్ద నున్న 150 టన్నుల (12 నెంబర్లు) పోర్టు పైటన్సు, కొయ్యవి కొగ్గి, తీసుకొనిపోవుటకు పబ్లిక్ కవర్లలో సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

సూపర్ స్క్రీయిబ్ రిఫరెన్సు	టెండరు నెం. RCM/2740/MN
చేరవలసిన ఆఖరు తేది	24-5-1948 తేది సాయంత్రము 3 గంటలు.
టెండరు బహిరంగముగా తెరచుట	24-5-1948 తేది సాయంత్రము 4 గంటలు.
ఆఫరులు అంగీకారము కొరకు	
తెరచి యుంచబడు గడువు	31-5-1948.
ధరావతు పైకము	టెండరు విలువలో 10% కు తగ్గని మొత్తమును ఇంపీరియల్ బ్యాంక్ లేదా రిజర్వు బ్యాంకు లేదా గవర్నమెంటు ట్రెజరీలో రీజియనల్ కమీషనరు (డిస్పోజల్సు) మదరాసు వారి పేర డిపాజిట్ చేసి, ఆ చలానా లేదా రశీదు టెండరుతో జతపర్చవలెను.
రిజర్వు ధర	రు 63,500.

ఫారం Con. 117 లోని షరతులు, నిబంధనల ప్రకారము అమ్మకములు జరుగును. సదరు ఫారము అన్ని డిస్పోజల్సు ఆఫీసులలోను చూడవచ్చును.

స్టోరు మొత్తములు, టెండరుదారులకు ఇన్‌స్ట్రక్షన్సు, అమ్మకపు షరతులు వగైరా వివరములతో ఖాళీ టెండరు ఫారములు నగదుగా గాని, మనియార్డరు ద్వారా గాని రెండు టెండరు ఫారముల సెట్టు 1-కి రు. 5/- చొప్పున చెల్లించి రీజియనల్ కమిషనర్ (డిస్పోజల్సు) మద్రాసువారినుండి పొందవచ్చును. లేదా పనిచేయు వేళలలో ఆఫీసునందు చూచుకొనవచ్చును. టెండరు రుసుము వాపసు చేయబడదు. టెండరు ఫారములు ట్రాన్సుఫరు చేయగూడదు.

స్టోరులను తనిఖీ చేయుటకు అనుమతి పత్రమును యీ ఆఫీసుకు దరఖాస్తు చేసి బడయవచ్చును.

రీజియనల్ కమిషనర్ (డిస్పోజల్సు) సదరన్ సర్కిల్,
యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగు, ఎస్ప్లనేడ్, మదరాసు.

కొత్త రాజ్యాంగానికి ముందే ఆంధ్రరాష్ట్రమేర్పడవలెను

రాష్ట్రేతరాంధ్ర మహాసభ తీర్మానములు

ఖరగ్‌పూరు, మే 10: ప్రధానామాత్యుడు పండిత నెహ్రూగారు గత నవంబరు 30 న చేసిన ప్రకటన ననుసరించి, నూతనరాజ్యాంగము అమలులోనికి రాకపూర్వమే, వెంటనే ఆంధ్రరాష్ట్రమును ఏర్పాటుచేయవలెనని, ఒరిస్సాలో ఆంధ్రులు అధికసంఖ్యాకులుగా ఉన్న గంజాం, కోరాపుట్టి జిల్లాలను, అట్లే ఇతరప్రాంతములలో చేరి వున్న బస్తర్ మొదలయిన ప్రదేశములను ఆంధ్రరాష్ట్రములో చేర్చవలెనని, మొన్న నిన్న ఇచ్చట జరిగిన రాష్ట్రేతరాంధ్రమహాసభ ప్రత్యేక సమావేశమునందు తీర్మానించిరి.

ఖరగ్‌పూరు, జంషెడ్పూరు, కటకం, అహమ్మదాబాదు, కలకత్తా మొదలగుచోట్ల గల ఆంధ్రులకు విద్యాసౌకర్యము లేనందున, ముఖ్యముగ రైల్వే కాలనీలలో ఉచిత ప్రాథమిక, ఉన్నత పయోజన విద్యాసౌకర్యములు కలిగించవలెనని కేంద్ర ప్రభుత్వమును కోరుచు ఒక తీర్మానము చేసిరి.

రాష్ట్రేతరాంధ్రులు పరీక్షలకు కూర్చొనుటకు, ప్రత్యేక సౌకర్యములు ఏర్పాటు చేయవలెనని ఆంధ్ర విశ్వవిద్యాలయము వారిని కోరుచు ఒక తీర్మానము చేసిరి.

నిజాం సంస్థానము వెంటనే భారత సమాఖ్యలో చేరవలెనని, సంస్థానమునందు బాధ్యతాయుతప్రజాప్రభుత్వము నేర్పాటు చేయవలెనని, ఈ సందర్భమున రాష్ట్రములో పలాబయట గల ఆంధ్రులందరును ఐకమత్యముతో నిలిచి భారత ప్రభుత్వమునకు అండగా నుండవలెనని ఒక తీర్మానముచేసిరి.

తీర్మానములపై చర్చలలో శ్లాన్ చక్రవర్తుల నరసింహాచారి, లంకా సుందరం, ఎం. ఎ. ఎన్. చౌదరి, పా. సూర్యనారాయణ, జె. జగన్నాథం, వి. హెచ్. వీరభద్రరావు, ఎల్. ఎస్. ప్రసాదరావు, హెచ్. వి. శాస్త్రి, ఆర్. వి. శర్మ, కె. తిరుమలరావు, ఆర్. శ్రీనివాసరావు, శ్రీపాద వెంకటేశ్వర్లు మొదలైనవారు పాల్గొనిరి. వచ్చేవార్షిక సమావేశము కలకత్తాలో జరుప నిశ్చయించిరి.

10 వేల రూపాయల దొంగతన

తెనాలి, మే 10: ఇచ్చటి క్రొత్తపేటలో నారాయణంచి సుబ్బారావుగారి యింటి పైభాగంలో అద్దెకు నివసించుచున్న శ్రీ తాడేపల్లి లక్ష్మీనారాయణ (హైవేస్, డిపార్టుమెంటు ఓవర్సీయరు)గారియింటిలో మొన్నరాత్రి దొంగలు ప్రవేశించి 3 వేలు రొఖ్ఖం, 7 వేలు విలువగల బంగారునగలు దొంగిలించిరి. మరు రోజున రిపోర్టు చేయబడెను. పోలీసువారు దర్యాప్తుగావించుచున్నారు. (స్వ. వి.)

అనంతపురంలో 144-వ సెక్షన్

అనంతపురము, మే 10: ఇచ్చట నేడు ఏ విధమగు సభలు ఊరేగింపులు జరుగరాదని నిషేధించుచు 144 సెక్షన్ అమలు జరిపిరి. ఈనెల మేధాలకమ్యూనిస్టుల కార్యక్రమము సరికట్టుటకని ఊహింపబడుచున్నది.

అనంతపురము మునిసిపల్ కౌన్సిలు రద్దు విషయము జరుపుటకు కొందరు కౌన్సిలర్ల సూచనపై యోచన జరుగుచున్నది. శ్రీ ప్రకాశం పండిత నెహ్రూగారిని అనంతపురము సందర్శింప చేయవలెనని ప్రయత్నించుచున్నారు. (స్వ. వి.)

తెనాలి పురపాలకసంఘ వ్యవహారాలు

ప్రభుత్వోద్యోగి విచారణ

తెనాలి, మే 10: ఈ పురపాలక సంఘంలోని మెజారిటీ సభ్యులు చైర్మన్‌గారిపై గావించిన ఫిర్యాదులను విచారించుటకై లోకల్ బోర్డ్సు డిప్యూటీ ఇన్స్పెక్టరుగారు మొన్న ఇచ్చటికి వచ్చిరి. పురపాలకసంఘ కార్యాలయంలో సదరు సభ్యులను, హెల్త్ ఆఫీసరు, కమీషనరు గార్లను విచారించిరి. (స్వ. వి.)

ఉరకుపాడు నరసింహాంగారి అస్వస్థత

చెన్నపట్నం, మే 10: ఆంధ్రదేశమున రాజకీయ ప్రచారమునకు, తమ ఉపన్యాసములద్వారా, ఎంతో తోడ్పడిన శ్రీ ఉరకుపాడు నరసింహాంగారు అస్వస్థతలో ప్రస్తుతం లేడీసు ఆసుపత్రిలో శ్రీ సుందరంగారి ఇంటవుండి ఇక్కడి కాలేజీలో చికిత్స చేయవలసిన భారత ఆంధ్ర సంస్థలపైన, కాంగ్రెస్ సభ్యులపైన, ఆంధ్రులందరిపైన కలదని పండిత సత్యనారాయణగారు విజ్ఞప్తి చేయుచున్నారు.

ఆంధ్రవిశ్వవిద్యాలయ 'లా' పరీక్షా ఫలితాలు

వాల్తేరు, మే 10: ఈ సంవత్సరం ఏప్రిలులో జరిగిన 'లా' పరీక్షలలో ఈ దిగువ నంబర్లవారు ఉత్తీర్ణులైరి.

లా ప్రిలిమినరీ పరీక్ష

1 2 3 4 6 8 9 10 12 13 14 15 16 17 18 19 20 21 23 24 25 26 28 30 32.

ప్రథమ భాగమున మాత్రము ఉత్తీర్ణులైనవారు: 11 22.

ద్వితీయ భాగమున మాత్రము ఉత్తీర్ణులైనవారు: 7 31.

ఎఫ్. ఎల్. పరీక్ష

ప్రథమ తరగతి: 50 99.

ద్వితీయ తరగతి: 35 40 47 49 59 64 70 71 77 88 96 101 107 116 129 141.

తృతీయ తరగతి: 33 36 37 38 39 41 42 46 48 51 52 53 56 58 62 65 66 67 68 69 73 75 76 81 82 83 84 85 89 91 93 95 97 98 100 102 103 108 111 114 115 117 119 122 123 125 126 127 128 130 131 132 135 136 138 139 140 143 145 147 153 158.

రెండవభాగములోమాత్రము ఉత్తీర్ణులయినవారు: 92 104 109.

61 63 120 నంబర్ల వారి ఫలితములు తర్వాత వెల్లడిఅగును. 156-వ నంబరు అభ్యర్థి ఫలితము నిలిపివేయవమైనది.

బి. ఎల్. డిగ్రీపరీక్ష

ప్రథమ తరగతి: 188 237.

ద్వితీయ తరగతి: 165 169 175 176 178 181 184 185 187 193 194 202 205 210 213 214 221 224 228 231 233 244 246 247 249 250 252 253.

తృతీయ తరగతి: 167 168 170 171 172 173 174 177 179 180 182 186 189 190 191 192 195 197 198 199 200 201 203 206 207 208 212 215 216 217 218 219 222 223 225 226 229 232 234 235 236 238 240 241 242 243 245 248 251 254.

గాంధీ స్మారకనిధి

పెద్ద పారిశ్రామికులకు, ధనికులకు సర్దార్ పటేల్ ఆహ్వానం

ముస్సోరి, మే 10: గాంధీ జాతీయ స్మారక నిధికి చందాలు ప్రోగుచేయు సందర్భమున మరింత చురుకుగా కార్యక్రమము సాగించుటకు ఆలోచించుటకై కలకత్తా, బొంబాయి, మద్రాసు, ఢిల్లీ మున్నగు కేంద్రములందలి పెద్ద పెద్ద పారిశ్రామికులను, పెట్టుబడిదారులను సర్దార్ పటేల్ ఆహ్వానించి, మే 24 తేదీన ముస్సోరీలో సమావేశము చేయనున్నారని తెలియుచున్నది. పండిత్ నెహ్రూ, డాక్టర్ రాజేంద్రప్రసాద్ గార్లు కూడ సభకు హాజరయ్యెదరట.

రాజంపేట సహకార సంస్థ అధికారులపై మోసపునేరం
6 గురికి ఒక్కొక్క సంవత్సరం కఠినశిక్ష

కడప, మే 10: రాజంపేట వాస్తవ్యుడు వి. ఆర్. సత్యనారాయణ, రాజంపేట సహకార లోన్ అండ్ సేల్సు సొసైటి కార్యదర్శి వి. వెంకటసుబ్బయ్య, అధ్యక్షుడు పి. వెంకటస్వామి, డైరెక్టరు జి. శ్రీనివాసులు, [illegible] అపెక్సు బ్యాంకి గోడౌను ఇన్స్పెక్టరు [illegible] రెడ్డి, రాజంపేట కోఆపరేటివ్ టవును బ్యాంకి అధ్యక్షుడు [illegible] గార్లను ఇం॥ పి॥ కో॥ 120 బి. (క్రిమినలు కుట్ర) 420 (మోసముచేయుట) సెక్షనుల క్రింద నేరస్థులుగా నిర్ణయించి స్థానిక ఫస్టుక్లాసు మేజస్ట్రేటుగారు నిందితులకు ఒక్కొక్కరికి ఒక్కొక్క సంవత్సరము కఠినశిక్ష విధించుచు 6 వ తేదీన తీర్పు చెప్పిరి.

ఉత్పత్తిదారులు, వ్యవసాయదారులు కానివారలకు, తమ స్వంతజామీను లేకుండా ఋణములను ఇచ్చుటకై కుట్రపన్ని, కడప కో ఆపరేటివ్ సెంట్రలు బ్యాంకి నుండి అక్రమముగా 8/-లక్షల రూపాయలను దొంగ పత్రికలిచ్చి, తీసికొని, సెంట్రలు బ్యాంకిని కూడ మోసము చేసిరని ప్రాసిక్యూషను వాదము. ప్రాసిక్యూషన్ పక్షమున 127 మంది సాక్షులు విచారింపబడిరి. 258 ఎగ్జిబిట్లు దాఖలు చేయబడెను. ముద్దాయిల పక్షమున 19 మంది సాక్షులు విచారింపబడిరి.

క్రి॥ ప్రొ॥ కో॥ 426 (2 ఏ) సెక్షను క్రింద ముద్దాయిలను అందరిని మేజస్ట్రేటుగారు జామీనుమీద విడుదల చేసిరి.

సభలు - సమావేశాలు

మంగళగిరి భగవద్ప్రచారక శిక్షణాలయ సమావేశములు యీనెల 23 నుండి జూన్ నెల 10 వరకు జరుగును.

తెనాలితాలూకా హైస్కూలు ఉపాధ్యాయ విద్యార్థిసంఘ వార్షికోత్సవము యీనెల 13 న జరుగును.

[illegible] రాజకీయబాధితుల సంఘ కార్యవర్గ సమావేశము యీనెల 15 న తెనాలిలో జరుగును.

ఆముదాలవలస హత్యకేసు

జామీను విడుదల

మదరాసు, మే 11: విశాఖ జిల్లా ఆముదాలవలసయందు హూసీ నేరమునకై అరెస్టయిన సువ్వారి రాములు, సురగుబిల్లి రామచంద్రరావు, సువ్వారి సత్యనారాయణగార్ల తరఫున జామీను దరఖాస్తును, మదరాసు హైకోర్టు న్యాయమూర్తి యాహ్యాలీగారు నేడు అంగీకరించి జామీనుపై విడుదలచేసిరి. వీరు ముగ్గురును మరి నల్గురు కలసి సువ్వారి లచ్చన్న అను వానిని కుటుంబపు ఆస్తుల విషయమున చంపినారను నేరమునకై సెషన్సు విచారణకు 7 గురును పంపబడిరి. జిల్లాజడ్జిపై ముగ్గురు తప్ప తక్కిన నల్గురిని జామీనుపై విడుదలచేసెను. ఆ ముగ్గురు హైకోర్టులో అర్జీ పెట్టుకొనిరి. వారి తరఫున జంధ్యాల కృష్ణమూర్తిగారు వాదించిరి.

జామీను విడుదల

మదరాసు, మే 11: కడప జిల్లాలో గొర్రెపాడు గ్రామమునసబు చెన్నారెడ్డిగారు, హత్యకేసులో ముద్దాయి హైకోర్టులో జామీను విడుదలకోరుచు దాఖలుచేసిన అర్జీని న్యా॥ యాహ్యాలీగారు అంగీకరించి విడుదల ఉత్తరువుచేసిరి. వీరును, గ్రామస్థులు మరో ఏడ్గురును కలసి తురక చిన్నబాబు సాహేబు అను వానిని హత్యచేసినట్లు వారిపై కేసు మేజస్ట్రేటు కోర్టులో నడచుచున్నది. జిల్లాజడ్జి కోర్టులో జమీను విడుదల దరఖాస్తు ముద్దాయిలందరు దాఖలుచేయగా గ్రామమునసబు చెన్నారెడ్డిగారిని తప్ప తక్కినవారందరిని జామీనుపై విడుదలచేసిరి. దానిపై రెడ్డిగారు హైకోర్టులో అర్జీ పెట్టిరి. శ్రీ వి. వి. శ్రీనివాసయ్యంగారు, జంధ్యాల కృష్ణమూర్తిగార్లు ముద్దాయి తరఫు వాదించిరి.

మద్రాసు రేడియో

శుక్రవారం, మే 14

మద్రాసు 2: 41.32 మీటర్లు ఉ॥ 7-0 స్వాగతం. 7-10 తెలుగులో వార్తలు. 7-20 రికార్డులు. 7-30 యల్. యస్. గంగ, టి. వి. సీత. 8-0 ఇంగ్లీషులో వార్తలు. 8-15 రికార్డులు. 8-30 యస్. రామయ్య 9-0 ముగింపు.

మ॥ 12-30 యస్. కె. వేద 1-0 తమిళ కార్యక్రమం. 1-30 ఇంగ్లీషులో వార్తలు. 1-40 రికార్డులు. 2-0 వేణుగానం. 2-5 తెలుగులో వార్తలు. 2-15 వి. ఏ. చిదంబరనాథన్ ఫిడేలు. 2-45 రికార్డులు. 3-0 ముగింపు.

సా॥ 4-0 టి. కె. రంగనాథన్ 4-30 రికార్డులు. 5 ముగింపు.

సా॥ 5-30 కర్ణాటక సంగీతం 6-0 ఇంగ్లీషులో వార్తలు 6-10 స్థానిక ప్రకటనలు 6-20 తమిళంలో వార్తలు. 6½ గ్రామస్థులకు 7-15 తెలుగులో వార్తలు 7-30 గ్రంథ పరిచయం. 7-45 కన్నడ ప్రసంగం. 8-0 తమిళ నాటిక 8-30 జి. నారాయణరావు కీర్తనలు. 9-0 ఇంగ్లీషులో వార్తలు. 9-15 అధికారాహార్స్ ఇంగ్లీషు ప్రసంగం. 9-30 రికార్డులు (మద్రాసు I లో బి. బి. సి. వార్తలు) 9-40 [illegible] 10-30 ముగింపు.

ఇతర కేంద్రాలు

ఢిల్లీ (338.6 మీటర్లు) రాత్రి 8-30 గిరిజాశంకర్. 10-30 [illegible] (41.15 మీటర్లు) సా. 7-15 సిపాయిలకు.

బొంబాయి (244 మీటర్లు) ఉ. 8-45 చిదానంద నగర్కర్. సా. 6-15 రాత్రి 10-0 సంగూభాయి శిరోడ్కర్.

లక్నో (293.5 మీటర్లు) సా. 6-45 [illegible] 7-45 [illegible]

పెషావరు (235.3 మీటర్లు) రాత్రి 7-55 సంగీతసభ 9-45 [illegible]

మదరాసు ధరలు

మదరాసు, మే 12:

వేరుసెనగ: (153 శా 1-కి ఏర్పు కో పా గిడ్డంగులు) మెషీన్ (సెల్యులాయిడ్ తోసహా) బజారు రు. 142-8-0

ఆఫీసుధర రు.

వేరుసెనగనూనె: ఎక్సుపెల్లర్ (టాల్ కోల్) (సెల్యులాయిడ్తో సహా) రు. 305-0-0 (గ్యారంటీ)

ఆముదం బజారుడెలివరి ఎక్సుపెల్లర్ పర్ ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది మెందటిరకం రు. 374-0-0

కొంకాయనూనె (39 పౌను గల పీపా) రు. 24-10-9

బంగారు—వెండి నేటి మధ్యాహ్నం 1 గంటకు సవరను 1-కి ఎన్విడ్డు బొంబాయి సెటిల్మెంట్తో సహా రు 75-4-0 పెట్లో బంగారు తులం 118-4-0 నూతన బంగారు 116-8-0, నమూనా వెండి తులం 100 తూ (?) 180-0-0 తులం వెండి 1-13-0.

న్యూయార్కు దూది

న్యూయార్కు, మే 11:

మే వాయిదా ధరలు

నేటి ప్రారంభం	హెచ్చు	37.20
తగ్గు		36.38
,, ముగింపు	హెచ్చు	37.07
తగ్గు		37.17

ది నేషనల్ అల్యూమినియం కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్

అల్యూమినియం పరిశ్రమ వర్ధిల్లజేయు ముఖ్యోద్దేశముతో ది నేషనల్ అల్యూమినియం కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ జబల్‌పూర్ దగ్గర స్థాపింపబడినది. యుద్ధానంతరము భారతదేశమున స్థాపింపబడిన ఆధునిక పారిశ్రామిక సంస్థలలో మిక్కిలి పెద్దవైనవాటిలో ఈ కంపెనీ ఒకటి. ఈ కంపెనీయొక్క చెల్లింపబడినమూలధనము రు 5 కోట్లు. జారీచేసిన మూలధనం రు.3 కోట్ల 75 లక్షలు. ఇందు సి.పి.&బీరార్ ప్రభుత్వము, షేరు 1 కి రు. 100 ల చొప్పున 150,000ల సాధారణ షేర్లకు చందావేసియున్నారు. ఇవి వారికి పూర్తిగ అల్లాటు చేయబడును. ఇవిగాక సి.పి.&బీరార్ ప్రభుత్వమువారికి, వారు కంపెనీకి మంజూరుచేసిన సహాయమునకుగాను, రు 5 లక్షలకు ఆర్డినరీ షేర్లు పూర్తిగ చెల్లింపబడినట్లు, జారీచేయబడును. మెమొరాండంలో సంతకము చేసినవారును, డైరెక్టర్లును, మానేజింగ్ ఏజంట్లును వారి మిత్రులును రు 25 లక్షలకు 25,000 ల ఆర్డినరీ షేర్లకు చందా వేసియున్నారు. ఇవి పూర్తిగ అల్లాటుచేయబడును. మిగిలిన 125000 ల 5½ పర్ సెంట్ రిడీమబుల్ క్యుములేటివ్ ప్రిఫరెన్సు షేర్లను, 70,000ల ఆర్డినరీ షేర్లను (షేరు 1 కి రు. 100 ల చొప్పున) ప్రజలకు జారీచేయబడుచున్నవి. ఈ షేర్లలో 40% లకు సి.పి.అండ్ బీరార్ వాస్తవ్యుల దరఖాస్తులకు ప్రాధాన్య మీయబడును. పూర్తి వివరములు తెల్పు ప్రాస్పెక్టసు త్వరలోనే ప్రచురింపబడనున్నది. ఈ కంపెనీ డైరెక్టర్లు పారిశ్రామిక ప్రముఖులు. భారత ప్రభుత్వము ఈ కంపెనీ డైరెక్టర్లలో నొకరుగ ఇండస్ట్రీస్ అండ్ సప్లయి డైరెక్టర్ జనరల్ ను నియమించియున్నారు. నేషనల్ అల్యూమినియం కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ అన్ని విధముల అనుకూల పరిస్థితులలోను, కేంద్రప్రభుత్వము, సి. పి. అండ్ బీరార్ ప్రభుత్వముల సంపూర్ణ సహకారముతోను కట్టుదిట్టముగ స్థాపింపబడిన జాతీయ పారిశ్రామిక సంస్థ.

కానరెడు

పశ్చిమ గోదావరిజిల్లా, నరసాపూరులోని సెయింట్ [illegible] హైస్కూలుకు ఇద్దరు పి. జి. ట్రేండ్ మెట్రిక్యులేషన్ టీచర్లు (పి. ఎం. సి. ఏ. (టెయిన్డు) కావలెను. రోమన్ కేథలిక్ స్కేల్సు ప్రకారము జీతమును, గవర్నమెంటు రేట్ల ప్రకారము కరువుభత్యమును ఇవ్వబడును. 1948 మే 25 వ తేదీలోగా సెక్రటరీగారికి దరఖాస్తులు పంపవలెను.

అమ్మకము

ఇంగ్లీషు [illegible] 23" [illegible] సైకిల్సు అమ్మకమునకున్నవి. [illegible] వివరములకు: కమర్షియల్ ఇంపోర్టింగ్ కంపెనీ, 53 జనరల్ పేటర్సు రోడ్డు, మదరాసు 2. టెలిగ్రామ్సు: "Comensynd".

ప్రకటన

నామేనల్లుడు పోడూరి సరిశింహాం—16 సంవత్సరముల వయస్సు. చామనచాయ, కోలముఖము, క్రాప్ హెయిర్, సన్నముగా పొడుగుగా వుంటాడు. ఏప్రిల్ 22 వ తేదీన ఎవరికో చెప్పకుండా ఎక్కడికో వెళ్లిపోయినాడు. తల్లిదండ్రులు చాలా ఆతురతగా వున్నారు. ఆచూకీ తెలిపి వాడిని అప్పగించినవారికి 50/- రూపాయలు బహుమానముగా యివ్వబడును.

ముత్యాల సత్యనారాయణ వ్రాలు, రామరాజులంక, రాజోలు తాలూకా. 8-5-1948.

వేలం అమ్మకం

సాలూరు ఎస్టేటు, సాలూరు

కోర్టాఫ్ వార్డ్సు మేనేజిమెంటులో యున్న విశాఖపట్నం జిల్లా, సాలూరు ఎస్టేటు యిలాకా ఫారెస్టు గేట్లు, సంతలు, గుత్త ఫస్లీ 1358 సాలుకు సాలూరు సంస్థానం మేనేజరు వారివలన తే 24-5-1948 దీని మధ్యాహ్నం 3 గంటల్కు సాలూరు మకాంలోను, తే 28-5-48దీని మధ్యాహ్నం 3 గంటల్కు [illegible] మకాంలోను వేలం వేయబడును. గాన కావలసినవారు వచ్చి పాడవచ్చును. వివరములకు ఎస్టేటు మేనేజరు సాలూరు అని వ్రాయవచ్చును.

ఎం. ఏ. రహీం,
మేనేజరు.

కుష్టు బొల్లి

వగైరా మేహములు, [illegible] లకు, గ్యారంటీచికిత్స కేటలాగు ఉచితం. జి.వి. రెడ్డి, ప్రొప్రయిటరు. వి. రెడ్డి & కో. (రిజిష్టర్డు) గోపాలపురం, తూ॥గో॥జిల్లా.

ఎ-క్కు-వ-మై-ళ్ళ-కు

ఫయర్‌స్టన్

డీలక్సు ఛాంపియన్ టయర్లు

Firestone

De Luxe CHAMPION TYRES

'గం-డీపు' దారపుగుత్తి రెండు పొరలు అదనముగా వేయబడినది.

వెడల్పై భారీయైన ట్రెడ్, ప్రత్యేకంగా నైటామిక్ రబ్బరుతో తయారుచేయబడినది.



నేడు శ్రేష్ఠమైనవి - రేపు శ్రేష్ఠతరమైనవి.



Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No 7, Thambu Chetty St., G. T. Madras